



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గురువారం 31-7-2025 పేజీలు: 22

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం


అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల

## క్రమబద్ధీకరణకు చర్యలు

కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, జూలై 30, మేజర్ న్యూస్:** అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న వారు క్రమబద్ధీకరణ చేసుకోవడానికి ముందుకు వచ్చే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టరు హరేందిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరు కార్యాలయంలో తన చాంబర్ నుండి రెవెన్యూ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవో ఎంఎస్ నెంబర్ 30, 45, 27(యు.ఎల్. సి) లకు లోబడి నిరభ్యంతకర భూముల్లో 2019, అక్టోబర్ 10వ తేదీ కంటే ముందు భూమిని ఆక్రమించుకుని ఆర్సీసీ స్లాబ్ లేదా రేకులతో ఇల్లు నిర్మించుకుని నివాసం ఉండేవారు మీసేవ, గ్రామ, వార్డు సచివాలయం ద్వారా ఈ ఏడాది డిసెంబరు 31లోగా రెగ్యులరైజ్ (తరువాయి 2వ పేజీలో)

## మరో దోపిడీకి

# సర్వం సిద్ధం..!



- నాడు అయోధ్య రామ మందిర నమూనా సెట్‌తో అడ్డుగోలు దందా
- నేడు భారీ వినాయక విగ్రహం ఏర్పాటు తో దోపిడీ
- దేముడు ను టార్గెట్ చేస్తున్న నిర్వాహకుల వ్యాపారం
- ప్రజల జేబులను కొల్లగొట్టేందుకు పెద్ద స్కేచ్
- ఏపీఐఐసీ లులూ స్థలంలో వినాయక విగ్రహానికి ఏర్పాట్లు
- ఎటువంటి అనుమతులు లేకుండా రాట పూజా కార్యక్రమం
- కోర్టు వివాదంలో ఉన్న భూమి లో దేముడు మండపం
- కళ్ళు ముసుకున్న పోలీసు,రెవెన్యూ యంత్రాంగలు
- నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని పలువురి విజ్ఞప్తి

2వ పేజీలో



## విశాఖలో కార్వాన్ టూరిజంకు

# రంగం సిద్ధం



### అరకు, భీమిలి సహా ఐదు ప్రదేశాల్లో ప్రారంభానికి సన్నాహాలు

**(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో)**

రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత విస్తృతంగా అభివృద్ధి చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పర్యాటక ప్రదేశాలకు మరిన్ని హంగులు కల్పించడంతో పాటు పర్యాటక రంగానికి కొత్త అందాలను తీసుకువచ్చే ప్రతిపాదనలను పర్యాటక శాఖ ప్రభుత్వం ముందుంచింది. ఇందులో భాగంగానే కార్వాన్ టూరిజం పాలసీని రాష్ట్ర పర్యాటక శాఖ సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా పర్యాటక ప్రదేశాలకు వెళ్లే మార్గాలను మరింత సుగమం చేయబోతోంది. అంతేకాకుండా మౌలిక సదుపాయాలను విస్తరించడంతో పాటు కొత్త రకమైన పర్యాటక అనుభవాలను అందించాలనే లక్ష్యంతో పర్యాటక శాఖ అడుగులు ముందుకు వేస్తోంది. కేరళ, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో విజయవంతంగా అమలవుతున్న కార్వాన్ టూరిజం నమూనాలను ఆధారంగా తీసుకుని, అవసరమైన మౌలిక, వినోద సదుపాయాలు కలిగిన పార్కుల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. వాహనాల పార్కింగ్కు ప్రత్యేక జోన్‌లు, ఇతర మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. మొదటి దశలో అల్లూరి సీతారామ రాజు జిల్లాలోని అరకు, భీమిలి సహా ఐదు ప్రాంతాలను ఎంపిక చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని ప్రదేశాలను పరిశీలనలోకి తీసుకుంటున్నారు.



దేశీయ పర్యాటకులు కార్వాన్ వాహనాల్లో ప్రయాణిస్తూ ప్రకృతి అందాలను తిలకించే అవకాశం కల్పించనున్నారు. ప్రతి కార్వాన్ పార్కులో పార్కింగ్ బే, తాగునీటి వసతి, విద్యుత్, వాకింగ్ ట్రాక్‌లు, సిట్-అవుట్ జోన్‌లు, బ్యాడ్మింటన్ కోర్టులు వంటి సదుపాయాలు ఉంటాయి. మురుగునీటి పారుదల కనెక్షన్లు, మంచినీటి ఇన్లెట్ లైన్లు వంటి ప్రాథమిక అవసరాలు కూడా అందుబాటులో ఉంటాయి. ప్రకృతిశోభ నిండిన ప్రదేశాల సమీపంలో ఈ పార్కులను అభివృద్ధి చేయనున్నామని పర్యాటకశాఖ అధికారులు వెల్లడించారు. పర్యాటకులు కార్వాన్ లోనే ఉండి చుట్టుపక్కల అందమైన పరిసరాలను ఆస్వాదించే విధంగా సౌకర్యాలు కల్పించనున్నారు. దీనికి సంబంధించి ముసాయిదాను (తరువాయి 2వ పేజీలో)



ఆగస్టు 31 నాటికి 50 శాతం

## ఆస్తిపన్ను వసూలే లక్ష్యం

జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

7వ పేజీలో

## విశాఖలో మళ్ళీ డ్రగ్స్ కలకలం



2వ పేజీలో

## మక్కువ మండల గిరిజన గ్రామాలకు రగ్గులు పంపిన డిప్యూటీ సీఎం



**మక్కువ, జులై 30 మేజర్ న్యూస్ :** మక్కువ మండలంలోని ఆరు గిరిజన గ్రామాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రగ్గులను పంపించారు. బుధవారం 6 గిరిజన గ్రామాలలో రగ్గులు పంపిణీ కార్యక్రమం జరిగింది. మండలంలోని బాగుజోలలో 24 కుటుంబాలు, చిలక మెండంగి లో 48 కుటుంబాలు, బెండమెడంగిలో ఐదు కుటుంబాలు, తాడి పుట్టిలో 10 కుటుంబాలు, దోయ్ వర లో ఐదు కుటుంబాలు, సిరివరలో 130 కుటుంబాలు వెరసి 222 కుటుంబాలకు, కుటుంబానికి మూడు రగ్గులు చొప్పున పంపిణీ జరిగింది. రగ్గులు పంపిణీ పట్ల గిరిజనులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుత వర్షాకాలం సీజన్ మరియు రానున్న శీతాకాలం సీజన్ లో రగ్గులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారి పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గుర్తుపెట్టుకుని ప్రత్యేక శ్రద్ధతో రగ్గులు పంపించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డాక్టర్ భాస్కరరావు



**పాచిపెంట, జూలై 30, మేజర్ న్యూస్:** మండలంలో కోటికి పెంట పంచాయతీ పరిధిలో గల కొత్తవలస ఆరోగ్య ఉప కేంద్రాన్ని పార్వతిపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఎస్ భాస్కరరావు ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ సీజనల్ జ్వరాలు పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆరోగ్య సిబ్బందిని సూచించారు. అలాగే మలేరియా జ్వర పీడితులు గురించి మరియు గర్భిణీ స్త్రీలు ప్రసవాల గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య ఉప కేంద్రంలో ఓపిని పరిశీలిస్తూ రికార్డులను పరిశీలించారు. ఈయన వెంట ఉప జిల్లా వైద్యాధికారిని పద్మావతి పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## రంగం సిద్ధం

ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించినట్టు తెలిసింది. క్యాబినెట్ ఆమోదం వచ్చిన వెంటనే విధానాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి ఏడు రాష్ట్రాల్లో అమలవుతున్న నమూనాలను అధ్యయనం చేసిన తర్వాత ఈ విధానాన్ని రూపొందించినట్టు పర్యాటక శాఖ అధికారులు వెల్లడించారు. ప్రైవేట్ భాగస్వామ్యంతో పార్కులను అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు. ముఖ్యమైన పర్యాటక కేంద్రాల్లో ప్రభుత్వం స్వయంగా ఒకటి లేదా రెండు పార్కులను అభివృద్ధి చేస్తుంది. ఈ విధానం ద్వారా పర్యాటక రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు.

## క్రమబద్ధీకరణకు చర్యలు

చేసుకోవడానికి ఆధారాలతో దరఖాస్తు చేసుకొనే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు కన్వియన్స్ డీడ్ లను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. గుడిసెలు, తాటాకు పూరిళ్లకు ఇది వర్తిసుందని. క్రమబద్ధీకరణ పట్టాలను మహిళల పేరిట మాత్రమే జారీ చేస్తామని. కన్వేయన్స్ డీడ్ అందజేసిన రెండేళ్ల తర్వాత యాజమాన్య హక్కులు జారీ చేస్తామని మరియు 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని, రిజిస్ట్రేషన్ ఫీజు సైతం చెల్లించక్కర్లేదని తెలియజేయాలన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉండి 151 నుంచి 300 గజాలలోపు ఆక్రమణలకు బేసిక్ ధరలో 15 శాతం, రిజిస్ట్రేషన్ ఫీజులో 50 శాతం చెల్లించాలని. దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న వారు పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలని వివరించాలన్నారు. ఇదే విభాగంలో దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్న వారు 200 శాతం బేసిక్ ధర, పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు కట్టవలసి ఉంటుందని. 450 గజాలకు మించి ఆక్రమణలలో ఉన్నవారు బేసిక్ ధరకు ఐదు రెట్లు, వందశాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి క్రమబద్ధీకరించుకోవాల్సి ఉంటుందని తెలియజేసి పూర్తి అవగాహన కల్పించడం ద్వారా రెగ్యులరైజ్ చేసుకునేందుకు ముందుకు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.

# మరో దోపిడీకి సర్వం సిద్ధం.!

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)



సనాతన ధర్మాన్ని ప్రజలలో విస్తృతంగా తీసుకెళ్లేందుకు కొందరు నిర్విరామంగా వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ప్రజలకు అంతా మంచి జరగాలని, దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే తాము ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు నిర్వాహకులు చెప్పుకుంటున్నారు. ఏ పండగ వచ్చినా సరే, ఆ పండుగను తమకు అనుకూలంగా మార్చుకుని కొందరు నిర్వాహకులు భక్తులకు టోకరా వేసేందుకు సిద్ధమవుతున్నారు.

ఇటీవల విశాఖ పార్క్ హోటల్ సమీపంలో ఏర్పాటు చేసిన శ్రీ గరుడ అయోధ్య రామ మందిరం నమూనా ఆలయం వివాదానికి నెలవుగా మారింది.భారీ ఎత్తున డబ్బులు సంపాదించాలన్న అత్యాశతో నిర్వాహకులు చేసిన ప్రయత్నాలు ప్రజలు తెలుసుకోవడంతో పలువురు ప్రశ్నించడం జరిగింది.చివరకు వీరు చేస్తున్న దందాపై మీడియాలో కూడా వరుస కథనాలు వచ్చాయి. పోలీసులకు ఫిర్యాదులు కూడా అందాయి. చివరకు ఎట్టకేలకు నమూనా ఆలయాన్ని మూసివేయడం జరిగింది.నేడు తాజాగా త్రి టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న ఏపీఐఐసీ భూమి లో కొందరు వినాయక చవితి పండుగను అడ్డు పెట్టుకొని భారీగా డబ్బులు సంపాదించాలని ఆలోచనలు చేస్తున్నారు. ఎవరి దగ్గరా ఎటువంటి అనుమతులు తీసుకోకుండా ఏపీఐఐసీ లులూ స్థలంలో పండుగ రాట పూజా కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. తాము చేస్తున్న కార్యక్రమానికి సంబంధించి మీడియా సమావేశం ఏర్పాటు చేసి పలు వివరాలను కూడా వెల్లడించారు.నవరాత్రుల పేరిట ఈ స్థలంలో తొమ్మిది రోజులు పాటు వినాయక విగ్రహాన్ని ఉంచుతున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. తాము గ్రౌండ్ పర్మిషన్ తీసుకున్నామని తర్వాత ఫైర్ పర్మిషన్ అలాగే జీవీఎంసీ పర్మిషన్ అదే విధంగా పోలీసులు పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుందని త్వరలో కూడా తీసుకొని పూర్తిస్థాయిలో అక్కడ వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇప్పటికే ఈ స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం లులూ సంస్థకు ఇవ్వడం జరిగింది..అయితే కోర్టు వివాదంలో ఉండడంతో

అక్కడ ఇంకా ఎటువంటి నిర్మాణాలు చేపట్టకపోవడంతో ఖాళీగా ఉన్న స్థలంలో వినాయక మండపాన్ని ఏర్పాటు చేసేందుకు కొందరు నిర్వాహకులు సిద్ధమయ్యారు. కనీసం లులూ సంస్థ నుంచి కూడా అధికారికంగా ఎటువంటి అనుమతులు తీసుకోకుండా అక్కడ వినాయక విగ్రహ మండప ఏర్పాటులకు సిద్ధమవుతున్నారు. ఒక విధంగా చెప్పాలంటే అక్కడ ఖాళీ స్థలాన్ని కబ్జా చేసి వినాయక మండపాన్ని నిర్మించేందుకు నిర్వాహకులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది!! వినాయకుడి పేరుతో దందా కి సిద్ధం అవుతున్న నిర్వాహకులు ఇక్కడ తిరుముల తిరుపతి దేవస్థానం నమూనా తో సిల్వర్ వినాయకుడి పేరుతో మరో బాదుడు కి రెడీ అయ్యారు.

దేముడు పేరుతో విశాఖ లో మరో గొప్ప వ్యాపారానికి నిర్వహకులు సంసిద్ధమయ్యారు. ఇప్పటికే ఈ స్థలం పై కోర్టు లో వివాదం నడుస్తుంది. అనుమతి ఎలా దొరికిందో వినాయకుడి కే తెలియాలని భక్తులు అంటున్నారు. పర్యాటకులు అధికంగా ఉండే చోటును ఏరికోరి మరీ ఎంచుకుని అక్కడ తమ కార్యకలాపాలను నిర్వాహకులు కొనసాగిస్తున్నారు.


గత ఏడాది ఇదే వినాయకుడి మండపంతో నిర్వాహకులు ఎంవిపి లో భారీ దోపిడీ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఎంవిపిలో ముడుపులు మింగేసి దర్జాగా అధికారులు అనుమతులు ఇచ్చారనే అభియోగాలు కూడా ఉన్నాయి.విశాఖలో ఈ వింత సంస్కృతి పై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోర్టు వివాదంలో ఉన్న స్థలంలో పైగా ప్రవేటు స్థలం అవ్వడంతో అక్కడ కొందరు నిర్వాహకులు ఎవరి నుంచి ఎటువంటి అనుమతులు పొందకుండా ఆ స్థలాన్ని కబ్జా చేసి వినాయక చవితి విగ్రహం ఏర్పాటుకు రాట పూజా కార్యక్రమాన్ని నిర్వహించి తాము చేస్తున్నది కరెక్ట్ అని చెప్పుకోవడమే ఇప్పుడు చర్చకు దారి తీసింది. ఎవరి అండ చూసుకొని ఈ నిర్వాహకులు ఇంత దర్జాగా,బహిరంగంగా, పట్టపగలు రాట పూజా కార్యక్రమాన్ని నిర్వహించడం పలు విమర్శలకు తావిస్తుంది. వీరికి కొందరు రాజకీయ నేతలు అండదండలు ఉండడంతోనే నిర్వాహకులు దర్జాగా ప్రెస్ మీట్ పెట్టి మరి తాము చేపడుతున్న కార్యక్రమాన్ని తెలియజేయడం విశేషం. ఇలా ఇంకా ఎంతమంది ముందుకు వచ్చి దేవుడి పేరుతో దందా చేసి ప్రజలను దోచుకుంటారో తెలియాల్సి ఉంది.

ఎటువంటి అనుమతులు పొందకుండా వీరు ఇక్కడ చేపడుతున్న వినాయక మండపం ఏర్పాటు పై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నిర్వాహకులు పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# విశాఖలో మళ్ళీ డ్రగ్స్ కలకలం

- బెంగళూరు నుంచి విశాఖ కు తరలిస్తున్న యువకుడు
- అదుపులోకి తీసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు
- 5 గ్రాముల ఎండిఎంఎ సీజ్
- అతని నుంచి ఓ ట్యాబ్, మొబైల్ కూడా స్వాధీనం

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)



విశాఖలో డ్రగ్స్ మాఫియా జోరు పెరుగుతుంది. ఇతర ప్రాంతాల నుండి చాలా సులువుగా డ్రగ్స్ ను విశాఖ నగరానికి తరలిస్తున్నారు.గుట్టుచప్పుడుగా వీటిని విక్రయిస్తున్నారు.నగరు శివారు ప్రాంతాలలో ఇళ్లను అద్దెలకు తీసుకుంటున్న కొందరు డ్రగ్స్ నిల్వ ఉంచి, తమ మనషులు ద్వారా ఆయా ప్రాంతాలలో వాటిని అమ్మకాలు చేస్తున్నారు. కొందరు పోలీసులకు దొరుకుతున్నారు.వారిపై కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారు.మరికొందరు పోలీసులకు దొరకకుండా తప్పించుకుంటున్నారు. డ్రగ్స్ మాఫియా కోసం పోలీసులు జల్లెడ పెట్టి వెతికిన మరికొందరు పోలీసుల కళ్ళు కప్పి తప్పించుకుంటున్నారు. 100 రోజులలోనే డ్రగ్స్ మాఫియా అంతం చెస్తామని ప్రభుత్వం ప్రకటించినా అది వాస్తవ రూపం లోకి రాలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి విశాఖలో యదేచ్చగా డ్రగ్స్ మాఫియా తన కార్యకలాపాలను కొనసాగిస్తుంది.అయితే పోలీసులు వీరిపై ఉక్కుపాదం మోపేందుకు అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు.

తాజాగా బెంగళూరు నుంచి విశాఖపట్నంకు డ్రగ్స్ తరలిస్తున్న యువకుడిని అదుపులోకి తీసుకున్నారు.

### పోలీసుల అదుపులో యువకుడు..

విశాఖలో డ్రగ్స్ జోరు మరింతగా పెరిగింది. మొన్న కొకైన్ తో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన విషయం అందరికీ తెలిసిందే.నేటికి ఇంకా ఆ కేసులో ముద్దాయిలు దొరకకపోవడం విశేషం.

నేడు శీలా నగర్ లో టాస్క్ ఫోర్స్ తనిఖీలు చేపడుతుండగా డ్రగ్స్ తరలిస్తున్న ఓ యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. ద్వారంపూడి గోపి అనే యువకుడుని అరెస్ట్ చేశారు.అతని నుంచి 5 గ్రాముల ఎండిఎంఎ ను స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరు నుంచి విశాఖకు డ్రగ్స్ తీసుకొచ్చినట్లుగా పోలీసులు గుర్తించారు. అతని నుంచి ఓ ట్యాబ్, మొబైల్ కూడా స్వాధీనం చేసుకున్నారు.

బస్సు నుంచి దిగి డ్రగ్స్ తో ఇంటికి వెళ్తుండగా టాస్కోర్స్ పోలీసులు అతనిని అదుపులోకి తీసుకున్నారు.




## ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న వార్డు అధ్యక్షుడు

### గాజువాకలో టిడిపి, పెదముషిడివాడలో వైసిపి ఎమ్మెల్యే పల్లా పేరు చెప్పుతూ బెదిరింపులు



**పరవాడ, జులై 30, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ భూములు దోచుకుంటె సహించేది లేదని పదేపదే చెబుతున్న తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షుడు పరవాడ మండలంలో ప్రభుత్వ భూమి లో దర్జాగా ఇల్లు నిర్మిస్తున్నాడు. ఎవరైనా అడిగితే రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మా వెంట ఉన్నానరని అధికారులు ను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. గాజువాకలో ఒక వార్డు అధ్యక్షుడుగా ఉండి, పెందుర్తి నియోజకవర్గం పెదముషిడి వాడలో వైసీపీ నాయకులతో కలిసి దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా చేసి ఇల్లు నిర్మిస్తున్నాడు. ఇటీవల రెవిన్యూ అధికారులు ఆ ఇంటికి ఇది ప్రభుత్వ భూమిని ఫ్లెక్సీ పెట్టి ఏర్పాటు చేశారు. సదరు వ్యక్తి నా ఇంటికే అక్రమ కట్టడం అంటూ ఫ్లెక్సీ కడతారా అని అధికారులపై చిందులు వేసి వెంటనే తీసేసాడు. వైసిపి నాయకులతో పంచాయతీ అధికారులపై ఒత్తిడి తెచ్చి ఇల్లు నిర్మాణం సాగిస్తున్నాడు. పెద ముసిడివాడలో తన సామాజిక వర్గానికి చెందిన వారు ఉండడంతో తన అవినీతికి, సహకారాలు బాగానే అందుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు కొంతమంది జనసేన కార్యకర్తలు ఈ విషయమై ఫిర్యాదు చేశారు. ఆక్రమణల వ్యవహారంపై ఆయన ఒకంత ఆచారానికి గురయ్యారు. టిడిపి వార్డు అధ్యక్షుడు ప్రభుత్వ భూములకు కబ్జా చేయడమేటని తెలుగుదేశం పార్టీలో మంచి పేరున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కు చెడ్డ పేరు తీసుకు వస్తున్న ఇలాంటి వ్యక్తులపై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పార్టీకి చెడ్డ పేరు వస్తుందని ప్రజలు అంటున్నారు.

## సుపరిపాలన తొలి అడుగుపై పరవాడ గ్రామంలో ప్రజలకు అవగాహన



**పరవాడ, జూలై 30, మేజర్‌న్యూస్:** సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పరవాడ లో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కన్నూరు వెంకటరమణ , క్లస్టర్ కన్వీనర్ బొండా తాతారావు, యూనిట్ కన్వీనర్ వర్రి వసంతరావు, తదితరులు. ఈ కార్యక్రమంలోపరవాడ గ్రామం కమిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వర్రి చంద్రశేఖర్, పరవాడ మండల తెలుగు యువత అధ్యక్షులు పైలచినక్కు నాయుడు, బూత్ కన్వీనర్లు పైల గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బండారు బహిరంగ క్షమాపణ చెప్పాలి

## - సిపిఎం నాయకుడు వెంకన్న డిమాండ్



**దేవరాపల్లి, జులై 30, మేజర్‌న్యూస్:** ఏటువంటి ఆధారాలు లేకుండా పెదకోట, చింతలపూడి ఏరియాల్లో అదాని హైడ్రో పవర్ ప్లాంట్లుకు అనుమతులు రద్దు చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి మంగళవారం సభాముఖంగా ప్రకటించడాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న తప్పుపట్టారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ముందు రైవాడ ఆయకట్టు రైతులకు, హైడ్రోపవర్ ప్లాంట్ ప్రభావిత ప్రాంతాల గిరిజన ప్రజలకు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైవాడ జలాశయం క్యాచ్ మెంట్ ఏరియాలో అదాని హైడ్రో పవర్ ప్లాంటుకు అనుమతులు ఇచ్చి రైవాడ ప్రాజెక్టు ఉసురు తీస్తున్నారని, దీనికి స్థానిక ఎమ్మెల్యే పూర్తి బాధ్యత వహించాలని కోరారు. మన్యం జిల్లాలోని (పార్వతీపురం) కర్రివలస, కురుకుట్టి గ్రామాలు పరిధిలో రెండు హైడ్రో పవర్ ప్లాంట్లుకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు రద్దు చేస్తు ఈనెల 28వ తేదిన ఈ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. దీన్ని స్థానిక ఎమ్మెల్యే వక్రీకరించి చింతపూడి (మారిక) రేగులపాలెం ప్రాజెక్టులు అనుమతులు రద్దు చేసినట్లు ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. రైవాడకు ఏక్కడా నుండి..? ఏ నదులు నుండి..? నీళ్ళు వస్తున్నాయి..? అన్న విషయం కూటమి నాయుకులకు తెలియదని పేర్కొన్నారు. ముందు కూటమి నాయకులు అందరూ రైవాడ ప్రాజెక్టుకు ఎక్కడ నుండి నీళ్ళు వస్తున్నాయి. ఎక్కడ అదాని హైడ్రో పవర్ ప్లాంట్లుకు అనుమతులు ఇచ్చారన్న విషయాన్ని ఇప్పటికైనా పరిశీలన చేస్తే బాగుంటుందని తెలిపారు. ఏటువంటి అవగాహన లేకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లడాటం ప్రజలకు తప్పుడు సంకేతం ఇచ్చినట్లు అవుతుందని తెలిపారు. మన్యం జిల్లాలోని గిరిజన శాఖ మంత్రి ఉండటం సోంత జిల్లాపై ప్రేమతో పట్టుబట్టి అక్కడ గిరిజనులకు నష్టం కలుగకుండా పవర్ ప్లాంట్లు అనుమతులు రద్దు చేయించుకోవడం జరిగిందన్నారు. ఇక్కడ ప్రజా ప్రతినిధులు, స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు నోరు మెదపకపోవడంతో రైవాడ ఉసురుపోతుందన్నారు. దీనికి కూటమి ప్రభుత్వ తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. దేవరాపల్లి, కోటపాడు, చోడవరం, మునగపాక, యలమంచిలి, రాంబిల్లి వరకు వేలాది ఏకరాలకు సాగునీరు అందిస్తూ, విశాఖ ప్రజల త్రాగు నీటిని అందిస్తున్న రైవాడ ప్రాజెక్టు క్యాచ్ మెంట్ ఏరియాలో పెదకోట (రేగులపాలెం) వద్ద 1800 మేగవాట్లు చింతలపూడి (మారిక) పంచాయతీ పరిధిలో శారదా నదిపై 900 మెగావాట్లుకు అదాని హైడ్రో పవర్ ప్లాంట్లు నిర్మాణానికి విద్యుత్ సామర్థ్యం పెంచుకోవచ్చునని ఈ ప్రభుత్వమే గత నెల 30వ తేదీన జివో నెంబర్ 51ని విడుదల చేసిందన్నారు. భవిష్యత్ లో రైవాడ ఆయకట్టు, రైతులు పరిస్థితి అగమ్యగోచరంగా మారబోతుందని స్పష్టం చేశారు. రైవాడ కెచ్ మేంట్ ఏరియాలో హైడ్రో పవర్ ప్రాజెక్టులు అనుమతులపై స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ వైఖరిని స్పష్టం చేయాలని, ప్రజలకు తప్పుడు సంకేతాన్ని ఇచ్చిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ప్రజలకు క్షమాపన చెప్పాలని వెంకన్న డిమాండ్ చేశారు.

# అత్యాధునిక అంబులెన్స్‌ను ప్రారంభించిన కలెక్టర్ విజయ్ కృష్ణన్

- స్పీకర్ సతీమణి పద్మావతి
- సుపత్రి అభివృద్ధికి వైద్యులు నర్సింగ్ సిబ్బంది అభివృద్ధి కమిటీ సహకరించాలి
- ఏరియా ఆసుపత్రి నిర్వహణలో మరింత మార్పు తీసుకువస్తాను
- స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, జూలై 30, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం ప్రభుత్వాసుపత్రికి ఎన్టీపీసీ అందించిన ఆధునిక అంబులెన్స్‌ను బుధవారం గౌరవ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు , జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ , స్పీకర్ గారి సతీమణి చింతకాయల పద్మావతి కలిసి ప్రారంభించారు. ఆయుష్ ఆసుపత్రిని సందర్శించి త్వరలో ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని తెలిపారు. కాళీ ప్రదేశంలో 25 పడకల ఆసుపత్రి నిర్మించడానికి సన్నాహాలు చేయాలని అవసరమైతే పక్క ప్రదేశాన్ని కూడా కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించగా, స్పీకర్ అయ్యన్న ప్రసంగిస్తూ ఆసుపత్రిలో గతంలో కంటే ఇప్పుడు 80 శాతం మెరుగుదల కనిపిస్తోందని, మిగిలిన 20 శాతం కూడా పూర్తిగా మెరుగుపరిచి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. క్లీనింగ్ పట్ల శ్రద్ధ తీసుకుపోవడం గమనించామన్నారు. అయితే మిగిలిన అంశాల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. హాస్పిటల్ కి కావలసిన అవసరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో 16 మంది సెక్యూరిటీ సిబ్బంది ఉన్నా, విధులను సమర్థవంతంగా నిర్వర్తించకపోవడంపై విమర్శలు వస్తున్నాయని, ఈ విషయంలో మార్పు తేవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆసుపత్రి వద్ద సైకిల్ లు మిస్ కావడమే కొంతవరకు భద్రతా లోపాలకు కారణంగా పేర్కొన్నారు. సెక్యూరిటీ సిబ్బందిని రాత్రి వేళల్లో పెంచాలని సూపరిండెంట్ సుధాశారద తెలిపారు. ఆసుపత్రికి వచ్చే వారికి వైద్య సేవలు అందిస్తే పుణ్యం వస్తుందని అన్నారు. ఇకపై నిర్వహించే రివ్యూ సమావేశాల్లో ఇలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని సిబ్బందికి స్పష్టం చేశారు.

వేడినీటి సౌకర్యం, సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థ స్కిన్ కి సంబంధించిన పరికరాలు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చికిత్సకు అవసరమైన అత్యాధునిక పరికరాలు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. వీలైనంత త్వరగా వీటిని అందుబాటులోకి తేనున్నామని స్పష్టం చేశారు. సంక్రాంతి నాటికి ఆసుపత్రి భవనాల మరమ్మతులు పూర్తి చేసి, రంగులు వేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో మాదిరిగానే ఆసుపత్రికి రాష్ట్రస్థాయి అవార్డులు రావాలంటే వైద్యులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రూ.35 లక్షల వ్యయంతో అందించిన ఆధునిక అంబులెన్స్ సౌకర్యాలు అత్యాధునికంగా ఉండి అత్యవసర వైద్యం కోసం ఉపయోగపడుతుందన్నారు. అంబులెన్స్ అందించిన ఎన్టిపిసి వారికి ధన్యవాదాలు తెలిపారు. గతంలో సుబ్బరామిరెడ్డి. డాక్టర్ సత్యవతి అంబులెన్స్ ఇచ్చారని గుర్తు చేశారు. హాస్పటల్లో రిపేర్ కు ఇచ్చిన అంబులెన్స్ ను ఆగస్టు 15 కల్లా ఉపయోగంలోకి తీసుకురావాలని సూపరింటెండెంట్‌కు ఆదేశించారు. "ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు నా వంతుగా అన్ని విధాలుగా కృషి చేస్తాను," అని స్పీకర్ పేర్కొన్నారు. ఏరియా ఆసుపత్రిలో స్టాఫ్ నర్సులు నిర్లక్ష్య ధోరణితో పని చేస్తున్నారని విలేకరులు అడగగా అన్నీ సరిచేస్తామని చెబుతారు. ఎన్టీపీసీ హెచ్ఆర్ హెడ్ బి.పాత్ర, డీసీహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ డాక్టర్ జ్యోతి, ఏపీ ఎంఎటిడిసి ఈఈ అచ్చం నాయుడు, సూపరింటెండెంట్ డాక్టర్ సుధా శారద, ఆర్డీవో వి వి రమణ, మున్సిపల్ కమిషనర్ జంప సురేంద్ర, అభివృద్ధి కమిటీ సభ్యులు, జడ్పిటిసి సుకల రమణమ్మ డాక్టర్ మద్దు వెంకటరమణ డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దత్తత స్వచ్ఛందం



- బంగారు కుటుంబాల అవసరాలను గుర్తించండి
- సరిపడినంతగా ఎరువుల నిల్వలు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**విజయనగరం, జూలై 30 , మేజర్ న్యూస్:** బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం అన్నది స్వచ్ఛందమేనని, ఏ ఉద్యోగిపైనా ఒత్తిడి తేవడం లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్పష్టం చేశారు. ఇదొక సామాజిక బాధ్యతగా గుర్తించి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేకాధికారులు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, తాహసీల్దార్లు, ఇతర మండల, డివిజన్ అధికారులతో బుధవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పి 4, సీజనల్ వ్యాధులు, వ్యవసాయం, పెన్షన్ల పంపిణీపై సమీక్షించారు. జిల్లాలో సుమారు 67,066 బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని, మూడు రోజుల్లో సర్వే పూర్తిచేసి, వారి వాస్తవ అవసరాలను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. శనివారం నాటికి ఈ జాబితాను అందజేయాలని స్పష్టం చేశారు. వారి అవసరాలకు అనుగుణంగా మార్గదర్శకులను గుర్తించాలని సూచించారు. బంగారు కుటుంబాల దత్తత విషయంలో ఉద్యోగులపై ఎటువంటి ఒత్తిడి చేయడం లేదని అన్నారు. ఈ విషయంలో జరుగుతున్న తప్పుడు ప్రచారానికి అడ్డుకట్ట వేయాలన్నారు. పేదరికంలో ఉన్న వారి వృద్ధిలోకి తేవడం ఒక సామాజిక బాధ్యతగా గుర్తించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా చైతన్యపరచాలని సూచించారు. ఈ వర్షాకాలంలో ఎక్కడా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా వ్యాధులు ప్రబలితే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. తరచుగా తాగునీటి పరీక్షలు నిర్వహించాలన్నారు. పారిశుధ్యం మెరుగ్గా ఉండాలని, ఎప్పటికప్పుడు చెత్తను తరలించాలని చెప్పారు. కాలువల్లో పూడిక, మురుగునీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాలువల్లో ఎక్కడా త్రాగునీటి పైపులైన్లు లేకుండా చూడాలని ఆదేశించారు. పారిశుధ్యం, ఇతర కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు ప్రతీ గ్రామానికి మండల స్థాయి అధికారిని ప్రత్యేకాధికారిగా నియమించాలని, సాయంత్రానికి జాబితాలను పంపించాలని ఆదేశించారు. ఆగస్టు 1న పెన్షన్లను ఇంటివద్దకే వెళ్లి పంపిణీ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇటీవల సచివాలయ సిబ్బంది బదిలీలు జరిగిన నేపథ్యంలో, కొత్తగా వచ్చినవారికి లబ్ధిదారుల ఇళ్లను గుర్తించడం కష్టమయ్యే పరిస్థితి ఉంటుందన్నారు. అంగన్వాడీ, ఆశా, ఏఎన్ఎంల సహాయం తీసుకొని, లబ్ధిదారుల ఇంటికివెళ్లి పింఛన్ అందించాలని సూచించారు. బ్యాంకుల నుంచి నగదు తీసుకొని భద్రపరిచే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పెన్షన్ పంపిణీ రోజున ప్రత్యేకాధికారులు గ్రామాల్లో పర్యటించి పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని కలెక్టర్ మరోమారు స్పష్టం చేశారు. ఇప్పటి అవసరాలకు తగినంతగా యూరియా నిల్వలు ఉన్నాయన్నారు. సాధారణ యూరియాకు బదులుగా నానో యూరియాను వినియోగించాలని సూచించారు. జిల్లాలో నానో యూరియా 12,000 బాటిళ్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అవసరానికి మించి యూరియాను వాడటం అనర్ధదాయమని అన్నారు. ఎకరాకు విడతకు 25 కిలోలు చొప్పున, రెండు విడతలకు కలిపి 50 కిలోలు మాత్రమే వాడాలని, అందకంటే ఎక్కువ వినియోగించకూడదని స్పష్టం చేశారు. ఈ మేరకు రైతులను చైతన్యపరచాలని సూచించారు. ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ విడుదల చేయనున్న నేపథ్యంలో రైతుల బ్యాంకు ఖాతాల మ్యాపింగ్ను సాయంత్రానికి పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఇంకో 12,000 మందికి ఇకెవైసి పూర్తికావాల్సి ఉందని, ఈ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్ ఛాంబర్ నుంచి జెసి ఎస్.సేతు మాధవన్, సిపిఓ పి.బాలాజీ, జెడ్పి సిఈఓ బివి సత్యనారాయణ, డిఎంఅండ్హెచ్ డాక్టర్ జీవనరాణి తదితరులు పాల్గొన్నారు.




## మత్తు పదార్థాలు విడనాడి..
# మంచి భవిష్యత్తు కోరుకోండి

### గ్రామ సభలో విద్యార్థులకు సూచించిన డిఎస్పీ భవ్యారెడ్డి




**తెర్లాం, జూలై 30, మేజర్ న్యూస్:** బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచి భవిష్యత్తు కోసం చదువులు చదవాలని బొబ్బిలి డిఎస్పీ భవ్యరెడ్డి పిలుపు నిచ్చారు. బుధవారం పెరు మాలి ఆదర్శ పాఠశాలల లో జరిగిన గ్రామ సభలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుత కాలమాన పరిస్థితులలో ఎక్కువమంది యువత మత్తు పదార్థాలు కు బానిసలవుతున్నారని అది విడనాడి బంగారు భవిష్యత్ కోసం ఉన్నత చదువులు చదవాలని ఆమె అన్నారు. ముఖ్యంగా చట్టాలు పైన అవగాహన కలిగి ఉండాలని వాటిని గౌరవించి మంచి నడవడి సత్ ప్రవర్తన ఎదుట వారిని గౌరవించడం వంటి లక్షణాలు కలిగి ఉండాలని ఆమె సూచించారు. అలాగే రోడ్ ప్రమాదాలు నివారణకు ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ నిభందనలు పాటించాలన్నారు. అలాగే వాహన దారులు ప్రయాణించేటప్పుడు అన్ని రకాల పత్రాలు ఉండాలని హెల్మెట్ ఉపయోగించాలని పలు రకాల చట్టాలపైన అవగాహన పూర్తి స్థాయిలో కలిగించారు. అలాగే స్థానిక ఎస్. ఐ. సాగర బాబు చట్టాలపై మరింత అవగాహన కల్పించారు. కార్య క్రమంలో వారితో పాటు స్థానిక సర్పంచ్ ప్రతినిధి సాగిరాజు అప్పల నరసింహం రాజు మాజీ ఎం.పి.టి.సి. కె.జగ్గరాజు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతిలక్ష్మి అధ్యాపకులు పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు అనది కారులు పోలీసులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత గ్యాస్ సిలిండర్ల డబ్బులు ఎగ్గొట్టిన కూటమి ప్రభుత్వం: శంబంగి



**బొబ్బిలి, జూలై 30, మేజర్ న్యూస్:** ఆరు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం గ్యాస్ సిలిండర్లు డబ్బులు ఇవ్వలేదని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు.బాబు షూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మాజీ ఎమ్మెల్యే శంభంగి ఇంటింటి ప్రచారం పాల్గొన్నారు.ఈ మేరకు కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూ రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల 10వ వార్డులో బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పట్టణ వైసీపీ నాయకులతో కలిసి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీ ల బాండ్లు ను ప్రజలకు చూపించి పథకాలు చదువుతూ అందినది లేనిది అడిగి తెలుసుకున్నారు. మహిళలు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నమ్మి మోసపోయామని శంబంగి కి తెలిపారు.కూటమి ప్రభుత్వం చేసిన మోసాల పై వారిని నిలదీయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి శంబంగి వేణుగోపాలనాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడగంజి రమేష్ నాయుడు,మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు,వార్డు ఇంచార్జ్ తుట్ట తిరుపతిరావు,వైసీపీ సీనియర్ నాయకులు ఇంటి గోపాలరావు, తూముల భాస్కరరావు, వివిధ వార్డు ఇంచార్జ్ లు, వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# భోగాపురం హైవేపై రెండు ఆటోలు ఢీ

### విద్యార్థులకు తప్పిన ఘోర ప్రమాదం



**భోగాపురం, జూలై 30, మేజర్ న్యూస్:** భోగాపురం జాతీయ రహదారిపై రెండు ఆటోలు ఢీకొనడంతో అందులో విద్యార్థులు ఘోర ప్రమాదం నుంచి బయటపడ్డారు. భోగాపురం ఎస్బిఐ వద్ద నాతవలస నుంచి వస్తున్న ఆటో ఎదురుగా వెళ్తున్న మరో ఆటో ఒక్కసారిగా పక్కకు తిప్పడంతో దానిని బలంగా ఢీ కొట్టింది. దీంతో ఆటోలో ఉన్న ఏడుగురు విద్యార్థులు ఒక్కసారిగా ఉలిక్కిపడి ఆందోళనకు గురయ్యారు. వీరంతా అక్కివరం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు. జరిగిన ప్రమాదం వెంటనే ఎదురుగా ఉన్న ఆటో వెళ్లిపోవడంతో ఈ ఆటో లో ఉన్న విద్యార్థులు పాఠశాలకు వెళ్లిపోయారు. స్కూల్ కి వెళ్ళిన విద్యార్థులను చూసిన ఉపాధ్యాయులు చలించిపోయి వారికి తగిలిన స్వల్ప గాయాలతో సుందర పేట ప్రభుత్వాసుపత్రికి అదే ఆటోలో తీసుకొచ్చారు. కాళ్లపై, ముదుకులపై, చాతిపై దెబ్బలను ఆసుపత్రిలో ఉన్న వైద్య సిబ్బంది గుర్తించి ప్రథమ చికిత్స చేశారు. ఎక్స్ రే తీసి వారికి అవసరమైన మందులను ఇచ్చి పంపించారు. ప్రధాన వైద్యాధికారి వెంకటరమణ, వైద్యులు షాలిని, చైతన్య తక్షణమే వైద్యం అందించడంతో ఎలాంటి ప్రమాదం వాటిల్ల లేదు. ఎటువంటి ఫిర్యాదు తనకు రాలేదని పోలీసులు తెలిపారు.

## స్మార్ట్ మీటర్లు రద్దు చేసి.. సర్దుబాటు ఛార్జీలు దోపిడీ ఆపాలి



**రామభద్రపురం, జూలై 30, మేజర్ న్యూస్:** విద్యుత్ స్మార్ట్ మీటర్లు రద్దు చేసి సర్దుబాటు చార్జీల దోపిడీని ఆపాలని రాంబద్రపురం సిపిఎం పార్టీ మండల నాయకులు బలస. శ్రీను ,జిల్లా సహాయ కార్యదర్శి సిపిఐ అలమండ. ఆనందరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు లంక .ఎర్రం నాయుడు డిమాండ్ చేశారు. రాంభద్రపురం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద స్మార్ట్ మీటర్లను రద్దుచేసి సర్దుబాటు చార్జీల దోపిడీని అరికట్టాలని కోరుతూ ప్రచారం జరిగింది.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై రూ.32వేల కోట్లు భారం వేసిందన్నారు. విద్యుత్ బాదుడు ఉండదని చెప్పి టీడీపీ, జనసేన, బీజేపీ అధికారంలోకి వచ్చి వైసీపీ విధానాలనే అమలు చేస్తుందని విమర్శించారు. ఆదాని స్మార్ట్ మీటర్లు పేరుతో ప్రజలను దోపిడీ చేసేందుకు ప్రభుత్వాలు పూనుకున్నాయన్నారు. ఆధాని కంపెనీ రాష్ట్రంలో 2కోట్ల మంది వినియోగదారులకు పాత మీటర్లను తొలగించి కొత్త స్మార్ట్ మీటర్లను వేయడం మీటర్ మార్పు కాదని, విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరణకు, కార్పోరేట్లకు కట్టబెట్టడానికి చేస్తున్న కుట్ర అని విమర్శించారు. స్మార్ట్ మీటర్లకు, సర్దుబాటు చార్జీలకు వ్యతిరేకంగా ఆగస్టు 4న ఉదయం 9:30 గంటలకు ఎలెక్ట్రికల్ ఏవో కార్యాలయం వద్ద నిరసన చేపడతామని చెప్పారు. నిరసనను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో చిన్నం నాయుడు, అచ్చం నాయుడు, రాంబర్కి తదితరులు పాల్గొన్నారు.

## ఇరు వర్గాలపై కేసు నమోదు

**పూసపాటిరేగ, జూలై 30, మేజర్ న్యూస్:** మండలంలోని కొప్పర్ల పంచాయతీ శివారు గ్రామీణ మత్స్యాన్ని పాలెం లో కోలా స్వాతి వివాహ విషయమై తలెత్తిన వివాదంపై ఇరువర్గాలు కొట్లాట జరగడంతో ఆసుపత్రి వర్గాలు నుంచి అందిన మెడికల్ రిపోర్టు ఆధారంగా ఇరు వర్గాలపై కేసును నమోదు చేసినట్లు ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు. మత్స్యాని పాలెం గ్రామానికి చెందిన కోల స్వాతి వివాహ విషయమై పళ్ళ సందీప్ ను కోల వెంకటేష్ తోపాటు మరి కొంతమంది అతని అనుచరులు కొప్పెర్ల ఐస్ కంపెనీ వద్ద ఇరువర్గాలకు చెందిన వారు వాగ్వాదానికి దిగడంతో పాటు కొట్లాటలు కూడా జరిగాయి. దీనితో గాయాల పాలైన ఇరువర్గాలకు చెందినవారు ఆసుపత్రిలో చేరారు. ఇదే విషయమై ఇరు వర్గాలకు చెందినవారు పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేయడంతో మెడికల్ రిపోర్టుల ఆధారంగా ఇరు వర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు.




### కేంద్ర పథకాల అమలుపై
# కేంద్ర బృందం సంతృప్తి
### గ్రామీణాభివృద్ధి పనుల మెరుగుదలకు కీలక సూచనలు



**శ్రీకాకుళం, జూలై 30, మేజర్‌న్యూస్:** జిల్లాలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ పథకాల అమలును పరిశీలించిన జాతీయ స్థాయి బృందం, తమ పది రోజుల పర్యటన అనంతరం బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో వారు జిల్లాలో పథకాల అమలు తీరుపై సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు, కొన్ని లోపాలను గుర్తించి వాటిని సరిదిద్ది మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు కీలక సూచనలు చేశారు. గ్రామీణ పేదలందరికీ పథకాల ప్రయోజనాలు అందాలనేదే తమ ప్రధాన లక్ష్యమని బృందం స్పష్టం చేసింది. కేంద్ర బృంద సభ్యులు సునీల్ బంటా, నతా సింగ్ మాట్లాడుతూ, శ్రీకాకుళం జిల్లాలో చేపట్టిన పర్యటన పట్ల తాము సంతృప్తిగా ఉన్నామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు పథకాల ద్వారా అందుతున్న లబ్ధిని అభినందించారు. అదే సమయంలో, కొన్నిచోట్ల అమలులో ఉన్న చిన్నపాటి లోపాలను గుర్తించి, వాటిని తక్షణమే సరిదిద్ది, పథకాల ప్రయోజనాలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. కేంద్ర బృందం ఇచ్చిన సూచనలను అమలు చేసి, జిల్లాలో గ్రామీణాభివృద్ధి పథకాలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

**పది రోజుల విస్తృత పర్యవేక్షణ:**

జూలై 21 నుండి 30వ తేదీ వరకు కేంద్ర బృందం జిల్లాలోని వివిధ మండలాల్లో విస్తృతంగా పర్యటించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై సమగ్ర పర్యవేక్షణ చేపట్టింది. ఈ పర్యవేక్షణలో భాగంగా సంతబొమ్మాళి మండలంలోని: బోరుభద్ర, ఉమ్మిలాడ, తాల్లవలస గ్రామాల్లో, కొత్తూరు మండలంలోని: కొత్తూరు, నివగం నేరడి గ్రామాల్లో, శ్రీకాకుళం మండలంలోని: రాగోలు, శిలగాం-సింగువలస పంచాయతీల్లో పర్యటించారు. ఈ గ్రామాల్లో స్వయం సహాయ సంఘాల పనితీరు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) అమలు, ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన కింద గృహనిర్మాణాలు, గ్రామీణ రహదారుల పథకం (పిఎంజీఎస్‌వై) ద్వారా రోడ్ల నిర్మాణం, దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన (డీడీయూ-జీకేవై), ఆర్‌సెట్‌ఐ వంటి పథకాల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలతో నేరుగా మాట్లాడి పథకాల ప్రయోజనాల గురించి ఆరా తీశారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు కిరణ్ కుమార్, డ్వామా ప్రాజెక్టు అధికారి సుధాకర్, జాబ్స్ మేనేజర్ రమణ తదితర సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పిల్లల అక్రమరవాణాను అరికట్టాలి
### పలాస జూనియర్ సివిల్ జడ్జి మాధురి




**పలాస, జూలై 30, మేజర్‌న్యూస్:** పిల్లల అక్రమరవాణా ను అరికట్టాలి అని పలాస జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి కోరారు.ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ సందర్భంగా బుధవారం పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఫయాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పలాస జూనియర్ సివిల్ జడ్జి మరియు మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు యు.మాధురి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మానవ అక్రమ రవాణా చాలా భయంకరమైనదని ఈ విషయంలో ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వివిధ కారణాలవల్ల బాల బాలికలు అక్రమ రవాణా కు గురి అవుతున్నారని అంతేకాకుండా ఇతర దేశాల్లో పని చేస్తున్న మహిళలు పట్ల చాలా అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని కొన్ని సందర్భాల్లో మానవ అవయవాలను అక్రమ రవాణా చేసి లబ్ధి పొందుతున్నారని ఇది చాలా అమానుషం అని తెలిపారు.అంతే కాకుండా బాలల సంరక్షణ కొరకు 1098 టోల్ ఫ్రీ నెంబర్ ను ఉపయోగించుకోవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బి.కే.ఆర్ పట్నాయక్, జాయింట్ సెక్రెటరీ జీఎంఎస్ అనిల్ రాజ్, ఏజీపీ పిండి వెంకట్రావు,యవ్వారి.హేమ్ కుమార్,కోత.రజిని కుమార్,చంద్రశేఖర్, శ్యాంసుందర్,చిట్టిబాబు, బి.కృష్ణారావు, రవికుమార్,సూపరింటెండెంట్ కృష్ణ,ఏఎస్ఐ గోవిందరావు, కోర్ట్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, ధర్మారావు,కోర్టు సిబ్బంది,కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి



**మెలియాపుట్టి, జూలై 30, మేజర్‌న్యూస్:** చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. బుధవారం మెలియాపుట్టి మండలంలోని గొప్పిలి ,కోసమాల గ్రామాలలోసుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. పాతపట్నం ఎమ్మెల్యే ఎంజీఆర్ టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పాలన లో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి వివరిస్తూ కరపత్రాలు అందించారు. పేదలను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం హామీలన్నీ అమలు చేస్తున్నామని అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయనున్నట్లు చెప్పారు. భావితరాల భవిష్యత్ కోసం నిరంతరం శ్రమించే నాయకులు చంద్రబాబు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు సలానమోహనరావు, మండల టిడిపి అధ్యక్షుడు సంబాల వెంకటరావు, మాజీ టిడిపి అధ్యక్షుడు అనపాన రాజశేఖర్ రెడ్డి, బైరిసింగి దినకర్, శ్రీధర్ కదంబల పైడిరాజు, బొచ్చు ప్రసాదరావు,టి. భాస్కరరావు, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

### సూపరిపాలన తొలి అడుగులో
# కలమటకు అపూర్వ ఆదరణ





**కొత్తూరు, జూలై 30, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం మెట్టూరు పంచాయతీ లో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ బుధవారం సాయంత్రం చేపట్టిన సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో గ్రామస్తుల నుండి అపూర్వ ఆదరణ లభించింది. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ వివరించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. రైతుల కోసం అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ పై వైసీపీ తప్పుడు ప్రచారం చేసి లబ్ధి పొందాలని చూస్తుందని ఆయన అన్నారు. సంక్షేమ పథకాలు అమలుకు దేశం లో కూటమి కేరాఫ్ గా నిలుస్తుందని అన్నారు. వైసీపీ తప్పుడు ప్రచారం నమ్మొద్దని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గూర్చి కార్యకర్తలు, నాయకులు కలసి ప్రజలకు వివరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమం లో మెట్టూరు పంచాయితీలో మాజీ ఎమ్మెల్యే కలమట కు స్వాగతం పలికి సూపరిపాలన కార్యక్రమంలో పాల్గొనడం గమనార్హం. కలమట పర్యటన లో ఆయన వెంట నడచిన కార్యకర్తలు, నాయకులు పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ బర్రె గోవిందరావు,గండికోట త్రినాధరావు, గేదెల ధర్మారావు , నీలకంఠపురం సర్పంచ్ కొప్పర రామకృష్ణ, నెల్లి అచ్చుతరావు పరిసర ప్రాంతాల గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఐదవ వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం

**- శారదానగర్ కాలనీలో సుమారు 40 లక్షలతో వ్యయంతో రోడ్లు,కాలువలు,మెట్ల మార్గాలు నిర్మాణం**

**- 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత**



**మధురవాడ, జూలై 30, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 5 వ వార్డ్ పరిధి లో గల శారదనగర్ కాలనీ లో సుమారు 40 లక్షల నిధులతో రోడ్లు,కాలువలు మరియు మెట్లు మార్గాలకు కార్పొరేటర్ మొల్లి హేమలత ఈరోజు భూమిపూజ చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత మాట్లాడుతూ కొండవాలు ప్రాంతాలు అభివృద్ధికై ప్రత్యేక కార్యచరణ చేపట్టామని ముఖ్యంగా శారదా నగర్, సాయిరాం కాలనీ, శివశక్తి నగర్,అయ్యప్ప నగర్ సర్వే నెంబర్ 27 గల కొండవాలు ప్రాంతాలలో రోడ్లు,కాలువలు,మెట్లు మార్గాలు మరియు వీధిలైట్ల పనులు శరవేగంగా చేపడుతున్నామని, ఇప్పటికే కొండవాలు ప్రాంతాలైన శారదానగర్, సాయిరాంకాలనీ, అయ్యప్ప నగర్ తదితర ప్రాంతాల్లో త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరిగిందని,కొన్ని ప్రాంతాలలో పైప్ లైన్ పనులు పూర్తి చేశామని, ఇంకా మిగిలి ఉన్న ప్రాంతాల్లో త్రాగునీటి పైప్ లైన్ పనులు జరుగుతున్నాయని, తొందరలోనే వార్డులో తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని ఆమె అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సహకారంతో వార్డులో అభివృద్ధి పనులు వేగంగా చేపట్టడం జరుగుతుందని దసలవారీగా వార్డులో అన్ని అభివృద్ధి పనులు సకాలంలోనే పూర్తి చేస్తామని ఆమె తెలియజేశారు. అనంతరం కాలనీవాసులు మహిళలు కార్పొరేటర్ మొల్లి హేమలతను సాలువతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# కమిషనర్‌కు సవాల్ విసురుతున్న టిపివో గోపన్న

- **అక్రమ నిర్మాణాలపై చర్యలకు నిరాకరిస్తున్న టిపిఓ గోపన్న**
- **కమిషనర్ ఆదేశాలను ఖాతరు చేయని జోన్ 8 ప్లానింగ్ అధికారులు**



**పెందుర్తి, జూలై 30, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, జోన్8, 97వార్డు,పిఎఫ్ కాలనీ, చిన్నముసిడి వాడ, సచివాలయం సంఖ్య 506, అనుమతులకు విరుద్ధంగా జి ప్లస్ టు అనుమతులతో జి ప్లస్ త్రీ అనధికారిక నిర్మాణం జరిగింది ఈ నిర్మాణం పై టౌన్ ప్లానింగ్ అధికారులు ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకొ లేదు ఏసిపి,టిపిఓ ఈ నిర్మాణాలపై సరైన నివేదికను అందించలేకపోతున్నారు ఇప్పటికే జోన్ 8 లో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్న వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ వారంలోనే రెండు అనధికారిక నిర్మాణాలపై ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకున్నారు ఇంకా పదుల సంఖ్యలో అనాధికారక నిర్మాణాలు అనేకం ఉన్నాయి జీవీఎంసీ కమిషనర్ అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపాలని ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తే క్రింది స్థాయి ఏసీపీ,టీపీఓ,అక్రమ నిర్మాణాలు కొనసాగే దిశగా బిల్డర్ కు సహకరిస్తూ లక్షల రూపాయలను సొంత ఖజానాకు మలుచుకుంటున్నారని ప్రజల నుండి తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి ఇన్ని అక్రమ నిర్మాణాలు నిర్మిస్తూ ఉంటుంటే ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నారు కుర్చీలకు మాత్రమే పరిమితం అవుతూ ముందుగానే అక్రమనిర్మాణదారులతో మంతనాలు జరుపుకొని అక్రమ నిర్మాణాలకు కోమ్ముకాస్తూ బిల్డర్లకు కోట్ల రూపాయలను కురిపిస్తున్నారు టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రతిఫలంగా లక్షల రూపాయలు ఆదాయాన్ని పొందుతున్నారని విశ్వసనీయ సమాచారం కమిషనర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ జోన్8 ఏసిపి,టిపిఓ ఇప్పటికే అనేకమైన అక్రమ నిర్మాణాలకు సహకరించారని అభియోగాలు ఉన్నాయి ఈ అక్రమ నిర్మాణాలను చూస్తుంటే ఈ అభియోగాలు నిజమేనని అభిప్రాయ పడవచ్చు జీవీఎంసీ కమిషనర్ జోన్ల లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా చూస్తూ ఉంటున్న అధికారులపై ఎటువంటి చర్యలు తీసుకుంటారు శాఖా పరమైన చర్యలు తీసుకునే దిశగా కమిషనర్ అడుగులు వేస్తారా? అక్రమ నిర్మాణాలకు ఉక్కుపాదం మోపుతారా? అన్న విషయాలు స్థానికుల్లో ఆసక్తి రేకెస్తున్నాయి. కమిషనర్ తక్షణమే జోన్8లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపాలని ఫిర్యాదును బుట్టదాకా చేయకుండా నిర్మాణాలపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని స్థానికులు కమిషనర్ ని కోరుతున్నారు.

## మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో

# అరుదైన సర్జరీ విజయవంతం



**ఆరిలోవ, జూలై 30, మేజర్‌న్యూస్:** మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ వైద్య బృందం ఒక అరుదైన, అత్యంత సంక్లిష్టమైన క్యాన్సర్ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసింది. 58 ఏళ్ల మహిళకు సోకిన 'సూడోమైక్సోమా పెరిటోనియై అనే అరుదైన పొత్తికడుపు క్యాన్సర్‌కు, సైటోరెడక్టివ్ సర్జరీ తో పాటు హైపర్‌థెర్మిక్ ఇంట్రాపెరిటోనియల్ కెమో థెరపీని నిర్వహించారు. పొత్తికడుపు ఉబ్బరం, త్వరగా కడుపు నిండినట్లు అనిపించడంతో రోగి మెడికవర్‌ను సంప్రదించారు. మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్, లీడ్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డా. కార్తీక్ చంద్ర వల్లం మాట్లాడుతూ ఈ రకమైన శస్త్రచికిత్స సాంకేతికంగా శారీరకంగా అత్యంత క్లిష్టమైనది అన్నారు. డా. కార్తీక్‌కు, డా. లలిత్యాస్వర్ణ, డా. ప్రవీణ్ సీనియర్ కన్సల్టెంట్ అనస్థీషియాలజిస్ట్ బృందం సహకరించారు. శస్త్రచికిత్స సంక్లిష్టత ఉన్నప్పటికీ, రోగి ఎటువంటి సమస్యలు లేకుండా కోలుకున్నారు. కొద్ది రోజుల్లోనే సాధారణ స్థితికి చేరుకొని, ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యారని పేర్కొన్నారు.

# 13వ వార్డులో బాబు మోసం ప్రచారం



**ఆరిలోవ, జులై 30, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, విశాఖ తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు నేతృత్వంలో జీవీఎంసీ 13వ వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలో ఆరిలోవ, బూత్ 20,21 శివ శంకర్ నగర్ లో గడపగడపకు వెళ్లి కరపత్రాలు ఇచ్చి, కూటమి ప్రభుత్వం చేసిన మోసం ప్రజలకు ఇచ్చిన హామీలను మోసం చేసి అధికారంలోకి ఎలా వచ్చారు, సూపర్ సిక్స్ హామీలు ప్రజలకు ఏ విధంగా మోసం చేశారు అని ప్రతి ఒక్కరికి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు కె.శిరీష, సత్యాల సాగరిక, ఎస్ కె బేగం, వనం వరలక్ష్మి, బేతాదుర్గారావు,ప్రసంగి వాసు, పాండ్రంగి శ్రీను పాండ్రంకి బంగార్రాజు, రాగోలు పోలరావు, ఓసెట్టి అప్పలనాయుడు,వంకర బాబురావు, ఆర్ ఎస్ నాయుడు, వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అపోలోలో గర్భాశయ కాన్సర్‌కు చెక్



**ఆరిలోవ, జులై 30, మేజర్‌న్యూస్:** మహిళలకు సోకే క్యాన్సర్ లో ఐదో స్థానంలో ఉన్న గర్భాశయ క్యాన్సర్ ను ముందుగానే గుర్తిస్తే ఈ వ్యాధి ముప్పు నుండి బయట పడవచ్చుని ఆరిలోవ అపోలో క్యాన్సర్ వైద్య నిపుణులు తెలిపారు. బుధవారం.గర్భాశయం, అండాశయం క్యాన్సర్లను ముందుగానే గుర్తించే ఎండి-ఓ కార్యక్రమాన్ని వైద్య బృందం ఆరిలోవ అపోలో ఆస్పత్రిలో జ్యోతి ప్రజ్వలించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ సైలెంట్ కిల్లర్ గా చెప్పబడే అండాశయ కాన్సర్ 55 నుండి 64 వయసు మధ్యలో మహిళలకు అధికంగా వస్తుందన్నారు. 2025 నాటికి 1.57 మిలియన్ల క్యాన్సర్ కేసులు భారతదేశంలో పెరుగుతాయని సర్వే చెప్తున్నాయిన్నారు. కడుపు ఉబ్బరం, కడుపులో నొప్పి, మలబద్ధకం,జననేంద్రియాల నుంచి రక్తం శ్రావణం వంటి లక్షణాలు కనిపిస్తే మహిళలు తక్షణమే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వైద్యులు డాక్టర్ సుమన్ దాస్,డాక్టర్ ఎం పి ఎస్ చంద్ర కళ్యాణ్ డాక్టర్ ఎంపీ ఎస్ చంద్ర కళ్యాణ్, డాక్టర్ సౌదామిని,డాక్టర్ శ్రీదేవి,సి ఓ ఓ కృష్ణ ప్రసాద్‌తదితరులు పాల్గొని మహిళలు క్యాన్సరపై అవగాహన కల్పించారు.

# భారీ గణనాధుల పేరిట వ్యాపారం చేస్తే కఠిన చర్యలు

## దక్షిణ మండల ఏసిపి వై శ్రీనివాసరావు హెచ్చరిక



**గాజువాక, జులై 30, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలోని గాజువాక ప్రాంతంలో భారీ గణనాధుల పేరిట వ్యాపారం చేస్తున్నారని, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని తన దృష్టికి వచ్చిందని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని దక్షిణ మండల అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వై శ్రీనివాసరావు స్పష్టం చేశారు. బుధవారం గాజువాక ప్రాంత జర్నలిస్టులు, ఏపీడబ్ల్యూజే నాయకులు నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఏసిపి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు కె రాము, పరశురాం, సూరిశెట్టి జగదీష్, లీలా ప్రసాద్, మూల గిరిబాబు, కృష్ణ శ్రీ, ప్రకాష్, రవి కిరణ్ తదితరులు భారీ వినాయక విగ్రహాల పేరుతో జరుగుతున్న వ్యాపారం, అసాంఘిక కార్యకలాపాలు గుండాట, జూదం తదితర విషయాలను ఎసిపి దృష్టికి తీసుకువెళ్లారు. దర్శనం టికెట్ వంద రూపాయలు, స్టాల్స్, ఎగ్జిబిషన్ పేరిట లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని ఆఖరికి ఫోటోలకు 200 రూపాయలు, చెప్పులకు కూడా డబ్బులు వసూలు చేస్తున్నారని ఏసీపీకి తెలిపారు. వినాయకుని ఉత్సవాల పేరిట రోజుల తరబడి వ్యాపారం చేస్తున్నారని, భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నారని జర్నలిస్ట్ నాయకులు ఏసిపికి వివరించారు. దాంతో ఏసిపి శ్రీనివాసరావు స్పందించారు. దేవుని పేరుతో వ్యాపారం చేస్తే సహించేది లేదన్నారు. భక్తులకు ఉచిత దర్శనం కల్పించాలని అదే విధంగా ఎటువంటి వ్యాపారాలకు తావులేదని స్పష్టం చేశారు. వినాయక విగ్రహాన్ని ఆర్ అండ్ బి అధికారులతో తనిఖీ చేయించి ఆపై ఫైర్, పోలీస్, జీవీఎంసీ అనుమతులకు చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ కు ఇబ్బందులు కలుగ చేయకూడదని అన్నారు.

## ఆగస్టు 31 నాటికి 50 శాతం

# ఆస్తిపన్ను వసూలే లక్ష్యం

### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, జూలై 30, మేజర్ న్యూస్:** ఆగస్టు 31వ తేదీ నాటికి 50 శాతం ఆస్తి పన్ను వసూలే లక్ష్యంగా రెవిన్యూ అధికారులు పనిచేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరంలో పాల్గొన్న అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి, డిసిఆర్ ఎస్. శ్రీనివాసరావు, అన్ని జోన్ ల రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ల తో పాటు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వార్డు సచివాలయం అడ్మిన్ కార్యదర్శులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గత సమీక్షలో నిర్దేశించిన ఆస్తి పన్నుల వసూళ్ల యొక్క టార్గెట్ ను ఎంతవరకు పూర్తి చేశారని ఆరా తీశారు. విశాఖ నగర అభివృద్ధి దిశగా జీవీఎంసీ పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న నేపథ్యంలో జీవీఎంసీ ఆర్థిక పరిపుష్టిని మెరుగుపరుచుకోవల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా ఆగస్టు 31వ తేదీ నాటికి 50 శాతం ఆస్తి పన్ను వసూళ్లే లక్ష్యంగా రెవెన్యూ అధికారులు, వార్డు సచివాలయం అడ్మిన్ కార్యదర్శులు పనిచేయాలని ఆదేశించారు. గత వారంతో పోల్చుకుంటే కొన్ని జోన్లలో రెవిన్యూ శాతం పెరిగినప్పటికీ మరికొన్ని జోనల్లో మందకొడిగా వసూలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి రెవిన్యూ ఆఫీసర్లు వారి పరిధిలోని డిమాండ్లకు తగిన విధంగా ఆస్తి పన్ను వసూళ్లను పెంచాలన్నారు. జీవీఎంసీ ఆదాయ పరిపుష్టికి రెవిన్యూ అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు డోర్ టు డోర్ సర్వే నిర్వహించి కొత్త, పాత బిల్డింగ్ యొక్క కొలతలు సరి చూడాలని దానితో పాటే తాగునీటి కనెక్షన్ ఉంటే వారి ఆస్తి పన్నుతోపాటు నీటి పన్ను చార్జీలు చెల్లిస్తున్నది లేనిది పరిశీలించాలని ,ఈ ప్రక్రియ ఆగస్టు 5వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఆస్తి పన్ను మొండి బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి వసూళ్లకు చర్యలు తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వ సంస్థల ఆస్తిపన్ను యొక్క బకాయిల పై ప్రత్యేక దృష్టి సారించి రూల్ బుక్ ప్రకారం వసూలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోర్టు కేసులు యొక్క స్టేటస్కో ను స్టడీ చేసి కౌంటర్ ఫైల్ దాఖల చేయాలని అవసరమైతే పైకోర్టుకు వెళ్లాలని ఆదేశించారు. కోర్టులో కేసు ఉందని ఆస్తిపన్ను వసూళ్లకు వెనకాడొద్దని, కోర్టు కేసు యొక్క పూర్వ ఫలాల తోపాటు కోర్టు ఆర్డర్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆస్తి పన్ను వసూలు కేంద్రాలను పెంచేందుకు ప్రతి వార్డులో ప్రజలకు అందుబాటులో ఉన్న ఒక సచివాలయాన్ని ఎంపిక చేసుకొని అక్కడ అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.ఆస్తి పన్నుల యొక్క వసూలు జీవీఎంసీ కమిషనర్ అకౌంట్ పేరున వచ్చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం ఉన్న బిల్ డెస్క్ ను ప్రమోట్ చేసి అందులో నేరుగా జీవీఎంసీ కమిషనర్ ఎకౌంట్లో ఆస్తిపన్ను జీరో సర్వీస్ చార్జీల తో పన్నులు వసూల్ అయ్యేటట్లు అన్ని చర్యలు చేపట్టాలని జీవీఎంసీ ఐటీ విభాగపు అధికారులను ఆదేశించారు. జీవీఎంసీ పరిధిలో ఉన్న వార్డ్ సచివాలయాలలో కంప్యూటర్లు మరమ్మత్తులకు గురైనందున వాటి మరమ్మత్తులు చేపట్టేందుకు, అవసరమగు స్టేషనరీ కొనుగోలు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి, ఐటీ విభాగపు కార్యనిర్వహక ఇంజనీరు యు.ఎన్.నర్సింగరావును కమిషనర్ ఆదేశించారు.అనంతరం ఈ సమీక్షలో అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి , డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఎస్. శ్రీనివాసరావు మాట్లాడుతూ జీవీఎంసీ ఆర్థిక పరిపుష్టి మెరుగుకు రెవెన్యూ యంత్రాంగం కృషి చేయాలని, ఆ దిశగా నిర్దేశించిన ఆస్తిపన్ను వసూళ్ల టార్గెట్ ను పూర్తి చేసేందుకు రెవెన్యూ అధికారులు ,ఇన్స్పెక్టర్లు, వార్డ్ అడ్మిన్ కార్యదర్శులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచించారు.

## పర్యాటకులకు తాగునీటి సదుపాయం




**విశాఖపట్నం, జూలై 30, మేజర్ న్యూస్:** వీఎంఆర్డీఏకు చెందిన ప్రముఖ పర్యాటక స్థలాలను సందర్శించే పర్యాటకులకు శుద్ధి చేయబడిన తాగు నీరు సదుపాయన్ని అందించేందుకు ప్రసిద్ధ ఫార్మాస్యూటికల్ కంపెనీ దివీస్ కంపెనీ సామాజిక బాధ్యత నిధులు సుమారు 30 లక్షల రూపాయల ఖర్చుతో టీయూ-142 యుద్ధ విమాన మ్యూజియం ల వద్ద శుద్ధి చేయబడిన తాగు నీరు సదుపాయాల యంత్రాలను విశాఖ తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, వీఎంర్డీఏ ఛైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ , మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్, కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ విశాఖకు వచ్చే సందర్శకులు ప్రముఖంగా సందర్శించే పర్యాటక స్థలాల్లో వీఎంఆర్డీఏ ద్వారా మౌలిక సదుపాయాలు కల్పనలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమీషనర్ రమేష్, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్ భవానీ శంకర్, కార్యనిర్వహక ఇంజినీర్లు రామరాజు దుర్గా ప్రసాద్ దివీస్ ప్రతినిధులు కోటేశ్వర రావు, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంవీపీ అన్నా క్యాంటీన్‌లో రాత్రి భోజనాలను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, జూలై 30, మేజర్ న్యూస్:** అన్నా క్యాంటీన్ల లో పరిశుభ్రమైన రుచికరరంతో కూడిన భోజనాన్ని ప్రజలకు అందించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం రాత్రి ఆయన జీవీఎంసీ జోన్ 3 పరిధిలోగల ఎంవిపి కాలనీ అన్న క్యాంటీన్లో రాత్రి భోజనాలను, సదుపాయాలను, పరిశుభ్రతను జోనల్ కమిషనర్ శివప్రసాద్ తో కలిసి పరిశీలించారు . ఈ పరిశీలనలో కమిషనర్ ముందుగా ఎంవిపి అన్నా క్యాంటీన్లో భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడుతూ భోజనం రుచిని పరిశుభ్రతను వేడిగా అందుతుందా లేదా అని అడుగగా విద్యార్థులు స్పందిస్తూ పరిశుభ్రమైన భోజనం అందుతుందని సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం క్యాంటీన్ లో భోజనం వడ్డిస్తున్న విధానాన్ని, భోజనం టోకెన్లను ఇస్తున్న పద్ధతిని పరిశీలించారు, క్యాంటీన్ అంతా కలియ తిరిగి పరిసరాలు పరిశుభ్రత, త్రాగునీరు, మరుగుదొడ్ల పరిశుభ్రతను పరిశీలించారు. నిర్వాహకులతో మాట్లాడుతూ రోజు తయారు చేస్తున్న ఆహార పదార్థాల వివరాల ను, ఎన్ని గంటలకి క్యాంటీన్ ప్రారంభిస్తున్నారు అని ఆరా తీస్తూ మన ఇంటిలో భోజనం వడ్డించే మాదిరిగా అన్నా క్యాంటీన్లో కూడా ఆహారం తీసుకుంటున్న వారికి సహనంతో రుచికరమైన ఆహారాన్ని అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం టిటిడి కూడలి వద్ద వీధిలైట్ల పనితీరును,సిసిఎంఎస్ బాక్సులను పరిశీలించారు . వీధిలైట్ల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం సమీపంలోనున్న చికెన్ షాప్ వద్ద మాంసాన్ని పరిశీలించి రోజుకు ఎంత మాంసం అమ్ముడు అవుతుంది? వాటి వ్యర్థాలను ఎలా తరలిస్తున్నారన్న వివరాలను ఆరా తీశారు. సమీపంలో ఉన్న వ్యాపారస్తులు వద్ద తప్పనిసరిగా డస్ట్ బిన్ లు ఉండాలని ,వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో పడవేయకుండా డస్ట్ బిన్ ల లో మాత్రమే వేయాలని కొనుగోలుదారులకు కూడా అవగాహన కల్పించాలని వారికి కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గంగాధర్, సహాయక వైద్యాధికారి బి.ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వీఎంఆర్డీఏ పార్క్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన చైర్మన్



**విశాఖపట్నం, జూలై 30, మేజర్ న్యూస్:** బుధవారం ఉదయనడక సమయంలో వీఏంఆర్డీఏ ఛైర్పర్సన్ ఎంవి ప్రణవ్ గోపాల్ మెట్రోపాలిటన్ కమీషనర్ విశ్వనాథన్‌లు క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సమయంలో వాకర్స్ మరియు సందర్శకులతో కలిసి గుర్తించిన కొన్ని నిర్వహణ పరమైన పనులను, మరమత్తులను 20 రోజుల్లో శతశాతం పూర్తి చేస్తామని ఇరువురు హామీ ఇచ్చారు. కొన్ని పనులను ఇప్పటికే 90 శాతం పూర్తి చేశామని అన్నిటిని పూర్తి చేసి మెరుగైన వసతులు కల్పిస్తామని చెప్పారు. వీఏంఆర్డీఏ పార్క్ గతంలోకంటే ఇప్పుడు నిర్వహణ విషయంలో చాలా మెరుగ్గా ఉంది అని వాకర్స్ కొనియాడారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో పర్యటనలో ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజినీర్ భవానీ శంకర్, డీ ఎఫ్ ఓ సుజాతా శివానీ కార్యనిర్వహక ఇంజినీర్లు రామరాజు దుర్గా ప్రసాద్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీ షోర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో ఇంటరాక్ట్ అయ్యారు.

## జీవీఎంసీ వాహనాలకు జిపిఎస్ వ్యవస్థను పటిష్ట పరచండి: కేతన్‌గార్గ్



**విశాఖపట్నం, జూలై 30, మేజర్ న్యూస్:** జీవీఎంసీ వాహనాలకు జిపిఎస్ వ్యవస్థను పటిష్ట పరిచాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లలో జీవీఎంసీ మెకానికల్ పర్యవేక్షక ఇంజనీరు జి గోవిందరావు, కార్యనిర్వాహక ఇంజనీరు ఎ. రత్నాకర్ రెడ్డి, మెకానికల్ అడ్వైజర్ ఎం. కె . సాయిబాబు, ఫాస్ట్ ఫార్వర్డ్ టెక్నికల్ టీం వి. సుధీర్, ఎంట్రో ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎం. సురేంద్రలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ సొంత వాహనాలు, అద్దె వాహనాలు వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత సమయంలో వాహనాలు విధుల్లో ఉండాలని, విధుల్లో ఉన్న వాహనాలు నిలిపివేయడం గాని, దారి మళ్లించడం గాని చేయరాదన్నారు. అధికారులకు కేటాయించిన వాహనాల వివరాలు డిజిటల్ విధంగా చూపించాలని, ఎలాంటి హెూదా కలిగిన అధికారులు వాహనాలను వినియోగిస్తున్నారో ట్రాక్ చేయాలని ఆదేశించారు. జీవీఎంసీ వాహనాలకు జిపిఎస్ వ్యవస్థను పటిష్ట పరచడం వలన వాహనాల పనితీరును గమనించవచ్చున్నారు. వాహన డ్రైవర్ల లాగ్ బుక్కు, మెయింటెనెన్స్ , మరమ్మత్తులు, మైలేజీ లను ఎప్పటికప్పుడు డిజిటల్ రూపంలో పొందుపరచాలని ఆదేశించారు. జిపిఎస్ సిస్టం తో ఎప్పటికప్పుడు పరిశీలించాలని తద్వారా ఇంధనం వినియోగం,ప్రయాణ మార్గాలను విశ్లేషించి నిబంధన ప్రకారం నిర్దేశించిన ఆయా మార్గంలో వెళు న్నారా లేదా అని పర్యవేక్షించాలన్నారు. పారిశుధ్యం నిర్వహించే వాహనాలకు ప్రత్యేకించి రూట్ మ్యాప్ ను రూపొందించి, వాహనాలు తిరిగే మార్గాలను సక్రమంగా వెళ్తున్నాయా లేదా వ్యక్తిగత ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారా అని పరిశీలించాలన్నారు. వాహనాలు మరమ్మత్తులు వెంట వెంటనే చేపట్టి వాటిని వినియోగంలోకి తీసుకొని రావాలని ఆదేశించారు. హెచ్ పి సి ఎల్ నుండి ఇంధనం వినియోగాన్ని డిజిటలైజ్ చేసి దానిపై పర్యవేక్షణ చేయాలన్నారు. వాహనాల జిపిఎస్ ట్రాకింగ్ సిస్టంలో సాంకేతిక లోపాలను పరిష్కరించడానికి ఎగ్జిక్యూటివ్ అథారిటీతో ఎప్పటికప్పుడు చర్చల ఆధారంగా వాహనాల జిపిఎస్ లోపాలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీరు గోవిందరావును కమిషనర్ ఆదేశించారు.

### విద్యా రంగానికి

# ప్రభుత్వం పెద్దపీట

### ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర



**బలిజిపేట, జూలై 30, మేజర్ న్యూస్:** విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని, విద్యార్థులకు కావలసిన అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కోట్లాది నిధులు విడుదల చేస్తున్నదని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర అన్నారు బలిజిపేటలో రూ.కోటి ఎనిమిది లక్షలతో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్మించిన టైపు- 4 కస్తూరిబా బాలికల వసతి గృహాన్ని ఆయన బుధవారం మధ్యాహ్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందే తప్ప అభివృద్ధి చేసేందుకు బాటలు వేయాలేదన్నారు. ఈ ప్రాంతంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థినులు ఇక్కడి వసతి గృహంలో విద్యను అభ్యసించేందుకుదీన్ని ప్రారంభించామని, అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. విద్యార్థినుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి తమ పిల్లలను ఈ వసతి గృహంలో చేర్పించేటట్టు చేసి ఉన్నత విద్యాభ్యాసానికి బాటలు వేయాలని కోరారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యారంగాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లి విద్యలో మన రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని, ఆయన ఆశయ సాధనకు అందరూ పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా అక్కడి వసతి గృహం చుట్టూ సిబ్బంది పెంపకం చేస్తున్న వివిధ రకాల మొక్కలను, పరిసరాలను, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా బలిజిపేట ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఎన్ టి ఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటనాయుడు, స్కూల్ సిబ్బంది, సర్వ శిక్ష అభియాన్ అధికారి, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పి కోనవలస చెక్‌పోసు వద్ద వాహనాల తనిఖీ



**పాచిపెంట, జూలై 30, మేజర్ న్యూస్:** మావోయిస్టు వారోత్సవాలు సందర్భంగా పాచిపెంట పోలీసులు వాహనాలను ముమ్మరంగా తనిఖీ నిర్వహిస్తున్నారు. బుధవారం నాడు పాచిపెంట మండలం పి కోనవలస చెక్ పోస్టు వద్ద ఆంధ్ర నుంచి ఒడిస్సా రాకపోకలు సాగిస్తున్న బస్సులు, కార్లు,లారీలు ద్విచక్ర వాహనాలను పాచిపెంట ఎస్సై వెంకట్ సురేష్ తన సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. ఈనెల 28వ తేది నుంచి వచ్చే నెల 3వ తేదీ వరకు మావోయిస్టు వారోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా భద్రతా దృష్ట్యా ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు పాచిపెంట పరిధిలో నాకాబంది, వాహనాల తనిఖీలు చేయడం జరుగుతుందని ఎస్సై వెంకట్ సురేష్ తెలిపారు. ప్రజా ప్రతినిధులు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆయన ఈ సందర్భంగా కోరారు.

బుధవారం నాడు పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపిన ఐదు మందిపై కేసు నమోదు చేసి సాలూరు కోర్టుకి తరలించామని ఎస్సై వెంకట సురేష్ తెలిపారు. జడ్జి ఒక్కొక్కరికి 10000 రూపాయలు చొప్పున జరిమానా విధించారని తెలిపారు. మరలా త్రాగి వాహనం నడిపి దొరికిన వారికి ఆరు నెలలు జైలు శిక్ష వేస్తామని ఆమె హెచ్చరించారు. అలాగే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.




## గిరిజన సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ఆదివాసీ దినోత్సవం జరిపిస్తాం



**సీతంపేట, జూలై 30, మేజర్ న్యూస్ :** ఆగస్టు 9వ తేదీన నిర్వహించబోయే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఒక ఉత్సవంలా నిర్వహిస్తామని ఐటిడిఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం అందుకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లపై పాలకొండ నియోజకవర్గం శాసనసభ్యులు, గిరిజన సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఇతర నాయకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ప్రతిబింబించేలా ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహిస్తామని అన్నారు. అదే విధంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజల కోసం రవాణా సౌకర్యం కల్పిస్తామని అన్నారు. ఉత్సవంలో ఐటీడీఏకు సంబంధించి వివిధ అభివృద్ధి పథకాల స్టాల్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. అదే విధంగా గిరిజన కళలు ప్రతిబింబించాలని అన్నారు. గిరిజనుల్లో అన్ని జాతులకు సంబంధించిన నృత్యాలకు ప్రాతినిధ్యం కల్పించాలని అన్నారు. శోభాయాత్రలో అధికారులు, గిరిజన నాయకులు సమన్వయంతో కొనసాగాలని సూచించారు. ఉత్సవానికి హాజరయ్యే ప్రజలకు తాగునీరు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పార్టీలకు అతీతంగా నిర్వహించాలని అన్నారు. ఈ ఉత్సవంలో అన్ని మండలాల నుంచి ప్రజల ప్రాతినిధ్యం ఉండేలా చూడాలన్నారు. గిరిజన సంస్కృతి ప్రతిబింబించాలని సూచించారు. ఉత్సవానికి హాజరయ్యే ప్రజలకు తాగునీరు భోజన సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ డిఎస్పి రాంబాబు, ఏపీవో జి. చిన్నబాబు, ఏవో సునీల్, డీడీ అన్నదొర, ఈఈ కుమార్, పీహెచ్ వో గణేష్, ఇతర అధికారులు, వివిధ గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వరి నారు చివర్లు తుంచి నాట్లు వేయాలి

### నానో యూరియా , డీఏపీ వాడకంతో అధిక దిగుబడులు: భారతి



**మక్కువ, జూలై 30, మేజర్ న్యూస్:** వరి నాట్లు వేసేటప్పుడు నారు చిగురు తుంచి నాటుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి చింతల భారతి రైతులకు సూచించారు. బుధవారం నాడు మండల పరిధిలో మక్కువ , దెబ్బగడ్డ గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు ముమ్మరంగా వరి నాట్లు వేస్తున్నారు. వరి నాట్లు వేసేటప్పుడు నారు చివర్లు తుంచి నాట్లు వేయాలని ఆమె రైతులకు చూసించారు. ఈ పద్ధతిలో నార్త్ వేయడం వల్ల కాండం తొలిచే పురుగు నివారించవచ్చునని తెలిపారు. వరిలో కాలిబాటలు తీసుకోవాలని రైతులకు తెలిపారు. నానో యూరియా , నానో డిఏపి వాడకం వల్ల వివరించారు. ఎరువులు ద్రవరూపంలో ఉండడం వల్ల పంటలకు త్వరగా అవసరమైన పోషకాలను అందించడం జరుగుతుందని వివరించారు. ఈ ఎరువులు వాడకం వల్ల పంటల పెరుగుదలతో, దిగుబడిని పెంచడానికి సహాయపడతాయని తెలిపారు. అంతేగాక సాధారణ ఎరువుల వాడకాన్ని తగ్గించడానికి దోహద పడతాయని వివరించారు. ఆ గ్రామాల వ్యవసాయ సహాయకులు ఎం హేమంత్ తో అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఎల్విన్ పేట చెక్‌పోస్టులో ముమ్మర తనిఖీలు



**గుమ్మలక్ష్మీపురం, జూలై 30, మేజర్ న్యూస్ :** మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా ఎల్విన్ పేట చెక్ పోస్ట్ వద్ద సీఐ బి.హరి ఆధ్వర్యంలో బుధవారం ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. మావోయిస్టుల వారోత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గాను పలు కూడళ్లలో ఎల్విన్ పేట పోలీసులు ముమ్మర తనిఖీలను నిర్వహిస్తున్నారు. ఒరిస్సా ప్రాంతం నుంచి వచ్చే వాహనాలను పరిశీలించి, లైసెన్సులు వాహనాలకు ఉండే పత్రాలను పరీక్షించి పలు సూచనలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శివ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు

## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### ఎస్ఐ రమేష్ నాయుడు




**గరుగుబిల్లి, జూలై 30, మేజర్ న్యూస్:** చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పి రమేష్ నాయుడు అన్నారు.మండల పరిధిలోని పెద్దూరు గ్రామములో బుధవారం సివిల్ రైట్స్ డే కార్య క్రమమును నిర్వహించారు.ఈసంద ర్భంగా జరిగిన సమావేశంలో ఎస్ ఐ రమేష్ నాయుడు మాట్లాడుతూ చట్టాలపై ప్రజలకు మరింత అవగా హన కలిగించేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే కార్య క్రమమును గ్రామ పంచాయతీల పరిధిలో నిర్వహించడం జరుగు తుందని పేర్కొన్నారు.పౌరుల హక్కులకు భంగం కలిగించ కూడ దని తెలిపారు.అదేవిధంగా ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండ డంతో పాటు సమస్యలపై స్పందించా లన్నారు.ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో గ్రామ స్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా జరగాలి

**సీతంపేట, జూలై 30, మేజర్ న్యూస్:** జిల్లా పంచాయతీ అధికారి కే. కొండలరావు సీతంపేట గ్రామపంచాయతీని బుధవారం సందర్శించారు. హౌస్ టాక్స్ ప్యూరిఫికేషన్ మరియు ఇంటింటికి చెత్త సేకరణ మరియు గ్రామపంచాయతీ పరిపాలనపై సమీక్షించారు. ముఖ్యంగా 2025 26 సంవత్సరాల సంబంధించి ఇంటి పన్నులు మదింపు ప్రక్రియపై తగు సూచనలు అందించడం జరిగింది. సదరు కార్యక్రమంలో గౌరవ డిప్యూటీ ఎంపీడీవో కే సత్యం మరియు డిపిఆర్సి సిబ్బంది పంచాయతీ కార్యదర్శి బి రామకృష్ణ పాల్గొన్నారు.



## సిపిఐ జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయండి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 30 (మేజర్ న్యూస్):** పాలకొండ లో ఆగస్టు 8,9 తేదీలలో జరుగు భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ )జిల్లా 2వ జిల్లా మహాసభలలో జిల్లా ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న పిలుపునిచ్చారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కుండంగి లింగరాజు అధ్యక్షతన జరిగిన పార్టీ సభ్యులు, సానుభూతి పరుల తో జరిగిన సమావేశంలో పిలుపునిచారు. ఈ సందర్భంగా గుమ్మలక్ష్మీపురం వారపు సంతలో జిల్లా మహాసభలు గూర్చి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ మాట్లాడుతూ... దేశాన్ని కార్పొరేట్ల, మతోన్మాదం నుండి కాపాడుకోవడానికి రైతు మెడకు ఉరితాడులా కేంద్ర నూతన చట్టాలు, కార్మిక హక్కులు హరించేలా నాలుగు లేబర్ కోడ్ లు అమలు చేయాలన్నారు. లౌకిక , ప్రజాస్వామ్య, రాజ్యాంగం ప్రమాదంలో పడేలా కేంద్ర పరిపాలన, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక ప్రజావ్యతిరేక విధానం వ్యతిరేకించండ0 కోసం కేంద్ర ప్రభుత్వ కార్పోరేట్ అనుకూల విధానాల వ్యతిరేకించండం కోసం రైతులు పండించే అన్ని పంటలకు మద్దతు ధరలు చట్టం చేయాలని,ఉపాధి పనులు 200రోజులు కల్పించాలి, 600రూపాయలు కూలి ఇవ్వాలని కోరారు. కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని,వ్యవసాయ మార్కెట్లను నిర్వీర్యం చేసే నేషనల్ ఫ్రేమ్ వర్క్ పాలసీ వెనక్కి తీసుకోవాలని, కో-ఆపరేటివ్ వ్యవస్థలను ధ్వంసం చేసే కేంద్ర ప్రభుత్వ నేషనల్ కో-ఆపరేటివ్ పాలసీని వెనక్కి తీసుకోవాలని అన్నారు. జిల్లా వెనుకబాటు పైన పాలకుల నిర్లక్ష్యం గూర్చి చర్చించి భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా సమితి సభ్యులు పువ్వల ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొత్స మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులకు విద్య అందని ద్రాక్షలా ఉండకూడదు: శంకర్రావు



**గుమ్మలక్ష్మీపురం, జూలై 30 (మేజర్ న్యూస్):** గిరిజన విద్యార్థులకు విద్య అందని ద్రాక్షలా ఉండకూడదని వైసిపి గిరిజన విభాగపు మండల అధ్యక్షులు, స్థానిక సర్పంచ్ బొత్తాడ గౌరీ శంకర్రావు అన్నారు. బుధవారం ఆయన గుమ్మలక్ష్మీపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పలు సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ముఖాముఖీ చర్చ నిర్వహించారు. విద్యార్థినుల సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం పాఠశాలలో 283 మంది విద్యార్థినులు చదువుతున్నారనీ,అయితే, వారికై కేవలం 15 మరుగుదొడ్లు మాత్రమే ఉండటంతో, మరిన్ని మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని విద్యార్థులు విజ్ఞప్తి చేశారు. అలాగే పాఠశాలలో ఫిజికల్ సైన్స్ టీచర్ పోస్టు గతం నుండి ఖాళీగా ఉందని విద్యార్థులు తెలియజేశారు. దీనిపై ప్రిన్సిపాల్ శ్రీరంజని ని ప్రశ్నించగా, ఆ పోస్టు మంజూరైందని తెలిపారు. అలాగే ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థినిలు ఒకే గదిలో ఉండటంతో చదువుకు అంతరాయం ఏర్పడుతోందని అన్నారు. విద్యకు పెద్దపీట వేస్తూ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో "నాడు-నేడు" పథకంలో మంజూరైన కొత్త భవనం ఇప్పటివరకు పూర్తి కాకపోవడంతో, మౌలిక సదుపాయాల కొరత విద్యార్థులపై ప్రభావం చూపుతున్నదన్నారు. హిస్టరీ గెస్ట్ లెక్చరర్ పోస్ట్ కూడా పూర్తిగా మంజూరు కాలేదనీ, పాఠశాలలో వంటశాల, ఆహార పదార్థాలు వడ్డించే ప్రాంతమంతా బాలేదని, వంటశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. పాఠశాల అవతల రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెత్త మొక్కలను గ్రామపంచాయతీ సహకారంతో తొలగించడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు మెరుగ్గా ఉండాలి అంటే, ప్రభుత్వమే బాధ్యతగా మౌలిక సదుపాయాలను సమృద్ధిగా కల్పించాలనీ, విద్యను అందని ద్రాక్షలా మారనీయకుండా, వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన



**సీతంపేట, జూలై 30, మేజర్ న్యూస్:** ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల, పెద్ద పొల్ల, నందు పాలకొండ అగ్నిమాపక అధికారి జామి సర్వేశ్వరరావు మరియు కేంద్ర సిబ్బంది అగ్నిమాపక అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. అగ్నిమాపక పరికరాలను ఉపయోగించే పద్ధతులు, అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదం సంభవించిన ఆ ప్రమాదాన్ని నిర్మూలించే పద్ధతులు అలానే చెరువులు, జలపాతాలు, నదులు, సముద్రాల దగ్గర ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పిడుగులు పడే సందర్భంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## టైపు-4 కస్తూరిబా బాలికల వసతి గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర





**సీతానగరం, జూలై 30, మేజర్ న్యూస్:** సీతానగరం మండలం గాదెలవలసలో టైపు-4 కస్తూరిబా బాలికల వసతి గృహాన్ని బుధవారం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర బుధవారం ప్రారంభించారు. వసతి గృహంలో పర్యటించి అక్కడ ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన గురించి ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యావసరుల మెరుగుదల కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్నారని విద్యావ్యవస్థలో దేశంలోనే ఏపీని నెంబర్ వన్ గా నిలపాలన్నది మంత్రి లక్ష్యం అని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించి అటు కుటుంబానికి ఇటు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థినులకు ఉద్బోధించారు. నియోజకవర్గంలో విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్టు ఎమ్మెల్యే ప్రకటించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, వాటిని పరిరక్షించాలని సిబ్బందికి సూచించారు. కోటి 92 లక్షలతో కేజీబీవీ బాలికల వసతి గృహాన్ని కూటమి ప్రభుత్వం అత్యంత వేగవంతంగా నిర్మించి బాలికలకు అందుబాటులోకి తీసుకువచ్చిందని వెల్లడించారు. గత ప్రభుత్వం ఈ వసతి గృహాన్ని నిర్లక్ష్యం చేయడంతో విద్యార్థిలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. అనంతరం విద్యార్థిలుకు మెలుకువలతో కూడిన విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయులను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఇదే ఒరవడని కొనసాగించి గాదెలవలస కేజీబీవీ వసతి గృహానికి రాష్ట్రస్థాయిలో మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కే శంకర్రావుసర్వశిక్ష అభియాన్అధికారి, టి శ్రీనివాస రావు, గ్రామ సర్పంచ్ పొన్నాడ సావిత్రి తిరుపతమ్మ తిరుపతిరావు టిడిపి మండల నాయకులు పి సత్యనారాయణ ఆర్ వేణుగోపాల్ నాయుడు భోగి శంకరరావు పెద్దబ్బాయి పి నాగభూషణ్ కె అరవింద్ కుమార్ సర్పంచులు తింటూ రామారావు గుణుపూర్ అన్నమ నాయుడు బలగా శ్రీనివాసరావు గ్రామ స్థాయి నాయకులు బి.సత్యనారాయణ వై ప్రసాద్ రావు వై త్రినాధరావుజనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీలకు అవసరమైన రికార్డులు అందజేయాలి

### సాంకేతిక, క్షేత్రసహాయకులకు దిశ నిర్దేశం చేసిన ఏపిఓ గౌరినాథ్



**గరుగుబిల్లి, జూలై 30, మేజర్ న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి గ్రామపంచాయతీల్లో గత ఏడాది ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి ఈఏడాది మార్చి 31వ తేదీ వరకు జరిగిన పనులకు సామాజిక తనిఖీలను నిర్వహించడం జరుగుతుందని మండల ఉపాధి హామీ పథకం ఏపీఓ మండల గౌరీ నాథ్ వెల్లడించారు. మండల ఉపాధి హామీ పథకం కార్యాలయంలో బుధవారం స్థాని విలేకరులతో మాట్లాడారు. ఈసందర్భంగా ఏపీవో గౌరీనాథ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో 20 కోట్ల 7 లక్షల 46వేల 472 రూపాయలతో చేపట్టిన ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన సామాజిక తనిఖీలకు సంబంధించి సాంకేతికసహాయకులు, క్షేత్ర సహా యకులు సామాజిక తనిఖీ బృందం సభ్యులకు రికార్డులను అందజేయా లని పేర్కొన్నారు. చెరువుల అభి వృద్ధి పనులుతో పాటు పలు అభివృద్ధి పనులను ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టడం జరిగిందన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో మెరుగైన దిగుబడి




**భోగాపురం, జూలై 30, మేజర్ న్యూస్:** ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా మెరుగైన దిగుబడి లభిస్తుందని మండల వ్యవసాయ అధికారిని కే హైమావతి తెలిపారు. పోలిపల్లి గ్రామంలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమానికి ఆమె హాజరై రైతులకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు. భోగాపురం మండలంలో 500 ఎకరాల వరకు వరి ఎదవేయడం జరిగిందని, పంట దిగుబడికి వ్యవసాయ శాఖ సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. నవధాన్యాలు, విత్తనాలు వేసిన 40 రోజుల తర్వాత మొక్కలు దున్నటం వలన వరి పంటకు అవసరమైన పోషకాలు అందుతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకట్రావు, పి. హైందవి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుధీర్, రామలక్ష్మణ తదితరులు పాల్గొన్నారు

## పలు గ్రామాలలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం



**లక్కవరపుకోట, జూలై 30, మేజర్ న్యూస్** వైసీపీ పార్టీ అధినేత వై ఎస్ జగన్ ఆదేశానుసారం బాబు స్యూరిటీ మోసం గ్యారంటీకార్యక్రమం లో భాగంగా బుధవారం మండలం లోని వీరభద్ర పేట కొట్యాడ, గ్రామాలలో ఎంపీపీ శ్రీ గేదెల శ్రీనివాసరావు పాల్గొని కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తూ గడపగడపకి తిరిగి జగన్ పాలనలో ఏ విధంగా ప్రజలకు మంచి చేశారు బాబు పాలనలో ఏ విధంగా వంచన చేస్తున్నారో వివరించి చెప్పారు వై ఎస్ జగన్ ఇచ్చిన మాట నిలబెట్టు కున్నారని కానీ టీడీపీ కూట మి ప్రభుత్వం మాట తప్పి డ్రామాలు ఆడుతూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తుందని ఇది ప్రజలు గమంచాలి అని ఎంపీపీ అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బొకం అప్పారరావు ఎడ్ల కిషోర్ కుమార్ గారు , సర్పంచ్ కొట్యాడ దేవి మహేష్ , వైస్ సర్పంచ్ సతీష్ గారు,కొట్యాడ దేముడు , వీరభద్ర పేట ఎంపీటీసీ నాయుడు , ఎంపీటీసీ బొడ్డు గణపతి ,ఆదిరెడ్డి అర్జున్ కొట్యాడ శ్రీనివాసరావు, తూర్పాటి అప్పలరాజు ,గేదెల సూర్యనారాయణ , ఆవాల సత్యనారాయణ , కరెడ్ల దేవుడు కార్యకర్తలు వాలంటీర్లు తదితరులు పాల్గున్నారు.

## డ్రోన్ల ద్వారా పురుగు మందులు పిచికారీపై రైతులకు అవగాహన

### సాలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ సూర్యనారాయణ



**పాచిపెంట, జూలై 30, మేజర్ న్యూస్:** దేశానికి వెన్నెముక రైతన్న ఆ రైతన్న కోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రకరకాల సంక్షేమ పథకాలు యాంత్రీకరణ పద్ధతులు ప్రవేశపెట్టి వ్యవసాయ రంగంలో సమూల మార్పులు తీసుకొచ్చారని సాలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖీ సూర్యనారాయణ అన్నారు.బుధవారం మండలం కొత్తవలస గ్రామం రైతు భరోసా కేంద్రంలో రైతులతో సమావేశమయ్యారు. పై కార్యక్రమం వ్యవసాయ శాఖ అధికారి కే తిరుపతిరావు అధ్యక్షత వహించారు. సమావేశానికి హాజరైన రైతులకు అధికారులకు వ్యవసాయ శాఖలో కొంతమంది నవధాన్యలుతో తయారు చేసిన పిండి వంటలు పంచిపెట్టారు. ఇటువంటి పదార్థాలు తినడం వలన ఆ ప్రజలు ఆరోగ్యం అంతగా ఉంటారని, అందరూ నవధాన్యాలు సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ అధికారి తిరుపతిరావు కోరారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖీ సూర్యనారాయణ మాట్లాడుతూ రైతన్న కోసం ప్రత్యేక పథకాలు ప్రవేశపెడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్కువ మదపుతో ఎక్కువ లాభం రావాలనే సదుద్దేశంతో కూలీలు శ్రమ తగ్గించడానికి డ్రోన్లు సహాయం తీసుకుని రైతులు పంటలు పండించవచ్చని తెలియజేశారు. సుమారు పది లక్షల రూపాయల విలువ చేసిన డ్రోన్ మాతమూరు గ్రామ రైతుకు ఐదు లక్షలరూపాయలు కు సబ్సిడీ తో మంజూరు చేశారు. బుధవారం నాడు ఆ రైతు తన పొలంలో అధికారులు సమక్షంలో పత్తి పంటకు పురుగులు మందు స్ప్రే చేశారు. ఒకసారి డ్రోను 10 లీటర్లు మందును స్ప్రే చేస్తుందని ఏడు నిమిషాల్లో ఎకరా పూర్తి చేస్తుందని ఆయన తెలిపారు. రైతులు రసాయనికి ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులపై దృష్టి సారించాలని కోరారు. జిల్లాలో ఎరువులు కొరత లేదని వెల్లడించారు. ఈ డ్రోన్లు వ్యవసాయము ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాలూరు వ్యవసాయ శాఖ ఏడి సత్యవతి మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని విత్తనాలు ఎరువులు పురుగులు మందులు యంత్రాలు అందిస్తున్నామని తెలిపారు. రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉంటున్నామని తెలిపారు. అన్ని పంటలుకు అనుకూలంగా డ్రోన్లు తయారు చేయడం జరిగిందని తెలిపారు. నానో ఎరువులు వాడకంపై రైతులు దృష్టి పెట్టాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారి తిరుపతిరావు మాట్లాడుతూ పండించిన పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరారు. పండించిన పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. రాగులు కొర్రలు తదితర చిరుధాన్యాలు పై రైతులు దృష్టి సారించి సాగు విస్తీర్ణం పెంచాలని కోరారు. పై కార్యక్రమాన్ని పెద్ద గెడ్డ రిజర్వాయర్ నీటి సంఘం డైరెక్టర్ మతల బలరాం,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,పాంచాలి సర్పంచ్ యుగంధర్ విజయవంతంగా నడిపించారు.పాచిపెంట ఎంపీటీసీ ఉమామహేశ్వరరావు,పార్టీ ఉపాధ్యక్షులు పోలినాయుడు, యూత్ అధ్యక్షులు చల్లా కనక బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి నర్సింగరావు, మోసూరు త్రీ మాన్ కమిటీ చైర్మన్ సింహాచలం, రైతు ఎం తులసిరావు,మాదిరెడ్డి మజ్జరావు, పలువురు అధికార సిబ్బంది, రాజకీయ నాయకులు రైతులు హాజరయ్యారు.

## నేటితో ముగియనున్న ఇంటర్ ప్రవేశాలు

**కురుపాం, జూలై 30, మేజర్ న్యూస్:** కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశాలు నేటితో ముగియనున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ ఎం. కుమారస్వామి ఒక ప్రకటన తెలిపారు. కళాశాల లో ప్రస్తుతం ఎంపీసీ, బీపీసీ , సీఈసీ ,ఎచ్. ఈ సి జనరల్ కోర్సులు ఓ ఏ , ఎం & ఏ టి , సి ఈ టి వృత్తి విద్యా కోర్సులు ఉన్నాయన్నారు అన్ని సబ్జెక్టు లకు కొలిపికేషన్ కలిగిన అధ్యాపకులు ఉన్నారని తెలిపారు ,కళాశాల లో అన్ని సదుపాయలు ఉన్నాయని ఇంకా ప్రవేశం పొందే వారు త్వరపడి కళాశాల ప్రిన్సిపాల్ గారిని కలవాలని కోరారు, అన్ని సబ్జెక్టు లకు తెలుగు, ఆంగ్ల మాధ్య మాలు ఉన్నాయన్నారు

## ఆగస్టు 8,9 తేదీలలో జరిగే సిపిఐ జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలి

### పార్టీ సీనియర్ నాయకులు నెల్లి సూర్యనారాయణ




**పాలకొండ, జూలై 30,మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నిరంతరము కష్ట జీవుల తరఫున భూమి కోసం, భుక్తి కోసం దేశ విముక్తి కోసం బ్రిటిష్ కాలం నుంచి పనిచేసిన అనుభవం ఉన్న అన్ని వర్గాల సమస్యల పైన పనిచేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని సీపీఐ సీనియర్ నాయుకులు నెల్లి సూర్యనారాయణ గుర్తు చేశారు.బుధవారం స్థానిక ఎలైట్ జూనియర్ కళాశాల ఆవరణలో సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆనాడు పాలకొండ ప్రాంతంలో గిరిజన పేదలకు భూ పంపిణీ చేయాలని జంపర్ కోట,అమ్మ చెరువు గూడలు, బొమ్మిక తదితర ప్రాంతాలలో ఆనాటి ఫారెస్ట్ అధికారులను ఎదిరించి భూ పోరాటాలు జరిపి పేదలకు సుమారు 1400 ఎకరాలు భూమిని అప్పచెప్పమని,అంతేకాకుండా సమాజంలో అతి హీనంగా చూడబడిన పేదలను ఊడదీసి పాలకొండ పట్నంలో గల బుట్టు మఠం ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇప్పించి వాళ్ళ నివాస,ఆవాస ప్రాంతాలుగా గుర్తింప చేయించమని ఆ చరిత్ర ఈ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి మాత్రమే ఉందని సూర్యనారాయణ గుర్తు చేశారు.ఇలాంటి పోరాటాలు చేయడం ద్వారా పేద ప్రజలుకు ఎర్రజెండాకు ఉన్న సంబంధాన్ని ప్రజలు మర్చిపోలేరని తెలిపారు.అలాంటి ఉద్యమాలు ద్వారానే అశేష ప్రజల పక్షాన కమ్యూనిస్టు పార్టీలు పనిచేస్తున్నాయి. కనుకనే ఆనాటి పోరాడి సాధించుకున్న హక్కులను మ్,చట్టాలను నేడు పాలకులు తిరగ దోడుతున్న నేపథ్యంలో అన్ని వర్గాలను కూడేసి ఉద్యమించాలని పిలిపించారు. ప్రముఖ న్యాయవాది పార్టీ జిల్లా సభ్యులు ఉత్తరావల్లి మురళి మోహన రావు మాట్లాడుతూ నిరంతరము ప్రజల కోసం కష్టపడుతూ పనిచేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్వతీపురం మన్యం జిల్లా ద్వితీయ మహాసభలు ఆగస్టు 8,9వ తేదీల్లో పాలకొండ పట్నంలో జరగబోతున్న నేపథ్యంలో ఇది ఎంతో వ్యయ,ప్రయాసలతో కూడుకున్న పని కనుక పెద్ద మనసుతో పట్నంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు ఆర్థిక సహాయ సహకారాలు అందించి మహాసభలు జయప్రదం చేయాలని పట్న ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుడితి అప్పలనాయుడు సమక్షంలో ఈ మండల మహాసభ నూతన సమితిని పార్టీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల కార్యదర్శిగా ద్వారపూడి అప్పలనాయుడు,సహాయ కార్యదర్శిగా బెహరా బంగారుతో కలిపి ఐదు మందితో మండల సమితిని ఎన్నుకోవడం జరిగింది. పాలకొండ మండలంలో వ్యవసాయానికి ఎంతో కీలకమైన తోటపల్లి కాలువ ఆధునీకరణ మరియు జంపర్ కోట పెండింగ్ ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని,అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని. పాలకొండ పట్నంలో పేదలకు రెండు సెంట్లు మరియు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న ప్రభుత్వ హామీల అమలు చేయాలని కోరుతూ ఉద్యమానికి సిద్ధం చేయాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ మహాసభలో బుడితి భారతి, ఎల్లుమహంతి స్వామి శేఖర్, శ్రీనివాసరావు,ఆదినారాయణ విశ్వేశ్వరరావు,పోలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు చర్యగా వాహన తనిఖీలు: ఎస్ఐ అమ్మన్నరావు



**సీతంపేట, జూలై 30, మేజర్ న్యూస్:** జులై 28 నుండి ఆగస్టు 3వరకు మావోయిస్టులు వారోత్సవాలు సందర్భంగా ముందస్తుచర్యల్లో భాగంగా స్థానిక ఎస్ఐ అమ్మన్న రావు ఆధ్వర్యంలో ఎన్ టి ఆర్ అడ్వంచర్ పార్కు వద్ద వాహనాలు తనికీ చేపట్టారు. ఎస్ ఐ తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రోన్ ద్వారా యాంటీ లార్వా ఆపరేషన్ పరిశీలించిన ఐటీడీఏ పీవో అశుతోష్ శ్రీ వాస్తవ



**పాచిపెంట, జూలై 30, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతాల్లో దోమలు వ్యాప్తి చెందకుండా డ్రోన్ ద్వారా యాంటీ లార్వా ఆపరేషన్ చేపట్టాలని ఐటీడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ అధికారులను ఆదేశించారు. పైలట్ ప్రాజెక్ట్ గా పాచిపెంట మండలం కొత్తవలసలో డ్రోన్ ద్వారా చేపట్టిన యాంటీ లార్వా ఆపరేషన్ కార్యక్రమాన్ని పీఓ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు వ్యాప్తితో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటివి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ ను గిరిజన ప్రాంతమంతా విస్తరించాలని అన్నారు. తదుపరి సాలూరు మండలం పోతన్నవలసలోని వసతి గృహాన్ని సందర్శించి, అక్కడ చేపట్టిన మలేరియా నివారణ స్ప్రే కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం తోనాం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు జారీచేశారు. ఈ పర్యటన లో డీఎంహెచ్ఓ డా. ఎస్.భాస్కరరావు,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్లో పంటలపై రైతులు యాజమాన్యం పద్ధతులు అవలంబించాలి



**రామభద్రపురం, జూలై 30: మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఖరీఫ్ పంటలలో చేపట్టివలిసిన మేలైన యాజమాన్య పద్ధతులుపై గొల్లల పేట , నాయుడు వలస రైతు సేవా కేంద్రం పరిధిలో గల రైతులకు శిక్షిణా కార్యక్రమం ఖరీఫ్ పీఎం ఆర్కే వి వై 2025- పథకంలో నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా వచ్చిన ఎం.మధుసూదన రావు,సహాయ వ్యవసాయ సంచాలకులు (నియమిత) బొబ్బిలి వారు మాట్లాడుతూ ఎరువు లభ్యత, నానో యూరియా నానో డి ఏ పి ఉపయోగాలు, అన్నదాత సుఖీభవ పథకం గురించి, పంటల భీమా, ఈపంట గురించి వివరించారు. . పి. నిర్మలవ్యవసాయ అధికారి జిల్లా వనరుల కేంద్రం విజయనగరం వారు నారుమడి యాజమాన్యం, వరి పంటలో సమగ్ర సస్యరక్షణ గురించి వివరించారు.నారుమడి యాజమాన్యంలో భాగంగా, కార్బో ఫ్రాన్ 3జిగులుకులు (1.6 కేజీ 5 సెంట్లు నారుమడికి)నారు తీసే వారం రోజులు ముందుగా వేసుకోవాలని సూచించారు. ,మండల వ్యవసాయ అధికారి అమరశివ మాట్లాడుతు పచ్చి రొట్ట ఎరువులు ఆవశ్యకత, నవధాన్యాలు భూమికి చేసే మేలుని గురించి వివరించారు. పంటల బీమా కింద వరి పంట ఎకరానికి %=ం%.200/- ఆగస్టు .15 .2025 లోపు సిఎస్సి ద్వారా పే చేయాలని రైతులకు తెలియజేశారు తెలియజేసారు. వ్యవసాయ అధికారికే. గోవిందమ్మ జిల్లా వనరుల కేంద్రం వారు మాట్లాడుతూ బెట్ట పరిస్థితి లో నారుమడి యాజమాన్యం లోభాగంగా 5 గ్రాములు 19-19-19 ం 3 గ్రాములు ఏ గ్రోమ్యాన్ లీటరు నీటిలో కలిపి పిచికారి చేయడం వల్ల నారమడిని బెట్ట పరిస్థితి నుండి 10 రోజుల వరకు కాపాడుకోవచ్చు అన్నారు. జీవన ఎరువులు వేయడం వల్ల 10 శాతంరసాయన ఎరువులు వాడకం తగ్గించవచ్చు నని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంనకు జి. శరత్, పి వెంకట రమణ, పి. రాము,గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# సాగులో సాయంకు డ్వాక్రా మహిళల చేతికి డ్రోన్ లు






- డ్వాక్రా మహిళలకు సబ్సిడీపై డ్రోన్ లు అందజేత
- మన్యం జిల్లా డి ఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి
- చదువుకున్న మహిళలకు ప్రాధాన్యం
- పొలాల్లో పురుగు మందులు పిచికారీకి వినియోగం
- "నమో డ్రోన్ దీదీ"పథకంలో రాయితీపై డ్రోన్ లు

**గరుగుబిల్లి, జూలై 30, మేజర్ న్యూస్:** అన్నదాతలకు సాగులో సాయ పడేందుకు డ్వాక్రా మహిళల కు డ్రోన్ లు రాయితీపై అందజేసేందు కు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయిం చాయి.ఈనేపథ్యంలో కేంద్ర ప్రభు త్వం అమల్లోకి తీసుకువచ్చిన "నమో డ్రోన్ దీదీ" పథకంలో భాగంగా డ్వాక్రా మహిళలను వ్యవసాయ రంగంలో భాగస్వామ్యము చేసి వారికి జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది.మొదటి విడతలో జిల్లాలోని ఆయా మండ లాలకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గ దర్శకాలకు అనుగుణంగా డ్వాక్రా గ్రూపులలోని విద్యావంతుల్ని ఎంపిక చేయనున్నారు.వ్యవసాయంలో వ్యయ%శీ%ను తగ్గించడం,వేతనదారు ల సమస్యలను అధిగమించడం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంకు అనుగుణంగా అన్ని రంగాల్లో మహి ళలకు ప్రాధాన్యత కల్పించాలన్న లక్ష్యంతో డ్వాక్రా మహిళలకు ఈ బాధ్యతను అప్పగిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధి కారులు (డి ఆర్ డి ఏ)విద్యావంతు లైన డ్వాక్రా మహిళలను ఎంపిక ఎంపిక చేసిన తదుపరి డ్రోన్ విని యోగంపై వ్యవసాయశాఖ ఆధ్వర్యం లో శిక్షణ ఇవ్వనున్నారు.అయితే వ్యవసాయ పనుల్లో రైతులకు సాయంగా నిలిచి డ్రోన్ల సాయంతో పురుగు మందులు ద్రవ ఎరువులు పిచికారి చేయనున్నారు.ఇటీవల వ్యవసాయ రంగంలో వ్యయంను తగ్గించేందుకు డ్రోన్లను తయారు చేశారు. అయితే కేంద్ర ప్రభుత్వం "నమో డ్రోన్ దీదీ" పథకము ద్వారా డ్రోన్లను ఆయా రాష్ట్రాలకు అందజేసి వ్యవసాయ రంగంలో వ్యయమును తగ్గించాలని భావించింది.దీనికి సంబంధించిన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసింది. ఈమేరకు రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం మహిళలను వ్యవసాయ రంగానికి తీసుకువచ్చి వారికి మెరుగైన జీవనోపాధి నిమిత్తం అవకాశాలు కల్పించాలని భావించింది.దీంతో ఈబాధ్యతల్ని డ్వాక్రా మహిళలకు అప్పగిస్తే సమర్థ వంతంగా నిర్వ హిస్తారని కూటమి ప్రభుత్వం నిర్ణయానికి రావడం జరిగింది.డ్వాక్రా మహిళలలో ఎక్కువ శాతం వ్యవసాయ రంగానికి సంబంధించిన కుటుంబాలు వారే. డ్వాక్రా మహిళల కు ఈబాధ్యతలను అప్పగిస్తే సమర్థవంతంగా చేపట్టి మంచి ఫలితాలు తీసుకు వస్తారన్నది ప్రభుత్వం ఆలోచన.దీంతో ఎంపిక చేసే బాధ్యతను జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డి ఆర్ డి ఏ) అధికారులకు అప్పగించారు.సాగు సమయంలో శిక్షణ పొందిన వారు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆయా మండలాల పరిధిలో ని గ్రామాల్లో అవసరమైన రైతుల భూముల్లో డ్రోన్ల సాయంతో పురుగు మందులను పిచికారి పనులు చేపట్టనున్నారు.ఇందుకు గాను నామ మాత్రపు చార్జీలు తీసుకో నున్నారు."నమో డ్రోన్ దీదీ"పథకంలో భాగంగా డ్రోన్ లు 80 శాతం రాయితీ పై అందజేయ నున్నారు.డ్రోన్ ధర పది లక్ష రూపాయలు కాగా ఇందులో ఎనిమిది లక్ష రూపాయలు రాయితీ గా అందజేయనున్నారు.మిగతా రెండు లక్షరూపాయలు బ్యాంక్ లింకేజీ లేదా స్త్రీనిధి నుండి వివోఏల ద్వారా రుణాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.వ్యవ సాయ%శీ%లో డ్రోన్ ల వినియోగంతో రైతులకు ఆదాయం పెరగడం తోపాటు ఆరోగ్యపరంగా కూడా మేలు చేకూరనుంది.డ్రోన్ లను వినియోగిస్తే నేరుగా పురుగు మందుల్ని పిచికారి చేయాల్సిన అవసరం ఉండదు.అంతే కాకుండా మాన్యువల్ గా పిచికారి చేస్తే మందుల వినియోగం ఎక్కువగా ఉంటుంది.డ్రోన్ ల వినియోగంతో నిర్దిష్టంగా తెగుళ్ళు ఆశించిన ప్రాంతంలోనే మందుల్ని పిచికారి చేయవచ్చు. పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలో ప్రస్తుతం 8 డ్రోన్ లు మంజూరు నిమిత్తం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిం దని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ(డిఆర్ డి ఏ) ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి వెల్లడించారు. మిగిలిన మండలాలకు సంబంధించి వెలుగు ఏపిఎంల నుంచి ప్రతిపాద నలను తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని మండలాలకు డ్రోన్ లు మంజూరు అయ్యేలా తగు చర్యలు చేపట్టనున్నామని ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధారాణి పేర్కొన్నారు.

## మానవ అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం



**బొబ్బిలి, జూలై 30, మేజర్ న్యూస్:** బొబ్బిలి గ్రామాలలో మానవ అక్రమ రవాణా సమస్యపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి హేమా శ్రవంతి జానకీ రాం తెలిపారు.ఈ మేరకు బొబ్బిలి కోర్టు ప్రాంగణంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు మానవ అక్రమ రవాణా యొక్క వివిధ రూపాలు, వాటి పరిణామాలు మరియు అటువంటి నేరాలను నివారించడానికి తీసుకోవలసిన చర్యల గురించి తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం మానవ అక్రమ రవాణా గురించి ప్రజలకు అవగాహన కల్పించడం. అక్రమ రవాణాకు గురైన వ్యక్తులను గుర్తించడం మరియు సహాయం అందించడం. అక్రమ రవాణా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అక్రమ రవాణాకు గురైన బాధితులకు సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమస్యను పరిష్కరించడానికి వివిధ ప్రభుత్వ మరియు ఎన్జీఓ లతో కలిసి పనిచేయడం మంచిదని చెప్పారు. ఈ కార్యక్రమంలో మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాడటానికి సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. ఆనందరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## సంతృప్తికర సేవలు వినియోదారులకు అందజేయాలి



**చీపురుపల్లి జులై 30 మేజర్ న్యూస్:** పలు రకాల రిజిస్ట్రేషన్ల కోసం కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్క వినియోగదారునికి సంతృప్తికరమైన సేవలను అందజేయాలని జిల్లా రిజిస్టర్ టి ఉపేంద్ర సిబ్బందికి సూచించారు. స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డులను పరిశీలించి అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరితో సిబ్బంది స్నేహభావంతో మెలగాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పని చేయాలన్నారు. ఏ ఒక్కరి పై ఫిర్యాదులు లేకుండా అంకితభావంతో పనిచేయాలన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం ద్వారా అవసరమైన సేవలను పూర్తిస్థాయిలో కక్షిదారులకు అందజేయాలన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చిన పలువురు రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. తనిఖీల అనంతరం చీపురుపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయం నుండి ప్రజలకు అవసరమైన సేవలు పరిపూర్ణంగాఅందజేస్తున్నారని ఆయన వివరించారు . ఆయనతో పాటు చీపురుపల్లి సబ్ రిజిస్టర్ టి వి వి ఎస్ కె లక్ష్మణరావు, సీనియర్ సహాయకులు బంగార్రాజు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**గరుగుబిల్లి, జూలై 30, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా ట్రాన్స్ కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖకు సంబంధించిన అభివృద్ధి పనులు చేపట్టనున్న నేపథ్యంలో గురువారం గరుగుబిల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యా హ్నం 12 గంటల వరకు ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నారు.ప్రస్తుతం గరుగుబిల్లి విద్యుత్ సబ్ స్టేషన్ కు పార్వతీ పురం ప్రధాన విద్యుత్ సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా జరుగు తోంది. విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మెయింటినెన్స్ పనులను చేపట్టడం అదే విధంగా గాలులతో పాటు ఇతర సాంకేతిక సమస్యలు ఏర్పడిన సమయంలో పార్వతీపురం నుంచి గరుగుబిల్లి మండల కేంద్రంలో ఉన్న సబ్ స్టేషన్ లో విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది.ఈమేరకు బూర్జి విద్యుత్ సబ్ స్టేషన్ నుండి గరుగుబిల్లి విద్యుత్తు సబ్ స్టేషన్ కు విద్యుత్ సరఫరా నిమిత్తం అవస రమైన పనులు చేపట్టనున్న దృష్ట్యా విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయడం జరుగుతుందని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనువాసనాయుడు తెలిపారు. ఉదయం 8గంటల నుండి మధ్యా హ్నం 12 గంటల వరకు గరుగుబిల్లి తోపాటు గొట్టివలస, గొల్లవానివలస, రావుపల్లి కొత్తూరు, తులసిరామినా యుడువలస, గొట్టివలస ,మరు పెంట, దలాయివలస, బురద వెంకటాపురం, పెద్దూరు, కొత్తపల్లి తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయడం జరుగుతుందని తెలిపారు.అదే విధంగా నాగూరు విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో నిర్వహణ పనులు కారణంగా పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయడం జరుగుతుందని ఏ ఈ బడే శ్రీనువాసనాయుడు పేర్కొన్నారు. నిర్వహణ పనులు కారణంగా విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయనున్న నేపథ్యంలో వినియోగ దారులు ఈవిషయంను గమనిం చాలని మండల విద్యుత్ శాఖ అసి స్టెంట్ ఇంజనీర్ శ్రీనువాసనాయుడు తెలిపారు.

## ఎచ్‌పీసీఎల్ భూసేకరణ ఆపాలి

### ప్రజాభిప్రాయ సేకరణ సమావేశంలో రైతుల డిమాండ్



**లక్కవరపుకోట, జూలై 30, మేజర్ న్యూస్:** మండలం లోని శ్రీరాంపురం కొట్యాడ కూర్మవరం గ్రామాల మీదుగా వేస్తున్న విశాఖ రాయ్ పూర్ భూగర్భ పైప్ లైన్ పనులు ఆపాలని బుధవారం ఎల్ కోట ఎంపీడీఓ సమావేశ మందిరం లో భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ ఎస్ సుధాసాగర్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం లో 22 మంది రైతులు తేల్చి చెప్పారు ఇప్పటికే హై వే నిర్మాణం కోసం భూములు కోల్పోయామని ఇప్పుడు పైప్ లైన్ పేరు తో భూములు మధ్య గుండా మళ్ళీ పైపు లైన్ వేస్తున్నారని ఇలా మా కున్న భూములు మాకు లేకుండా చిన్నా సన్నకారు రైతులను ఇబ్బంది పెట్టడం ఎంత వరకు న్యాయం అని రైతులు అధికారులను ప్రశ్నించారు ప్రభుత్వం చేసే పనులకు భూములు లగేసు కొని అరకొర నష్ట పరిహారం చెల్లెస్తూ ఉంటే మేము భవిష్యత్తు లో ఎలా బ్రతకాలి అని ఆవేదన వ్యక్తం చేసారు పైప్ లైన్ కోసం తవ్వే గోతులు పూడ్చెందుకు అయ్యే ఖర్చు ప్రభుత్వం భరించాలి అని నష్ట పరిహారం మార్కెట్ రేటు కంటే రేజిస్టర్ వాల్యూ కంటే 8 రేట్లు అధికంగా రేటు నిర్ణయించి అందులో 50% నష్టపరిహారం గా లెక్క గట్టి చెల్లించాలి అని ఈ పైప్ లైన్ గ్రీన్ ఫీల్డ్ హై వే కోసం సేకరించిన భూమి లో వేస్తే రైతుల భూములకి ఇబ్బంది ఉండదు అని ఆలా కాదని రైతులకు చెందిన భూములు గుండా పైప్ లైన్ వేస్తే ఇళ్లు పండ్ల తోటలు షెడ్లు ఇలా అన్ని పనికి రాకుండా పోతాయి కనుక వేతన్నీటిని పరిగణలోకి తీసుకోవాలి అని అలాగే రైతులు పంట పొలాల్లో పనులు చేసుకునే సమయము లో పైప్ లైన్ కి ఏదైనా జరిగితే రైతులను బాద్యుల్ని చేయకూడదు అని పైపు లైన్ కోసం తవ్వేసిన గట్లను అలాగే భూమి ని తిరిగి చదును చేసుకునేందుకు సెంటుకి 3 వేలు ఇవ్వాలి ఇలా పలు అభ్యన్తరాలను అభ్యర్థనలను రైతులు డిప్యూటీ కలెక్టర్ ముందు ఉంచారు రైతులు తమ ద్రుష్టి కి తెచ్చిన అన్ని విషయాలను ఉన్నత అధికారుల ద్రుష్టి కి తీసుకొని వెళతాను అని డిప్యూటీ కలెక్టర్ తెలిపారు ఈ సమావేశం లో ఎచ్ పీ సి ఎల్ డిప్యూటీ మేనేజర్ ఎం లక్ష్మణ్ మండల తహసీల్దార్ శ్రీనివాస్ ఇతర అధికారులు సి ఐ టి యూ నాయకులు తరిని వెంకటరమణ రైతులు పాల్గొన్నారు

## డయేరియా నియంత్రణపై అవగాహన



**రామభద్రపురం, జూలై 30, మేజర్ న్యూస్:** డయేరియా (అతిసార వ్యాధి) నియంత్రణ అవగాహన తోనే సాధ్యమని నాయుడువలస పాఠశాల ఆంగ్ల భాషాపాధ్యాయులు జె సి రాజు అన్నారు. స్టాప్ డయేరియా క్యాంపెన్ లో భాగంగా5,6,7,8 తరగతులు చదివే విద్యార్థులకు బుధవారం వివిధ పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పై పోటీలు నిర్వహించి ప్రథమ ద్వితీయ,తృతీయ స్థానాల్లో ప్రతిభ కనుపరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా జె సి రాజు మాట్లాడుతూ కలుషిత ఆహారం, కలుషిత నీరు తినటం,త్రాగటం వల్ల అతిసార వ్యాధి ప్రబలు తుందని అన్నారు.వ్యక్తిగత, పరిసరాల పరిశు భ్రతకలిగి ఉండాలని సూచించారు.కాచి చాలార్చిన నీటిని తాగాలని, తరచుగా చేతులను శుభ్రపరచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీశ్వరి, రాజమ్మ, కృష్ణం నాయుడు,ఎన్ వి రమణ విద్యార్థులు పాల్గొన్నారు.

## గుర్తి తెలియని వ్యక్తి మృతి



**పూసపాటిరేగ, జూలై 30, మేజర్ న్యూస్:** మండలంలోని కందువలస సమీపంలో గుర్తి తెలియని మృతదేహం లభ్యం కావడంతో అతని ఆచూకీ తెలిసినవారు పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఎస్సై దుర్గాప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వ్యక్తి గ్రామాల్లో భిక్షమెత్తుకుంటూ జీవించేవాడు. ఈ నెల 24న ఇతనికి పిట్స్ రావడంతో ప్రభుత్వాసుపత్రిలో కూడా స్థానికులు చేర్చారు. తర్వాత అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ కంది వలస , భీమవరం మధ్యలో తిరుగుతూ యాచక వృత్తి చేసేవాడు . తీవ్ర అనారోగ్యానికి గురైన వ్యక్తి మృతి చెందడంతో అతను ఆచూకీ ఎవరికైనా తెలిసి ఉంటే పూసపాటి రేగ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఎస్సై దుర్గాప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు.

## ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు



**చీపురుపల్లి జూలై 30 మేజర్ న్యూస్:** మండలంలో రైతులకు అవసరమైన ఎరువులను కృత్రిమ కొరత సృష్టించి లబ్దిపొందాలని చూస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ధర్మరాజు, మండల వ్యవసాయ అధికారిని సూర్యకుమారి హెచ్చరించారు. మండల కేంద్రమైన చీపురుపల్లి పట్టణంలో ఉన్న ఎరువుల దుకాణాలను మండల అధికారులు బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేసారు. తహసీల్దార్ ధర్మరాజు, మండల వ్యవసాయ అధికారి సూర్యకుమారి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని సూరు నీలకంఠం, ఎస్ ఎమ్ టి ట్రేడర్స్ దుకాణాల తనిఖీ నిర్వహించారు. దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్, గోడౌన్ స్టాక్ పరిశీలించారు. ఎరువులు ఎక్కువ ధరకు అమ్మినా, కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## మనం చేసే వృత్తినే దైవంగా భావించాలి



**భోగాపురం, జూలై 30, మేజర్ న్యూస్:** ఎప్పుడైతే మనం చేసే వృత్తిని దైవంగా భావిస్తామో అప్పుడే మనం విజయం సాధించినట్లవుతామని అమటాం రావివలస సర్పంచ్ ఉప్పాడ శివారెడ్డి అన్నారు. భోగాపురం మండలం రావివలస సచివాలయ ఆవరణలో బదిలీ అయిన సచివాలయ సిబ్బందిని, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. చేసిన రోజులన్నీ నిబద్ధత, కచ్చితత్వం, సమయపాలన ఈ మూడు ఎవరైతే పాటిస్తారో వారు ఏ ప్రాంతంలో ఉద్యోగం చేసిన వారికి తగిన గౌరవం దక్కుతుందని శివారెడ్డి మరోసారి గుర్తుచేశారు. పార్టీలకు అతీతంగా పనిచేయడమే కాకుండా పంచాయతీలో ప్రతి కుటుంబానికి అండగా నిలిచి ఉండడమే తన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల యుటిఎఫ్ నాయకులు పడాల చంద్రశేఖర్, ఏలూరు రాములప్పుడు, ఆళ్ల వైకుంఠరావు, తదితర ఉపాధ్యాయ ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపదలో ఆపన్న హస్తం



**భోగాపురం, జూలై 30, మేజర్ న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతున్న వారి కుటుంబంలో ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పెట్టుబడి ఎంతో ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి తెలిపారు. బుధవారం మండలంలోని ముంజేరు గ్రామానికి చెందిన పెద్ది ఉమా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. ఎమ్మెల్యేను ఆశ్రయించిన ఆ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 1, 95,333 చెక్కును బాధితురాలికి అందజేశారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం కట్టుబడి పనిచేస్తుందని ఆపద వచ్చిన నిరుపేద కుటుంబాలకు తక్షణమే సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందజేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి అవసరమైన సహాయం అందేలా చర్యలు చేపడతామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్ అంబేద్కర్‌తో సమావేశమైన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, జూలై 30: మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం రైతులకు ఇవ్వనున్న అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను కోరారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే బేబినాయన జిల్లా కలెక్టర్ ను చాంబర్లో కలిసారు.అనంతరం ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకు ఈ పథకం అందేలా చూడాలని కోరడం జరిగింది.అలాగే బొబ్బిలి నియోజకవర్గానికి సంబంధించి పూర్తి మౌలిక సదుపాయాల కల్పన మరియు త్రాగు నీటి సమస్యలపై జిల్లా కలెక్టర్ గారుతో చర్చించి, వాటి పరిష్కారానికి కలెక్టర్ గారు సహకరించాలని కోరారు.అందుకు సానుకూలంగా స్పందించిన గౌరవ కలెక్టర్ అన్నదాత సుఖీభవ పథకం అమలులో గౌరవ ఎమ్మెల్యే గారు సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని మరియు బొబ్బిలి నియోజకవర్గ మౌలిక సదుపాయాల కల్పనలో తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

## పెళ్లి చెడిపోయిందన్న కక్షతో దాడి



- గొడ్డలి,మంచం కోడి,కర్రతో తలపై బాదారు
- చావు తప్పి బయట పడ్డ బాధితులు
- పథకం ప్రకారం పిలిపించి కొట్టడంతో తప్పించుకు పారిపోయి బాధితుడు

**పూసపాటిరేగ, జూలై 30, మేజర్ న్యూస్:** గొడ్డలి,మంచం కోడి ,కర్ర వంటి ఆయుధాలతో ఆవేశంతో ప్రత్యర్థుల కుటుంబం మీద దాడిచేసిన సంఘటన మండలం లోని కొప్పెర్ల పంచాయతీ మత్స్యవానిపాలెం గ్రామం లో జరిగింది.స్థానిక ప్రజలు అందించిన వివరాల ప్రకారం గ్రామం లో పళ్ళ సందీప్ అనే కుర్రాడు అదే గ్రామానికి చెందిన కోలా వారి ఇంటిలో అమ్మాయితో చనువుగా ఉండేవాడని ఆ అమ్మాయికి ఈ మధ్య కాలం లో వివాహం కుదిరిందని ఆమెను చేసుకునే పెళ్ళి కి మధ్య ఫోన్ లో సంభాషణ జరగటం వల్ల సంబంధం చెడి చెడిపోయింది అన్న కోపంతో ఒక పథకం ప్రకారం కోలా అప్పల నరసయ్య ఫ్యామిలీ చాకచక్యంగా మాట్లాడాలని ఉరికి కొంచెం దూరం లో ఐసు ఫ్యాక్టరీ వద్దకు సాయంత్రం ఏడున్నర సమయం లో పిలిచి కర్రతో వీపు మీద కొట్ట గా విషయం అర్ధమైన సంతోష్ అక్కడినుండి తప్పించుకొని పారిపోయి ఇంటికి వచ్చేసాడు.ఇది తెలిసిన అతని తల్లి తనకొడుకు కొడతారా అని తన ఇంటిదగ్గరే తిట్టడం తో అతని ఇంటికి సుమారు ఐదు ఇళ్ల దూరం లో ఉన్న కోలా వారు అప్పటికే ఇంటికి వచ్చేసి గొడ్డలి ,మంచం కోడి,కర్ర కోలా అప్పలనరసయ్య ,కోలా వెంకటేష్,కోలా శ్రీను ,సూరమ్మ లు పైలా బంగారు అనే వారి ఇంటి దగ్గర మాటువేసి పళ్ళ సందీప్ దొరకక పోవటం తో విచక్షణ రహితంగా దొరికిన పళ్ళ కృష్ణ ను, పళ్ళ లక్ష్మణను ,పళ్ళ భార్గవీను,పళ్ళ చంటి నీ కొట్టారు. మంచం కోడి తో కొట్టిన దెబ్బకు తల పగిలి అతిగా రక్తం రావటం తో భయపడి వెనక్కి వెళ్ళిన ఇరు వర్గాలు స్థానిక పోలీస్ స్టేషన్ కి రాత్రి తొమ్మిది నర సమయం లో వెళ్లగా పోలీసులు వెంటనే సుందర పేట సి. హెచ్.సి హాస్పిటల్ కి వెళ్ళి వైద్యం చేయించుకోమని చెప్పి వెళ్లగా పళ్ళ లక్ష్మణ కు తలపై 18 కుట్లు వేసి కట్టుకట్టారని,పళ్ళ భార్గవి అమ్మాయికి నెత్తిమీద 4 కుట్లు వేసి కట్టు కట్టి పళ్ళ చంటి కి ఎడమ చెయ్యి మధ్య వేలు నరకడం వల్ల పూర్తిగా తెగిపోయింది.అక్కడ కట్టు కుదరదని జిల్లా హాస్పిటల్ కి వెళ్ళిపొమ్మనగా వెంటనే విజయనగరం కాన్య హాస్పిటల్ కి తీసుకొని వెళ్లి ఆపరేషన్ చేసి వేలు అతికినట్టు తెల్పి, కోలా కుటుంబం కూడా కొట్టాటలో కొంత దెబ్బలు తగిలినవి అని మరుసటి రోజు సుందర్ పేట సి.ఎస్.సి.కి వెళ్ళి వైద్యం చేయించుకున్నట్లు తెలిపారు. ఈ విషయం పై స్థానిక పోలీసులు సంప్రదించగా ఎస్.ఐ దుర్గా ప్రసాద్ ఇరువర్గాల మెడికల్ రిపోర్ట్ తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మాతృశిశు ఆరోగ్య సంరక్షణ సామాజిక బాధ్యత



**బొబ్బిలి, జూలై 30, మేజర్ న్యూస్:** మాతృ శిశు ఆరోగ్య సంరక్షణ సామాజిక బాధ్యతని ఐ సి డి యెస్ పి ఓ విజయ లక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక సంఘవీధిలో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రం లో బొబ్బిలి రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ హరి, శివకాంత్ ,కోశాధికారి డేవిడ్ జె విక్టర్ ఆధ్వర్యంలో తల్లి బిడ్డల ఆరోగ్య సంరక్షణలో భాగంగా 100 మంది గర్భిణీ స్త్రీలు కు పౌష్టికాహారాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పి ఓ విజయలక్ష్మి మాట్లాడుతూ తల్లి బిడ్డల ఆరోగ్యం, సంరక్షణ కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకుంటున్నామని , రోటరీ సంస్థ కూడా వారి ఆరోగ్య సంరక్షణలో భాగస్వామ్యం కావటం అభినందనీయం అనిఅన్నారు ప్రత్యేక అధిగా హాజరైన రోటరీ జిల్లా చైర్మన్ జె సి రాజు మాట్లాడుతూ అంతర్జాతీయ రోటరీ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా మాతృ శిశు ఆరోగ్య సంరక్షణకు ప్రపంచ ఆరోగ్య సంస్థతో కలసి అనేక చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. పోలియో నిర్మూలనంలోరోటరీ ఎనలేని కృషి చేస్తున్నదని ఇప్పటికే 99.9 శాతం పోలియో రహిత ప్రపంచాన్ని ఆవిష్కరించిందని అన్నారు. యు హెచ్ సి డాక్టర్ వెంకట్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ప్రసవించే నెల వరకు డాక్టర్ పర్యవేక్షణలో ఉండాలన్నారు. అనంతరం హాజరైన 100 మంది గర్భిణీలకు 25 వేలు విలువైన ఖర్జురాలు, వేరుశనగ ఉండలు, బత్తాయిలు,జామ కాయలు తదితరఆహారాన్ని పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు,జి శ్రీనివాసరావు, కౌన్సెలర్లు సురేష్, సత్యన్నారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు , యు హెచ్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయండి

## జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర



**నర్సీపట్నం, జూలై 30, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా జనసైనికులు పని చేయాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర పిలుపునిచ్చారు. బుధవారం నర్సీపట్నం శ్రీకృష్ణాపేలస్ లో నియోజకవర్గంలోని పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు, సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేయాలని చెప్పారు. పార్టీలో కష్టపడిన పని చేసిన ప్రతీ జనసైనికునికి గుర్తింపు ఉంటుందని చెప్పారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామగ్రామాన తీసుకువెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరు పని చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీకి నష్టం కలిగించే పనులు చేపడితే ఉపేక్షించేది లేదన్నారు. అందరు కలిసికట్టుగా ఉండి పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, జిల్లా సెక్రటరీలు పంచాడ హరినాథ్, అల్లాడ సురేష్, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, నాతవరం మండల నాయకులు పోలుపర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మండల క్లస్టర్ ఇన్చార్జిలుగా మొల్లి, చామంతుల నియామకం





**దేవరాపల్లి, జులై 30, మేజర్‌న్యూస్:** మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జిలుగా దేవరాపల్లి కి చెందిన మొల్లి కృష్ణమూర్తి, ములకలాపల్లికి చెందిన చామంతుల వెంకన్న దొర నియమితులయ్యారు. వీరి ఎంపిక పట్ల మండల టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో వారు మంచి ఉన్నత పదవులను అధిరోహించాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు. తమను క్లస్టర్ ఇన్చార్జిలుగా నియమించిన స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తికి, నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి ఏసుదాసు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావుకు, మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణకు, రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రు నాయుడులకు కృష్ణమూర్తి, వెంకన్న దొర ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సౌత్ కొరియా ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ సిల్వర్ విజేతగా శివకోటి క్షేత్ర



**విశాఖపట్నం, జూలై 30, మేజర్‌న్యూస్:** సౌత్ కొరియాలో ఈనెల 21వ తేదీ నుంచి జరుగుతున్న 20వ ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో విశాఖ క్రీడాకారిని సిల్వర్ మెడల్ సాధించారు. నగరానికి చెందిన శివకోటి క్షేత్ర.. డి దినేష్ కలిసి ఫెయిర్ స్కేటింగ్ పోటీల్లో పాల్గొన్నారు. సిల్వర్ మెడల్ సాధించారు. శివకోటి క్షేత్ర గతంలో చైనాలో జరిగిన 19వ ఏషియన్ రోలర్ స్కేటింగ్ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించారు. తాజాగా సిల్వర్ మెడల్ సాధించిన సందర్భంగా పలువురు ఆమెను అభినందించారు శివకోటి క్షేత్ర తండ్రి డాక్టర్ ఎస్ మురళీకృష్ణ విశాఖలో ప్రముఖ హోమియో వైద్యులు. ఇప్పటివరకు క్షేత్ర 15 జాతీయ మెడల్స్ తో సహా 49 మెడల్స్ సాధించారు. విశాఖలోని లిటిల్ ఏంజెల్స్ స్కూల్లో పదో తరగతి చదువుతున్న క్షేత్ర గత కొంతకాలంగా శివాజీ పార్క్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కోచ్ పి సత్యనారాయణ కే చిట్టిబాబుల పర్యవేక్షణలో స్కేటింగ్ శిక్షణ పొందుతున్నారు.

## పూడిమడక ఉప్పు గల్లీల భూముల బదలాయింపు నిర్ణయంపై మత్స్యకారుల తీవ్ర వ్యతిరేకత



**అచ్చుతాపురం, జూలై 30, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం మండలంలోని పూడిమడక గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉప్పు గల్లీల భూములను ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఏపీఐఐసీ) పారిశ్రామిక వాడ అభివృద్ధి కోసం బదలాయించాలన్న ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మత్స్యకారుల ఆగ్రహానికి దారి తీసింది. గ్రామస్థుల అభిప్రాయాలు తీసుకోకుండా, ఎలాంటి సమాచారమూ అందించకుండా తీసుకున్న ఈ ఏకపక్ష నిర్ణయాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. సర్వే నం.113లో 45.48 ఎకరాలు, సర్వే నం.139లో 120.67 ఎకరాలు కలిపి మొత్తం 166.15 ఎకరాల భూములు ఉప్పు గల్లీలుగా ఉన్నాయి. ఈ భూములపై వందలాది ఉప్పు రైతులు, కార్మికులు దశాబ్దాలుగా ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అలాగే ఉప్పుటేరును ఆధారంగా చేసుకుని మత్స్యకారులు వేట చేస్తూ జీవిస్తున్నారు. ఇలాంటి జీవనాధారమైన భూములను పరిశ్రమల కోసం బలవంతంగా బదలాయించడం ప్రజా హక్కుల ఉల్లంఘన అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జూలై 9న గ్రామ పంచాయతీ కార్యాలయంలో రహస్యంగా నోటీసు ప్రదర్శించడాన్ని గ్రామస్థులు తీవ్రంగా ఖండించారు. ఎలాంటి దండోరా లేకుండా, ఎవరికీ తెలియకుండా నోటీసు పెట్టడమంటే ప్రజల కళ్లలో పొగ వదిలినట్లేనని విమర్శించారు. ఇప్పటికే పారిశ్రామిక కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులకు మరిన్ని పరిశ్రమలు నిర్మించడం తగదని చెప్పారు. ఈ నేపథ్యంలో మత్స్యకార నాయకులు డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్‌ను కలసి వినతిపత్రం సమర్పించారు. ప్రజలకు దండోరా ద్వారా సమాచారం అందించి, గ్రామ సభ నిర్వహించి, ప్రజాభిప్రాయం తీసుకున్న తర్వాతే నిర్ణయం తీసుకోవాలని కోరారు. స్పందన లేకపోతే పార్టీభేదాలను మర్చిపోని, గ్రామస్థులు ఐక్యంగా పెద్దఎత్తున ప్రజా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.వినతిని స్వీకరించిన డిప్యూటీ తహసీల్దార్ గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజల అభిప్రాయం మేరకే నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు చోడిపల్లి అప్పారావు (మాజీ ఉప సర్పంచ్), వాసుపల్లి శ్రీనివాసరావు (వైస్ ఎంపీపీ), మేరుగు చినరాజులు, చేపల శ్రీరాములు (కో-ఎంపీటీసీ), ఉమ్మిడి జగన్, మేరుగు వసంతరావు, సూరడ పోలయ్య, మేరుగు రమణబాబు పాల్గొన్నారు.

## కస్తూరిబాయి బాలికల స్కూల్‌లో ఆహార, శౌచాలయ సదుపాయాలపై పరిశీలన



**అచ్చుతాపురం, జూలై 30, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలంలోని కేజీబీవీ కస్తూరిబాయి బాలికల వసతి పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న భోజన, శౌచాలయ సదుపాయాలను రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టూడెంట్ యూనియన్ పిలుపు మేరకు పరిశీలన జరిగింది. యలమంచిలి నియోజకవర్గం స్టూడెంట్ యూనియన్ అధ్యక్షుడు చదరం అప్పలనాయుడు ఆధ్వర్యంలో పరిశీలన నిర్వహించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఫుడ్ మరియు వాష్‌రూమ్ సదుపాయాలు సంతృప్తికరంగా ఉన్నాయని అధికారులు, విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ యూనియన్ నాయకులు ధర్మిరెడ్డి సతీష్, కిల్లడి గోపి, పంచదార్ల చిన్నా (దమ్ము), కారుకుండి గంగూలీ శ్రీను, బొడ్డెడ్ లిల్లీ, ధూళి వెంకీ, కాండ్రేగుల కిరణ్, ప్రిన్సిపాల్ ఉమాదేవి పాల్గొన్నారు.

## పంచకర్ల రమేష్ బాబుకి వినతి పత్రాన్ని అందించిన ఎస్టి బాలుర వసతిగృహం విద్యార్థులు



**సబ్బవరం, జూలై 30, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం సబ్బవరం మూడు రోడ్ల జంక్షన్ వద్ద జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు కి సబ్బవరం ఎస్టీ బాలుర వసతి గృహంలో ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం యాక్సెస్ కల్పించాలి కోరుతూ వినతి పత్రాన్ని అందజేయడం జరిగినది. వారి యొక్క సమస్య ప్రధానంగా ఎస్టీ బాలురు వసతి గృహంలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం యాక్సెస్ అను కారణంగా సబ్బవరం ఎస్టి వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులను అనకాపల్లి మరియు గాలి భీమవరం లో ఉన్నటువంటి ఎస్టి హాస్టళ్లకు తరలించే అవకాశం ఉంది మరియు ఈ రెండు హాస్టళ్లకు తరలి వెళ్లిన కూడా మా కళాశాలకు అనుకున్న సమయానికి వెళ్ళలేమని బస్సు సదుపాయాలు ఉండవని అలానే గాలి భీమవరం మెయిన్ రోడ్డు నుండి హాస్టల్ కి సుమారు మూడు కిలోమీటర్ల దూరం కాలినడకన వెళ్ళవలసి వస్తుందని భోజనానికి ఇబ్బంది కలుగుతుందని వినతి పత్రం అందజేశారు . పెందుర్తి శాసనసభ సభ్యులు మా యందు దయవుంచి ప్రస్తుతం ఉంటున్న సబ్బవరం ఎస్టీ బాలుర వసతి గృహానికి ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం యాక్సెస్ ను కల్పించి సుబ్బవరం ఎస్టి వసతి గృహంలో మమ్మల్ని కొనసాగించే విధంగా చూడాలని వినయ పూర్వకంగా కోరుకోవడం జరిగినది..

# ముఖ్యమంత్రి సహాయనిధి, ఆరోగ్యశ్రీతో ప్రజలకు భరోసా

## - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, జూలై 30, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గంలో వివిధ మండలాలకు చెందిన 12 మంది బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో అందించారు. పోలాకి మండలం నుంచి పోలాకి గ్రామం,ఇందిరానగర్ కాలనీ చెందిన గూనపు జ్యోతి గారికి 83311/-,బెలమర పాలవలస గ్రామానికి చెందిన గొర్లె ఆకాష్ కు 30000/-, చెల్లాయివలస గ్రామానికి చెందిన బమ్మిడి రోహిణి కు 21600/-, గుప్పిడిపేట గ్రామానికి చెందిన మంకు శ్రీనుకు 41580/, నరసన్నపేట మండలం మడపాం పంచాయతీ, కొత్తపేట గ్రామం తాండ్రపు గున్నమ్మకు 102620,మడపాం పంచాయతీ, బుచ్చిపేట గ్రామానికి చెందిన కొన్న భువనేశ్వర్ కు283399/,నరసన్నపేట పట్టణం, వంశధార కాలనీ చెందిన గేదెల రమణమూర్తి గారికి 40610/, నరసన్నపేట పట్టణం, మారుతీ నగర్ చెందిన వడ్డి కావ్య కు 137784/,నరసన్నపేట పట్టణం, లచ్చుమన్నపేట వీధి చెందిన పొట్నూరు సంధ్యారాణికి 15000, నరసన్నపేట పట్టణం, మారుతీ నగర్ చెందిన శాసనపూరి దానేశ్వరరావు కు 30000/-,కోమర్తి గ్రామం మెండ నరసమ్మకు 45895/-,సారవకోట మండలం , నవతల గ్రామం డోల రోహిణి గారికి 23400/-. బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ముంజూరు చేసిన చెక్కులను అందజేసినఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజాపాలనలో ఆరోగ్యం మరియు విద్య రంగాలలో విస్తృతమైన సహాయం అందుతోంది. జూలై నెలలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మన నియోజకవర్గం లో 32 మంది లబ్దిదారులకు రూ.26,70,750/-, అలాగే ఈ ఒక్క రోజు 12 మందికి రూ.6,62,213/- విలువైన చెక్కులు మంజూరయ్యాయి. మొత్తం మీద ఈ సంవత్సర కాలంలో ఆరోగ్యశ్రీ ద్వారా 72 మంది లబ్ధిదారులుకి రూ.78,47,420/- నిధులు మంజూరయ్యాయి అని అన్నారు. ఈ చర్యల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రతకు ఎంత పెద్ద ప్రాధాన్యత ఇస్తుందో స్పష్టమవుతోంది. ఈ సందర్భంగా మా నియోజకవర్గం తరపున, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల తరపున, ప్రజల తరపున ముఖ్యమంత్రి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన టిడిపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఫ్యాప్టో ధర్నా జయప్రదం చేయండి..



**శ్రీకాకుళం, జూలై 30, మేజర్‌న్యూస్:** విద్యారంగ ఆర్థికపరమైన సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 2వ తేదీన ఫ్యాప్టో ఆధ్వర్యంలో చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫ్యాప్టో శ్రీకాకుళం జిల్లా ఛైర్మన్ బమ్మిడి శ్రీరామ్మూర్తి, సెక్రటరీ జనరల్ పడాల ప్రతాప్ తెలిపారు. శ్రీకాకుళం పట్టణంలోని ఎన్జీఓ హోమ్ లో జరిగిన ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులపై బలవంతంగా పి-4 కార్యక్రమాన్ని రుద్దుతూ నిర్బంధం చేయడం, నూతనంగా అప్గ్రేడ్ అయిన స్థానాలను కోరుకున్న ఉపాధ్యాయులకు తక్షణమే జీతాలు చెల్లించాలని, 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేసి 30% మధ్యంతర భృతి (ఐఆర్) ను ప్రకటించాలని, సిపియస్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఉపాధ్యాయులను కేవలం బోధనకే పరిమితం చేసి బోధనేతర కార్యక్రమాలు లేకుండా చూడాలని, జిఓ నెంబరు 57 ను అమలు చేసి 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు ఉద్యోగంలో చేరిన వారందరికీ పాత పెన్షన్ పథకం అమలు చేయాలని తదితర డిమాండ్లతో ఈ ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు మజ్జి మదన్ మోహన్, జి. రమణ, వి. సత్యనారాయణ, పూజారి హరిప్రసన్న, ఎ. రామారావు, బి. నవీన్, యస్ రమేష్ బాబు, కె. జగన్మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా బెండి నర్సింగరావు



**టెక్కలి, జూలై 30, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా బెండి నర్సింగ రావు నియమితులైనట్టు యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ జగదీష్, సనపల రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒంగోలులో జరిగిన రాష్ట్ర మహాసభలో ఎన్నికలు నిర్వహించారని, అనివార్య కారణాల వల్ల శ్రీకాకుళం జిల్లాకు కేటాయించిన కార్యవర్గ సభ్యుని పదవి ఖాళీగా ఉండిపోయిందని, జిల్లా కమిటీ సమావేశంలో దాన్ని భర్తీ చేయడానికి నర్సింగరావు పేరును సిఫార్సు చేసినట్టు వివరించారు.ఇటీవల ఏలూరులో జరిగిన రాష్ట్ర నూతన కార్యవర్గ సమావేశం ఈ సిఫార్సును ఆమోదించిందని తెలిపారు.టెక్కలికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నర్సింగరావు గతంలో యూనియన్ జిల్లా కార్యదర్శిగా కూడా పనిచేశారు.ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు, నర్సింగరావు నియామకానికి హర్షం వ్యక్తం చేశారు.ఆయనతో పాటు ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పైడి బాలకృష్ణ, ఎం వాసు,రాష్ట్ర కౌన్సిలర్లు కొంచాడ రవికుమార్,జీ శ్రీనివాసరావు,కుంచె చిన్నారావు,స్నామ్నా జిల్లా అధ్యక్షుడు సున్నం చిన్నారావు, గరిమెళ్ళ ప్రెస్ క్లబ్ కార్యదర్శి ఎస్ నవచైతన్య, కోశాధికారి చౌదరి సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కనకల రామారావు లు కూడా హర్షం వ్యక్తం చేసారు.

# బదిలీలపై వచ్చిన ఉద్యోగులు సక్రమంగా మ్యాపింగ్ చేయాలి



## పలాస మున్సిపల్ కమిషనర్ రామారావు

**పలాస, జూలై 30, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధిలో బదిలీపై వచ్చిన సచివాలయ ఉద్యోగులు ఆగష్టు నెల పెన్షన్ల పంపిణీకి సక్రమంగా మ్యాపింగ్ చేయాలని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు.బుధవారం పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ కార్యాలయంలో అడ్మిన్ కార్యదర్శులు వెల్ఫేర్ కార్యదర్శులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన బదిలీల ప్రక్రియలో సచివాలయంలకు కొత్తగా వచ్చిన సిబ్బంది అందరినీ క్లస్టర్ల వారీగా మ్యాపింగ్ చేసి పెన్షన్లను సక్రమంగా అందేటట్లుగా చూడాలని ఆదేశించారు.పెన్షన్ పంపిణీలో పెన్షనర్లకు ఎటువంటి ఇబ్బంది కానీ అసౌకర్యం గాని కలుగకుండా వ్యవహరించాలని అన్నారు.కొత్తగా వచ్చిన కార్యదర్శులు ముందుగానే వారు పెన్షన్లు పంపిణీ చేసే ప్రాంతాలను చూసుకొని దానికి తగ్గ ఏర్పాట్లు చేయవలసిందిగా కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న పి 4 సర్వేను వేగవంతం చేసి మార్గదర్శకులను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయవలసిందిగా కమిషనర్ నడిపేన రామారావు సూచించారు.ఈ సమావేశంలో సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు,వెల్ఫేర్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఏ కొత్తపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం




**దేవరాపల్లి, జులై 30, మేజర్‌న్యూస్:** మండలంలోని ఏ. కొత్తపల్లి గ్రామంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారిణి ఎల్ వై కాంతమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వ్యవసాయ సాగులో మెలకువలు తెలుసుకొని వ్యవసాయం చేస్తే అధిక దిగుబడి పొందొచ్చని సూచించారు. అనంతరం రైతులతో కాసేపు మాట్లాడి ఏ విధంగా వ్యవసాయ సాగు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి కిరణ్ కుమార్, గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రణయ్, వెటర్నరీ అసిస్టెంట్ సాయి కిరణ్ , సీనియర్ నాయకులు, కోరుకొండ పెంటారావు, బూతు ఇన్చార్జిలు పెద్దాడ ఎరుకు నాయుడు, పందూరు వెంకటరమణ, కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మీటింగ్ పెట్టారు.. మొక్కలు మరిచారు



**దేవరాపల్లి, జులై 30, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని రైవాడ అతిథి గృహం వద్ద మంగళవారం జరిగిన ఆయిల్ పామ్ తోటల పెంపకం మహోత్సవాలో భాగంగా పతంజలి ఆయిల్ పామ్ కంపెనీతో పాటు జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవంలో ఉద్యానవన శాఖ అధికారులు రైతులకు ఆయిల్ ఫామ్ తోటల పెంపకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ వల్ల ఉపయోగాలు, ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి చూపించి ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా రైతులకు లాభసాటిగా ఉంటుందని, మద్దతు ధర సైతం ఆశాజనకంగా ఉంటుందన్నారు. సమావేశం అనంతరం రైతుల అవగాహన కోసం చూపించడానికి తెచ్చిన మొక్కలను మరిచి, ఎవరి దారిని వాళ్ళు వెళ్ళిపోయారు. సమావేశం అనంతరం మైదానంలో మొక్కలను వదిలి వెళ్లిపోయిన సంబంధిత అధికారులు తీరని రైతులు విమర్శిస్తున్నారు.

## నేడు ఎమ్మెల్సీ నాగబాబు అనకాపల్లి పర్యటన



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 30, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యులు కొణిదెల నాగబాబు గురువారం రింగ్ రోడ్డు లో గల జనసేన పార్టీ కార్యాలయ మునకు వస్తున్నారని జనసేన పార్టీ అనకాపల్లి ఇంచార్జ్ రామ్ కి బుధవారం తెలిపారు. ఎమ్మెల్సీ నాగబాబు వస్తున్నందున పార్టీ కార్యాలయానికి నియోజకవర్గంలో గల కూటమి నాయకులు, కార్యకర్తలతో పాటు మహిళా సోదరీమణులు, పుర ప్రజలు రావలసిందిగా కోరారు.

## "1 కోటి 12 లక్షల" రూపాయల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పంచకర్ల రమేష్ బాబు



**సబ్బవరం, జూలై 30, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం రాయిపుర అగ్రహారం పంచాయితీ, బంగారమ్మ పాలెం పంచాయితీ, ఏ. సిరసపల్లి మరియు ఆరిపాక పంచాయతీలలో 1 కోటి 12 లక్షల రూపాయలతో నిర్మించిన సి సి రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలలో భాగంగా శిలాఫలకాలను ఆవిష్కరించి ఆరిపాక పంచాయతీ పెద ఈత పాలెం గ్రామంలో నిర్వహించిన సభా కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు.

ఈ యొక్క కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు తో పాటు , సీనియర్ నాయకులు ఇందల రమణ, మండల పార్టీ అధ్యక్షులు కర్రి కనకరాజు, మండల వైస్ ఎంపీపీ సరగడం ఝాన్సీ రాము, మిడతాడా మహాలక్ష్మి నాయుడు , తవ్వవానిపాలెం ప్రెసిడెంట్ బోకం సోమనాయుడు, బలిరెడ్డి రామకృష్ణ , రెండవ వార్డ్ మెంబర్ శేఖర్ , బంతి కోళ్ల పద్మ, గొర్లి కుమారస్వామి,జెట్టి ప్రసాద్, మండలం , అసకపల్లి ప్రెసిడెంట్ కర్రీ నరసింగరావు , ఎంపీటీసీ బైలపూడి దేముడు బాబు , పల్లి మంగరాజు ,ఆరిపాక పంచాయతీ సర్పంచ్ పాలిసెట్టి పార్వతమ్మ , ప్రారంభోత్సవ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ విధులకు ఆటంకం కలిగించి పోలీసులపై కత్తితో దాడి చేయడానికి ప్రయత్నించిన వ్యక్తి అరెస్ట్



**నర్సీపట్నం, జూలై 30, మేజర్‌న్యూస్:** మంగళవారం సాయంత్రం నర్సీపట్నం పెద్దబొడ్డేపల్లి జంక్షన్ వద్ద, పెద్దబొడ్డేపల్లి కాపువీధికి చెందిన కాళ్ళ మణికంఠ, S/o లేటు జగ్గారావు, 22 సం.లు అను అతను నర్సీపట్నం టౌన్ పోలీస్ సిబ్బంది యొక్క ట్రాఫిక్ విధులకు ఆటంకం కలుగచేసి, వారి పై రాయితో దాడి చేయుటకు ప్రయత్నం చేసి, అనంతరం రాత్రి 8:00 గం.ల సమయంలో నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ లో స్టేషన్ లోని ఇద్దరి సిబ్బంది తో గొడవ పడి తన జేబులో ఉన్న రెండు కత్తులతో దాడి చేయుటకు ప్రయత్నం చేశాడని సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలిపారు. కాళ్ల మణికంఠ పై తగు సెక్షన్ల తో కేసు నమోదు చేసి, దర్యాప్తులో బాగంగా బుధవారం ఉదయం నెల్లిమెట్ట జంక్షన్ వద్ద ముద్దాయి ని అరెస్టు చేసి తన వద్ద రెండు చాకు లను స్వాధీనపరచుకొని ఉన్నతాధికారులు కు తెలియపరిచి జుడీష్యల్ రిమాండ్ నిమిత్తం పంపడమైనది అని సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు. ఎటువంటి వ్యక్తులైన లా అండ్ ఆర్డర్ కు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తిరగబడడం దౌర్జన్యాలు చేయటం ఎవరైనా ఇటువంటి చర్యలు కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇటువంటి వారి పైన అవసరం ఐతే రౌడీ షీట్లు కూడా ఓపెన్ చేయిస్తామని హెచ్చరించారు.

# విశాఖ మెట్రో రూట్ పై ప్రజా సమస్యలు లేకుండా చూడండి : పల్లా శ్రీనివాసరావు

**- ఏపీ ఎం ఆర్ సి ఎల్ ఎండీని కలిసినటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**

**- మెట్రో పునఃసమీక్షకు కమిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ఏపీ ఎం ఆర్ సి ఎల్ వీణ**




**విశాఖపట్నం, జూలై 30, మేజర్‌న్యూస్:** విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు భూసేకరణలో ప్రజల సమస్యలు ఎదురుకాకుండా చూడాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాసరావు తెలిపారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాసరావు మంగళవారం మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్ఏపీ ఎం ఆర్ సి ఎల్ ఎండీ శ్రీ ఎన్.పి. రామకృష్ణ రెడ్డిని కలిశారు. గత 10 ఏళ్లలో మారిన నగర నిర్మాణ పరిస్థితులకు అనుగుణంగా ప్రస్తుత అలైన్‌మెంట్‌ను పునఃసమీక్షించాలని గాజువాక బిల్డింగ్ అసోసియేషన్, ప్రజలు, వ్యాపారస్తులు తరచూ తమకు భూములపై వస్తున్న ఇబ్బందుల గురించి చెప్పడంతో ఆయన స్పందించి మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్ ఏపీ ఎం ఆర్ సి ఎల్ ఎండీ శ్రీ ఎన్.పి. రామకృష్ణ రెడ్డిని కలిశారు.

**ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ...**

2015లో రూపొందించిన మెట్రో అలైన్‌మెంట్ ఇప్పుడు ఫీజిబుల్ కాకపోవచ్చని, ప్రజలకు, వ్యాపారులకు, ప్రభుత్వ నిధులకు ఇబ్బంది తలెత్తకుండా తాజా భూ పరిస్థితులను పరిశీలించి మళ్లీ కమిటీ ద్వారా ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని సూచించారు. ఈ మేరకు ఏపీ ఎం ఆర్ సి ఎల్ ఎండీ శ్రీ రామకృష్ణ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఎవరికీ ఇబ్బంది తలెత్తకుండా, తగిన పరిశీలన అనంతరం కొత్త కమిటీ ఏర్పాటు చేసి తిరిగి స్థల సమీక్ష చేస్తామని హామీ ఇచ్చారు. ఇక ప్రాజెక్టు తాజా పురోగతిని పరిశీలిస్తే - ఫేజ్-1కు సంబంధించి 46.23 కిలోమీటర్ల పొడవుతో 42 మెట్రో స్టేషన్లతో కూడిన సవరించిన డీపీఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆమోదించింది. జూలై 28న టెండర్లు విడుదలయ్యాయి. ప్రాజెక్టు మొత్త వ్యయం రూ.11,498 కోట్లు కాగా, భూసేకరణకు 99.22 ఎకరాలు అవసరమవుతుంది. జూలై 16 నుండి 18 వరకు సామాజిక ప్రభావ సమావేశాలు నిర్వహించగా, 204 ప్రభావిత కుటుంబాలు, 108 నిర్వాసిత కుటుంబాలు గుర్తించబడ్డాయి. "విశాఖ అభివృద్ధికి మెట్రో ఒక కీలక మెట్టు. కానీ ప్రజల నష్టంతో కాదని, వారి అభిప్రాయాలను వినిపించుకునే విధంగా ప్రాజెక్టును తీర్చిదిద్దాలి" అని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు..

# పేదప్రజలకు అండగా "సీఎం సహాయ నిధి"

## - ఎమ్మెల్యే గొండు.శంకర్



**శ్రీకాకుళం, జూలై 30, మేజర్‌న్యూస్:** విశాఖ ఏ కాలనీ తన కార్యాలయంలో శ్రీకాకుళం నగర్ కార్పొరేషన్ కి చెందిన దమ్మిశెట్టి జగదీశ్వరి గారికి 76,750 రూపాయలు, రూరల్ మండలం సింగుపురం గ్రామానికి చెందిన బరాటం లక్ష్మీదేవి కి 1,44,863.00 రూపాయలను గార మండలం అంబటి ఎరుకువానిపేట గ్రామానికి చెందిన అంబటి సూర్యనారాయణ కి 32,793.00 రూపాయల చెక్కులను వారి కుటుంబాలకు భరోసాగా సీఎం సహాయ నిధిని, నియోజకవర్గ శాసనసభ్యులు గొండు.శంకర్ అందజేసి మాట్లాడుతూ అత్యవసర వైద్య చికిత్స అవసరమై, ఆర్థికస్థోమత లేని కుటుంబాలకు, పేదలకు సాయం అందించటంలో ముఖ్యమంత్రి నారా.చంద్ర బాబు నాయుడు, ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలు సీఎంఆర్ఎఫ్‌తో లబ్ది పొందాయని, ఆరోగ్యశ్రీ పరిధిలో లేని చికిత్సలు, ఆర్థిక స్థోమత లేని పేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ప్రాణాపాయంలో ఎవరున్నా సరే.. వైద్య చికిత్స అత్యవసరమని గుర్తించిన ప్రజా ప్రభుత్వం ఎల్వోసీల జారీని వేగవంతం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటం, పేద ప్రజలకు భరోసా అని, సీఎం సహాయ నిధిని వైద్య నిమిత్తం ఖర్చు చెయ్యాలని, పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఒక వరమన్నారు. సీఎం సహాయ నిధిలో భాగముగా మొత్తము 2,54,406.00 రూపాయల చెక్కులను అందించారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ ఆర్థిక స్థోమతలేని మాకు సహాయాన్నందించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి, అందుకు సహకారాన్నందించిన నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు. శంకర్ కు ప్రత్యేక ధన్యావాదాలని భావోద్వేగంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబాలకు చెందిన సభ్యులు, నగర, మండల, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీముఖలింగేశ్వర ఆలయ విశిష్టతపై సినిమా...



**జలుమూరు, జూలై 30, మేజర్‌న్యూస్:** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వర ఆలయ విశిష్టతపై ప్రముఖ నిర్మాణ సంస్థ"" శ్రీదేవి పిక్చర్స్"" ఆధ్వర్యంలో "శ్రీముఖ లింగేశ్వర క్షేత్ర మహత్యం" అను చలనచిత్రాన్ని నిర్మించేందుకు అంగీకరించారు. ఆలయ ప్రధాన అర్చకులుగా నాయుడుగారి రాజశేఖర్ రచించిన ,కథనం మేరకు శత చిత్రాల కన్నడ దర్శకుడు ఓం సాయి ప్రకాష్ చలనచిత్ర దర్శక నిర్మాణం అంగీకార పత్రాన్ని పంపించడం జరిగింది. ఈ మేరకు అంగీకార పత్రాన్ని స్థానిక శ్రీకాకుళం ఎన్జీవో హోం లో విడుదల చేయడం జరిగింది .దర్శకుడు సాయి ప్రకాష్ గతంలో పలు సూపర్ హిట్ చిత్రాలైన ప్రముఖ సినీనటి దివంగత సౌందర్య నటించిన తాంబూలాలు , నాగదేవత అలాగే మోహన్ బాబు నటించిన ఖైదీగారు, అలాగే అమ్మా నాగమ్మ, గ్రామ దేవత వంటి పలు చలనచిత్రాలు దర్శకత్వం వహించారు. ఈ చలనచిత్రం యొక్క ముఖ్య ఉద్దేశం స్వామివారి విశిష్టత విశ్వవ్యాప్తంగా తెలియ చేయటం.. చలనచిత్ర "ట్రైలర్" సెప్టెంబర్ నెలలో విజయదశమి తదుపరి బెంగళూరులో ట్రైలర్ షూటింగ్ ప్రారంభిస్తున్నారు ..ఈ చలన చిత్రానికి మెగాస్టార్ చిరంజీవిచే దర్శకుడు ముహూర్తం క్లాప్ కొట్టించనున్నారు.. ఈ చలన చిత్రంలో శ్రీముఖలింగేశ్వరుని పాత్రలో ప్రముఖ సినీ నటుడు సుమన్ , వారాహి అమ్మవారి పాత్రలో భానుప్రియ గారు నటించనున్నారు. అలాగే బోయ రాజు చిత్రసేనుడు అతని ఇద్దరు భార్యలు చిట్టి ,చిటికెల, చోళ గంగ వంశీయులు ,పర్లాకిమిడి గజపతిరాజులు, క్షేత్రపాలకుడు పద్మనాభస్వామి, చంద్రుడు ప్రతిష్ఠించిన సోమేశ్వర, భీమేశ్వరాలయాలు మొక్కుబడి గోళం తయారుచేసిన కుమ్మరి నాగన్న ఆదిశంకరాచార్య ఆలయాన్ని సందర్శించడం, గిరిజన నృత్య పాత్రలు, ప్రస్తుత ధర్మకర్త మహారాణి సేనాధిపతులు ఈ చలన చిత్రంలో ఉంటాయని చలనచిత్ర కదా రచయిత, ఆలయ ప్రధాన అర్చకులు నాయుడు గారి రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## డిప్యూటీ డిఈఓ
## విజయ కుమారి ఆకస్మిక తనిఖీ



**నరసన్నపేట, జూలై 30, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా ఉప విద్యాశాఖ అధికారి రాకోటి విజయ కుమారి బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పాఠశాల రికార్డులను పరిశీలించి, విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థుల ప్రగతికి ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశలను ఉపాధ్యాయులు సఫలీకృతం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య దొరుకుతుందనే భావన తల్లిదండ్రులకు కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆకర్షవంతమైన బోధనతో విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. బోధన పాఠశాల నిర్వహణపై ప్రధానోపాధ్యాయులు పైడి వెంకటరావుకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఇదే పాఠశాలలో పనిచేస్తున్న పాఠశాల సంస్కృత ఉపాధ్యాయులు ఎం వి ఏ జి డి కృష్ణ కుమార్ విద్యార్థులందరికీ ఉచితంగా అందజేసిన స్కూల్ డైరీ లను డిప్యూటీ డిఈఓ ఆవిష్కరించి, విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైడి వెంకటరావు, ఉపాధ్యాయులు సాయి శ్రీనివాస్ శర్మ, ఎంవి రమణ, ఉపేంద్ర, ఇతర ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## శుక్రవారం విద్యుత్ సరఫరా నిలుపుదల...



**నరసన్నపేట, జూలై 30, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణ విద్యుత్ వినియోగదారులకు ఆగస్టు 1వ తేదీ శుక్రవారం నాడు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని టెక్కలి విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈ నరసింహ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యుత్ శాఖ 33/11కేవీ నరసన్నపేట సబ్ స్టేషన్ పరిధి లో గల, 11కేవీ. నరసన్నపేట టౌన్ 1 పరిధి లో గల చెట్టుకొమ్మలు తొలగించడం, మరమత్తులు నిర్వహణ పనులు నిమిత్తం శుక్రవారం ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00గంటల వరకు నరసన్నపేట టౌన్ పరిధిలో గల తహసిల్దార్ కార్యాలయం ఏరియా, నేతాజీ స్ట్రీట్, కొత్త స్ట్రీట్, ఆదివారంపుపేట, బొంతల స్ట్రీట్, వీరనాయుడు కాలనీ, బోరిగివలస, ఈదులవలస జంక్షన్ తదితర వీధులకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, కావున విద్యుత్ వినియోగదారులు, ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

## మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసిన ఎంవి రమణ



**సారవకోట, జూలై 30, మేజర్‌న్యూస్:** మాలువ సవరమాలువ పాఠశాలల మధ్యాహ్నం భోజనం పథకం అమలు విధానం పట్ల మరియు విద్యా ప్రమాణాలు పట్ల బుధవారం తనిఖీలు నిర్వహించారు భోజనం చూసి సంతృప్తినయ్యారు విద్యార్థులతో మాట్లాడి విద్య పట్ల క్రమశిక్షణ పట్లభవిష్యత్తు పట్ల మాట్లాడారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**ఆమదాలవలస, జూలై 30, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలంలో గల పలు గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో కొత్తవలస, పాతూరు, నిమ్మతోర్లాడ, జీకే వలస, కొరపాం, చేపనపేట గ్రామాల్లో విద్యుత్ పనులు, విద్యుత్ లైన్ల మార్పుట, ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేయడం వలన ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుననని తెలియజేశారు. ఈ అంతరాయాన్ని విద్యుత్ వినియోగదారులు గ్రహించాలని సూచించారు.

## సాగు చేసుకునే భూమిని రైతుల వద్ద నుండి ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వకుండా తీసుకుంటుంది.



**సబ్బవరం, జూలై 30, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం. పైడివాడ అగ్రహారం రైతులు, శివారు సర్వేనెంబర్ 1/1 లో రైతులు పూర్వం తాత తండ్రుల నుండి సాగు చేసుకుంటున్నా జీడి మామిడి తోట, ఊపిలీసు తోట లను,%ఎ ం ఎ% పార్కుకి రోడ్డు నిమిత్తం 1.86 సెంట్లు రైతులు సాగు చేసుకుంటున్నా భూమికి ఎటువంటి నష్ట పరిహారం ఇవ్వకుండా దౌర్జన్యంగా పోలీసులు, వి ఎం ఆర్ డి ఏ అధికారులు, అనకాపల్లి ఎమ్మార్వో గారు దౌర్జన్యంగా రోడ్డు వేయటం పూనుకోవడం జరిగింది, రైతులు రోడ్డును అడ్డుకోవడం జరిగింది, కానీ పోలీసులు దౌర్జన్యంగా రోడ్డు వేయటకు, చెట్లను తీస్తున్నారు, జరిగిన విషయాన్ని, మాజీ ఎమ్మెల్యే, పెందుర్తి టిడిపి ఇన్చార్జ్, రాష్ట్ర ఆయిల్ ఫెడరేషన్ చైర్మన్ శ గండి బాబ్జి దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లడం జరిగింది, వెంటనే రోడ్డు వేస్తున్న ప్రదేశాన్ని సందర్శించి రైతులు కు అండగా నిలబడి, రోడ్డు వేస్తున్న జెసిబి, లను పొక్లెన్ లను వెంటనే ఆపించడం జరిగింది, వెంటనే రైతులకు వెంటనే నష్ట పరిహారం ప్రకటించాలని,%ఎ ం ఎ% పార్కుకి ఫోర్ సి ఉన్నవాళ్ళకి ఎకరానికి 30 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇచ్చారని, పార్కు కి వెళ్లే రోడ్డు కి మాత్రం నష్టపరిహారం ఇవ్వమని, చెప్పడం విడ్డూరంగా ఉందని, రైతులకు నష్టం జరిగితే ధర్నా చేయడానికి అయినా వెనకాడనని, టిడిఆర్ గాని, నష్టపరిహారం గాని వెంటనే ప్రకటించి రోడ్డు వేసుకోవలసిందిగా అధికారులకు చెప్పడం జరిగింది, దగ్గరుండి పనులు ఆపించడం జరిగిందని చెప్పు, ఈ విషయం రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, తొందరలో పరిష్కారం అవుతుందని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గండి ముత్యాల నాయుడు , మాజీ సర్పంచ్ దాసరి రమణ, మాజీ సర్పంచ్, కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ కొబ్బరి కన్నారావు మాజీ జెడ్పిటిసి రొంగలి దేవుడు , మండల తెలుగు యువత అధ్యక్షులు బలిరెడ్డి అప్పారావు, బోకం బాలకృష్ణ, బర్ల రమణ, బొండా కళ్యాణ్, ఎల్లాజీ గ్రామంలో కార్యకర్తలు, ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.

## రోడ్డు విస్తరణకు మేము అంగీకారం



**మునగపాక, జూలై 30, మేజర్‌న్యూస్:** మండలంలో తిమ్మరాజుపేట గ్రామం నుంచి రోడ్డు విస్తరణకు మేము అంగీకారమని తెలియజేస్తూ రైతులు బుధవారం రెవెన్యూ అధికారి రమేష్ కు అంగీకార పత్రాలను అందజేశారు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు ఆధ్వర్యంలోఇల్లు,స్థలాలు,భవనాలు, కోల్పోతున్న బాధితులతో కలిసి సచివాలయంలో సమావేశం ఏర్పాటు చేసి రోడ్డు విస్తరణ వలన కలిగే ఉపయోగాలు, రైతులకు వివరించి అంగీకార పత్రాల పై సంతకాలు చేసి అందజేశారు, నిర్వాసితులకి ఇల్లు భవనాలు కోల్పోయిన వారికి చెక్కులు, స్థలాలు పోయిన వారికి టి డి ఆర్ బాండ్లను అందజేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాము, బీవీ రమణ, భాస్కర్ రావు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మశ్రీని కాదని ఎవరికైనా టికెట్ ఇస్తే నేనే ఓడించేస్తా - మాజీ ఎమ్మెల్యే కన్నబాబు



**మునగపాక, జూలై 30, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక లో జరిగిన మండల వైసీపీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే యు వి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మశ్రీని కాదని మరొక ఎవరికైనా టికెట్ ఇస్తే నా సొంత డబ్బులు ఖర్చులు పెట్టి నేనే ఓడించేస్తానని, కన్నబాబు సంచలమైన వ్యాఖ్యలు చేశారు, నియోజకవర్గ సమన్వయకర్త గా ఉన్న కరణం ధర్మశ్రీని 2029లో ఎలమంచిలి ఎమ్మెల్యేగా గెలిపించి తీరుతామని అన్నారు, నాకు, బొడ్డేడ ప్రసాదుకు ఎటువంటి భేదాభిప్రాయాలు లేవని అన్నారు, గ్రామాల్లో కూడా ఎటువంటి వర్గాలు లేకుండా ఐక్యమత్యంగా పనిచేసే రాబోయే స్థానిక ఎన్నికల్లో 26 పంచాయతీలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపించి తీరుతామని అన్నారు, కూటమి ప్రభుత్వంపై ప్రజలలో తీవ్ర అసంతృప్తి ఉందని, అన్నారు, నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ మాది రాంబిల్లి మండలం మామిడి కొత్తూరు గ్రామమని , నేను మీ కుటుంబ మనిషిని, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి, వైయస్ జగన్మోహన్ రెడ్డి తో నేను,కన్నబాబు కలిసి పనిచేశామని అన్నారు, ఎలమంచిలి నియోజకవర్గం అంతా ఆగస్టు నెలలో మండలంలో ఉన్న ప్రతి గ్రామాన్ని పర్యటిస్తానని, గ్రామాల్లో ఉన్న సమస్యలపై వైయస్సార్ పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామన్నారు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ కన్నబాబుకు నాకు ఎటువంటి విభేదాలు లేదని, మధ్యలో కొంతమంది వారి స్వార్థం కోసం మమ్మలను దూరం చేశారని, మా సొంత డబ్బులే ఖర్చుపెట్టామని, విభేదాలు సృష్టించిన వారికి డబ్బులు ఖర్చు అవ్వలేదని, పార్టీ కోసమే నేను,మాజీఎమ్మెల్యే కన్నబాబు మా సొంత డబ్బులు ఖర్చు పెట్టామని అన్నారు,నేను,కన్నబాబు,ధర్మశ్రీ ఒకే మాట ఒకే బాటని అన్నారు,ఇక్కడ ధర్మ శ్రీ ని ఎమ్మెల్యే గెలిపించుకోవాలి, వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయవలసిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో పెంటకోట సోంబాబు, దిమ్మల అప్పారావు,దాసరి అప్పారావు, ఆడారి త్రిమూర్తులు, కాండ్రేగుల చందు, దొడ్డి వరహా,బొడ్డెడ శ్రీనివాసరావు, బీసెట్టి గంగప్పలనాయుడు, మొల్లేటి కృష్ణవేణి నారాయణరావు,పిట్టా చిన్నమంగారెడ్డి, మల్ల కాశి సురేష్,బొడ్డేడ బుజ్జి, షేక్ ఇస్మాయిల్, కాండ్రేగుల జగన్, అధిక సంఖ్యలోకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉమ్మలాడ తారు రోడ్డుకు శంకుస్థాపన



**మునగపాక, జూలై 30, మేజర్‌న్యూస్:** గత 20 ఏళ్లుగా ఉమ్మలాడ గ్రామ ప్రధాన రహదారి నేషనల్ హైవే నుండి గ్రామంలోకి వెళ్లి రోడ్డు గోతులు మయమైతే ఉంది. దీనిని స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ నాయకులు మొల్లేటి ఆనంద్ ప్రోత్సాహంతో కూటమి నాయకులు గ్రామస్తుల ఆర్థిక సహాయంతో ఈరోజు నేషనల్ హైవే నుండి ఆర్చ్ వరకు బీటీ రోడ్డు వేయడం జరిగింది. ఈ యొక్క రోడ్డును తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు చేతుల మీదుగా ముహూర్తం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మొల్లేటి వరహా రామకృష్ణారావు (వాసు) ,సూరిశెట్టి శివాజీ, పల్లి నర్సింగ రావు, మొల్లేటిగణేష్,పల్లి రాజు మొల్లేటి నారాయణరావు ,మొల్లేటి జగదీష్, సతివాడ శ్రీనివాసరావు,మొల్లేటి భాస్కర్, మద్దాల గణేష్, కొణతాల సతీష్, మొల్లేటి శ్యాము, కోయిలాడ దశావతారం, పోలమరశెట్టి మురళి తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు ఘన సత్కారం



**దేవరాపల్లి, జూలై 30, మేజర్‌న్యూస్:** దేవరాపల్లి మండలంలోని వ్యవసాయ శాఖలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు బుధవారం ఘనంగా సత్కరించారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయాధికారి ఎల్ వై కాంతమ్మ ఆధ్వర్యంలో బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బదిలీ పై వెళ్లిన కె.సత్యారావు (సబ్బవరం), నాయుడు, జనార్దన్ (కోటపాడు ), రాంబాబు ( మాడుగుల), స్వప్న (కశింకోట), సత్యప్రసాద్ (బుచ్చయ్యపేట), వరుణ్ ( చీడికాడ), భాగ్యశ్రీ పెందుర్తి మండలానికి బదిలీపై వెళ్లారు. మండలంకి. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఎల్ వై కాంతమ్మ మాట్లాడుతూ వీరందరూ 2019 నుండి 2025 వరకు దేవరాపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో వారి విధులు, సేవలు వ్యవసాయ అభివృద్ధికి దోహదపడేలా, నిరంతరం రైతులకు వారి యొక్క సూచనలు సలహాలు ఇస్తూ మంచి పేరు సంపాదించారని కొనియాడారు. మీరు ఎక్కడ ఏ మండలంలో పని చేసిన నీతి నిజాయితీగా విధులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## దళితులపై కనికరము చూపని జిల్లా కలెక్టర్



**నర్సీపట్నం, జూలై 30, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం జి.కోడూరులో దళిత రైతులు నిర్వహిస్తున్న నిరాహార దీక్ష బహుజన్ సమాజ్ పార్టీ బొట్ట నాగరాజు ఇతర నాయకులు ఆధ్వర్యంలో ఎనిమిదో రోజుకు చేరుకుంది. జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ నర్సీపట్నంలో పర్యటించారు ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న రైతులు మాకు న్యాయం చేయండి అని నినాదాలు చేసినప్పటికీ, రైతుల సమస్యలను అడగకుండా వెళ్లిపోవడంతో దళితులు ఆవేదన చెందారు. బుధవారం కలెక్టర్ పర్యటన సందర్భంగా రైతులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేసినప్పటికీ, వారి గోడును కలెక్టర్ గుర్తించలేదని తమ వేదనను వెళ్ళబుచ్చారు.. దళితులను చులకనగా చూసే వైఖరి కూటమి ప్రభుత్వంలో స్పష్టంగా కనిపిస్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లాలో ఏం జరుగుతుందో కలెక్టర్‌కు తెలియకపోవడం అసాధ్యం.అధికారులు మైనింగ్ మాఫియాకు మద్దతు ఇస్తున్నారా అనే అనుమానం కలుగుతోందని రైతులు వాపోయారు. తమ సమస్యలను పరిష్కరించాలని, న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. ఈ నిరసనలపై అధికారుల నుండి ఇంతవరకు స్పష్టమైన స్పందన రాలేదు. రైతుల ఆందోళనను పరిగణనలోకి తీసుకుని, వారి సమస్యలకు పరిష్కారం చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెరిగిన ప్రవేశాలు



**ఆమదాలవలస, జూలై 30, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ ఏడాది అడ్మిషన్లు బాగా పెరిగాయని కళాశాల ప్రిన్సిపాల్ బి. శ్యాంసుందర్ బుధవారం తెలిపారు. విద్యార్థుల అడ్మిషన్లు పెరుగేనందుకు కృషి చేసిన సిబ్బందిని ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా అభినందించారు. పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణశాతం పెరగడంతో పాటు రాష్ట్రస్థాయిలో ఈ కళాశాలకు చెందిన ఒక విద్యార్థిని ఉత్తమ అవార్డును రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదగా అందుకోవడం జరిగిందని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు నోటు పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకంతో పాటు అన్ని రకాల వసతులు కల్పించడం వంటి కీలక అంశాలు విద్యార్థులు చేరేందుకు కారణము కాగా, మరోపక్క తల్లిదండ్రుల వద్దకు అధ్యాపకులు వెళ్లి అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించడం కూడా ప్రవేశాల పెరుగుదలకు దోహదపడ్డాయని వివరించారు. సైన్స్ విద్యార్థులకు ఏపీ సెట్, నీట్ మొదలగు పోటీ పరీక్షల మెటీరియల్ పంపిణీ చేయడంతో పాటు ఖాళీగా ఉన్న పోస్టుల అధ్యాపకులచే భర్తీ చేయడం అంటే విషయాలు అడ్మిషన్లు పెంచేందుకు దోహదం చేశాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ నెల 31వ తేదీ వరకు పాసైన విద్యార్థులు ఎవరైనా కళాశాలలో ప్రవేశం పొందవచ్చునని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

## దూర విద్యా విధానం ప్రవేశం పై సమావేశం

**సారవకోట, జూలై 30, మేజర్‌న్యూస్:** సారవకోట మండల సమావేశ భవనంలో దూరవిద్య విధానం ప్రవేశం కోసం ఎంఈఓ ఎం వి రమణ బుధవారం ఎంపీడీవో మోహన్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఆంధ్ర ప్రదేశ్ సార్వత్రిక విద్యా విధానం కోసం ఎటువంటి చదువు లేకపోయినా 14 సంవత్సరాలు నిండిన వాళ్లు 10వ తరగతి వరకు చదువుకునే మధ్యలో మానేసిన విద్యార్థులు అలాగే ఇంటర్మీడియట్ చదువుకొని మధ్యలో మానేసిన విద్యార్థులు ఆగస్టు 31 2025 సంవత్సరము లోపల ఈ దూరవిద్య విధానం కోసం ఎంఈఓ కార్యాలయముకు గాని సచివాలయం వద్దకు గాని వెళ్లి వివరాలు కోసం తెలుసుకోవాలని ఈ సమావేశంలో తెలియజేశారు ఈ సమావేశం కు ఎంఈఓ 2 కే భూలక్ష్మి మహిళా పోలీసు లో వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు గ్రామాల్లోకి తిరిగి ఈ విద్యా విధానం పట్ల తెలియజేయాలని తెలియజేశారు

## పి ఫోర్ సర్వే పై అవగాహనా సమావేశం....



**నరసన్నపేట, జూలై 30, మేజర్‌న్యూస్:** నరసన్నపేట గ్రామపంచాయతీ కళామండపంపై పి 4 (పీపుల్స్ పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ ) అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వ ఆశయం మేరకు సంపన్నులు, సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్నవారు కొంతమందిని దత్తత తీసుకొని వారిని అభివృద్ధి చేసేందుకు సంకల్పించిన కార్యక్రమంను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజల అందరి అభివృద్ధిలో భాగంగా పి ఫోర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ప్రభుత్వా ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణబాబు, మాజీ సర్పంచ్ చిట్టిబాబు, కూటమి నాయకులు, ఈవో పాల్గొన్నారు...

# కిల్కారి సేవలను గర్భిణీలు, బాలింతలు ఉపయోగించు కోవాలి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. అనిత



**శ్రీకాకుళం, జూలై 30, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన కిల్కారి ఫోన్ కాల్స్ గర్భిణులు వినాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. అనిత వెల్లడించారు. బుధవారం వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో జిల్లా స్థాయి ఆశ నోడల్ ఆఫీసర్స్ మీటింగ్ లో కిల్కారి సేవలు పై శిక్షణా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కిల్కారి ప్రోగ్రాంను గర్భిణీలు, బాలింతలు కొరకు ప్రవేశం పెట్టటం జరిగిందని, మాత శిశు మరణాలు తగించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ కిల్కారి కాల్ సర్వీస్ ని ప్రవేశ పెట్టటం జరిగిందని, గర్భిణీ 4వ నెల మొదలుకొని బిడ్డకు సంవత్సరం వచ్చే వరకు కిల్కారి కాల్స్ వస్తాయని తెలిపారు. వాయిస్ కాల్స్ వారానికి ఒక సారి వస్తాయని, 2 నిమిషాలు లోపు ఉంటుందని వివరించారు. కాల్స్ వచ్చిన తర్వాత తల్లీ బిడ్డల ఆరోగ్య క్షేమ సమాచారాన్ని అందజేస్తారన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే కిల్కారి కాల్ నంబర్ 01244451660 ఈ కాల్ నంబర్ ని గర్భిణీ మొబైల్ లో సేవ్ చేసుకున్నట్లైయితే కాల్ వచ్చినపుడు ఎత్తి పూర్తిగా సమాచారాన్ని వినగలుగుతారని పేర్కొన్నారు. ఒక వేళ మరల తిరిగి ఆ సమాచారాన్ని వినాలంటే 14423 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి చేసి వినవచ్చన్నారు. ఆశ నోడల్ ఆఫీసర్స్ అందరూ మీ పిహెచ్సీల పరిధిలో ఉన్న గర్భిణీలు, బాలింతలకు ఆశ/ఏఎన్ఎంలు ద్వారా కిల్కారి గురించి అవగాహన కల్పించాలని చెప్పారు. వాళ్ళ మొబైల్ లో కిల్కారి నంబర్స్ సేవ్ అయి ఉన్ననాడే మాత్రమే కాల్ వచ్చినపుడు ఎత్తి వినగలుగుతారని తెలిపారు. ఈ కిల్కారి సేవలను గర్భిణీలు, బాలింతలు ఉపయోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిఐఓ డాక్టర్ రాందాస్, కిల్కారి ప్రోగ్రాం ప్రాంతీయ అధికారి కె. మౌనిక, డిపిహెచ్ఎన్ఓ సైలజ, డిసిఎం రవిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలల్లో పెరుగుతున్న ప్రవేశాలు



**పలాస, జూలై 30, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలు పెరుగుతున్నాయి.విద్యార్థుల కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు తోడుగా ప్రణాళికాబద్ధమైన బోధనతో 2025-26 విద్యా సంవత్సరంలో ఆరు గ్రూపులతో,ఉత్తమ ఫలితాలతో ఎక్కువ మంది విద్యార్థులతో.. పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రత్యేకత పొందిందని కళాశాల ప్రిన్సిపల్ కుప్పిలి నరసింహమూర్తి బుధవారం తెలిపారు.జులై 31న రెండవ విడత ఇంటర్ ప్రవేశాలు ముగియనున్న నేపథ్యంలో ఆయన ప్రకటన విడుదల చేశారు.ఇంతవరకూ ప్రథమ ఏడాదిలో 390మంది విద్యార్థులు చేరారని చెప్పారు.అలాగే ఇంటర్ పరీక్షల్లో ఫస్టియర్ 75 శాతం,సెకండ్ ఇయర్ 85 శాతం ఫలితాలు సొంతమయ్యాయన్నారు. కళాశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంతో పాటు ఉచితంగా పాఠ్య పుస్తకాలు,నోట్సుల పంపిణీ,విద్యార్థులకు ఎంతో ప్రయోజనకారి అని,అనుభవం,అర్హత ఉన్న అధ్యాపకుల బోధన,వెనుకబడిన విద్యార్థులతో పాటు వసతిగృహాల్లో విద్యార్థుల చదువుపై ప్రత్యేక పర్యవేక్షణ వలన ఉత్తమ ఫలితాలు సాధ్యమయ్యాయని ప్రిన్సిపల్ నరసింహమూర్తి వివరించారు.

## నీలంపేటలో సస్యరక్షణపై అవగాహన కార్యక్రమం



**కోటబొమ్మాళి, జులై 30, మేజర్‌న్యూస్:** మండలం నీలంపేటలో గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం వ్యవసాయశాఖ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఏడీఏ జగన్మోహన్‌రావు రైతులకు సస్యరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు యూరియా, డీఏపీ ఎరువులను పంపిణీ చేశారు. టెక్కలి నియోజకవర్గంలో రైతులకు కావాల్సి ఎరువులు అన్ని రైతు సేవా కేంద్రాల్లో సిద్దంగా ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు, వీఏఏ డి. అప్పన్న, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధి శకం మొదలయింది

### సుపరిపాలన తొలిఅడుగులో గొండు.శంకర్



**శ్రీకాకుళం, జూలై 30, మేజర్‌న్యూస్:** సుపరిపాలనకు చిరునామ తెలుగుదేశం పార్టీ అని, రాష్ట్రంలో, జిల్లాలో అభివృద్ధి శకం మొదలైందని శాసనసభ్యులు గొండు.శంకర్ అన్నారు. నియోజకవర్గ, రూరల్ మండలం, శిలగాం సింగువలస గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగముగా ఎమ్యెల్యే గొండు. శంకర్ పర్యటించి మాట్లాడుతూ సుపరిపాలన టీడీపీతోనే సాధ్యమని, కూటమి ప్రభుత్వం హయాంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతీ గ్రామాన్ని పర్యటించి గ్రామ ప్రజల సమస్యలను తీరుస్తామని, ప్రతి గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమపథకాల ప్రాముఖ్యతను వివరిస్తూ, సమస్యలపై ఆరాతీసారు. కార్యకర్తలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ఎవరూ అధైర్యపడవద్దని, రానున్న కాలంలో అందరికీ మంచి జరుగుతుందన్నారు. ప్రజాసేవకే నేను రాజకీయంలోకి వచ్చానని, ప్రతీ కార్యకర్తకు, పార్టీతో సంబంధం లేకుండా ప్రజలందరి సమస్యలను నా భుజానవేసుకొని, నా సమస్యగా భావించి పరిస్కారమయ్యేవిధంగా చూస్తానని, గ్రామ ప్రజలు చూపిస్తున్న అభిమానానికి ముగ్ధుణ్ణయ్యానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష బృందం, ఇతర నాయకులు, ఇన్చార్జ్‌లు, మహిళా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రేపు భీమిలి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం

**భీమునిపట్నం, జూలై 30, మేజర్‌న్యూస్:** బి.సింహాచలం నాయుడు , ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం వారి సూచనల మేరకు రేపు తేదీ 01.08.2025 శుక్రవారం నాడు ఉదయం 09.00 నుండి మధ్యాహ్నం 3:00 గంటల 33/11 కేవీ భీమిలి సబ్ స్టేషన్ లో గల 11కేవీ భీమిలి టౌన్, 11కేవీ భీమిలి రూరల్ ఫీడర్ లైన్ లను తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించుట మరియు ఇతర మరమ్మత్తుల నిమిత్తము బ్యాంక్ కాలనీ, తాతాజీ నగర్, ఎల్లంపేట, మహాలక్ష్మీపురం, డెక్కటీపాలెం, రాజలింగంపేట, రేఖవానిపాలెం,రాయపాలెం, మరడపాలెం, ములకుద్దు, భీమిలి టౌన్ ప్రాంతాలలో ప్రాంతాలలో విద్యుత్ నిలుపుదల చేయబడునని భీమిలి ఏ. ఈ. తెలిపారు. ప్రజలు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## మాజీ సీఎం జగన్‌ను కలిసిన సమన్వయకర్త కరణం ధర్మశ్రీ



**అచ్చుతాపురం, జూలై 30, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీ తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పా గుచ్చాన్నీ అందించారు. ఈ సందర్భంగా యలమంచిలి నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలు మీద మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డితో చర్చించడం జరిగింది అని ధర్మశ్రీ తెలిపారు.

## కొత్త మండలం ఏర్పాటుకు కుంతుర్ల పంచాయతీ ప్రజలు భారీ నిరసన ర్యాలీ.!



**పెదబయలు, జూలై 30, మేజర్‌న్యూస్:** మండలం లోని మారుమూల కుంతర్ల పంచాయతీలో వివిధ పంచాయతీల ప్రజలు నిరసన ర్యాలీలు నిర్వహించారు. బుధవారం గుత్తుల పుట్టు మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో 14 పంచాయతీల అన్ని గ్రామాల ప్రజలు కలుపుకొని గుత్తుల పుట్టును ప్రత్యేక కొత్తమండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని భారీ నిరసన ర్యాలీ చేశారు,. పూర్వం సరైన రోడ్డు మార్గం లేక రాకపోకలకు ఇబ్బంది అవుతుందని సుమారుగా 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న పెదబయలు మండల కేంద్రం ఏర్పాటు చేస్తూ మా పంచాయతీలను కలపడం జరిగింది, అప్పటినుంచి ఇప్పటివరకు మండల కేంద్రానికి చేరుకోవాలంటే సుమారు 60 కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ లేదా ఇతరత్రా వాహనాల మీద వెళ్లడం జరుగుతుంది వారు ఆవేదన వ్యక్తం చేశారు , కొన్నిసార్లు మండల అధికారులను కలవాడని వెళ్ళినప్పుడు, ఆఫీసు పనులు మీద వెళ్ళినప్పుడు పనులు జరగకపోతే నిరాశతో 60 కిలోమీటర్లు తిరిగి ప్రయాణం చేస్తూ రాత్రి 9 10 గంటలకి ఇంటికి చేరుకునేటువంటి పరిస్థితి వారు పేర్కొన్నారు ప్రస్తుత పెదబయలు మండలంలో పంచాయతీలు, గ్రామాలు జనాభా దృష్ట్యా ఎక్కువ ఉండడం వలన మా మారుమూల గ్రామాల్లో మండల అధికారులు అంతంతమాత్ర అన్న గ్రామ సందర్శనలు.ప్రజా ప్రతినిధులు పర్యటించి ప్రత్యేక దృష్టి సారించక, అభివృద్ధి కీ మార్పుల పంచాయతీలు ఆమడ దూరంలోనే ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో నూతన మండలాలు ఏర్పాటు చేయాలని, గుత్తుల పుట్టును మండల కేంద్రం గా ఏర్పాటు చేయాలని సుమారుగా 15 పంచాయతీ ప్రజలు ర్యాలీలు, నిరసనలు, ధర్నాలు కూడా చేయడం జరిగిందని తెలిపారు. అయితే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నూతన మండలాలను ఏర్పాటుకు కసరత్తు చేస్తూ జీవో ను కూడా విడుదల చేసి ఉంది, కావున ప్రజల రాకపోకలకు, ప్రజల సౌలభ్యాలకు, జిల్లా మండల అధికారులకు అనుకూలంగా ఉన్న గుత్తులపుట్టు ను మండలం గా ఏర్పాటు చేయాలని 14 పంచాయతీ ప్రజలు కోరారు, బుధవారం గుత్తులపుట్టు మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో కుంతుర్ల పంచాయతీలో అన్ని గ్రామాల ప్రజల తో భారీ నిరసన ర్యాలీ ద్వారా మాకు గుత్తులపుట్టు మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రజలు, వంతల సూరిబాబు, బోనంగి పడాల్ , మణుగూరు బాబుజి, కించె సింహాచలం, గోవింద్ పడాల్, పనస బంగారునాయుడు, లక్ష్మణ్ పడాల్, వంతల రమణ, కోమటి, నాగరాజు, సింహాచలం భాస్కర్ రావు, నాయుడు,మోహన్, కొండబాబు, చిన్నయ్య దొర, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# "ఆదాని స్మార్ట్ మీటర్లు ఇళ్లకు వద్దు!"

## మోసయ్యపేటలో ఐద్వా, సీఐటియు ఉద్యమం



**అచ్చుతాపురం, జూలై 30, మేజర్‌న్యూస్:** మోసయ్యపేట గ్రామంలో ఆదాని విద్యుత్ స్మార్ట్ మీటర్ల వ్యతిరేకంగా ప్రజల మధ్య అవగాహన పెంచే కార్యక్రమం మంగళవారం జోరుగా కొనసాగింది. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా), సీఐటియు నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేసి, ఈ మీటర్ల వల్ల ప్రజలకు ఎదురయ్యే ప్రమాదాలను వివరించారు. ఈ సందర్భంగా ఐద్వా మండల కన్వీనర్ ఆర్. లక్ష్మి, సీఐటియు మండల కన్వీనర్ కె. సోమునాయుడు మాట్లాడుతూ, గత మూడు నెలలుగా కరెంట్ బిల్లులు తారాస్థాయిలో పెరిగాయని, 300 యూనిట్లు వాడిన కుటుంబాలకు 1000 నుంచి 2000 రూపాయల వరకు బిల్లులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి సమయంలో స్మార్ట్ మీటర్ల పేరుతో మరోసారి ప్రజలపై భారం మోపేందుకు ప్రయత్నించటం తగదని పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలు ఎదుర్కొనే సమస్యలు పలు విధాలుగా ఉంటాయని, ముఖ్యంగా ఇది ప్రీపెయిడ్ విధానంలో పనిచేస్తుందని, సెల్‌ఫోన్ రీఛార్జ్ తరహాలో కరెంట్‌కు ముందే డబ్బులు చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. మీటర్ రీడింగ్ తీసే వ్యక్తి ఉండకపోవడంతో బిల్లు ఎలా వస్తుందో అర్థం కాని పరిస్థితి నెలకొంటుందని, ఒకవేళ మెసేజ్ మిస్ అయితే కరెంట్ కూడా తాత్కాలికంగా కట్ అవుతుందని చెప్పారు. ప్రస్తుతం షాపులకు బిగించిన స్మార్ట్ మీటర్ల బిల్లులు చూసినవారికి గుండె ఝల్లుమనిపించే పరిస్థితి ఏర్పడిందని, ఇప్పుడు అదే విధానాన్ని ఇళ్లకు తీసుకురావడం అన్యాయమన్నారు. అంతేకాక, ఒక్కో సింగిల్ ఫేజ్ మీటర్‌కు ?8,927, త్రిఫేజ్‌కు ?17,286 ఖర్చు చూపి దానిని 93 నెలల్లో వసూలు చేయబోతున్నారని వివరించారు. రాష్ట్రంలో రెండు కోట్ల మీటర్ల కాంట్రాక్టును ఆదానికే అప్పగించడం ద్వారా మొత్తం ?25 వేల కోట్ల భారం ప్రజలపై మోపుతున్నారని మండిపడ్డారు."ప్రజల మౌనాన్ని అవమానంగా భావించకూడదు. లాభాల కోసం ప్రజల ఇంట్లోకి ఆదానిని అక్కనివ్వకూడదు" అని స్పష్టం చేశారు. దీనికి ప్రజలు గట్టిగా స్పందించి, తమ ఇంటికి ఆదాని స్మార్ట్ మీటర్లు బిగించకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి అమ్మత, ఎం. సరోజినీ, కె. లక్ష్మి, కే. కాసులమ్మ, ఎం. వనజలు పాల్గొనగా, గ్రామస్థులు పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

### నైపుణ్యాభివృద్ధి అధికారిణి రోహిణి



**అరకులోయ, జూలై 30, మేజర్‌న్యూస్:** నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు అల్లూరి సీతారామరాజు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిణి డాక్టర్ పి.రోహిణి తెలిపారు. స్థానిక ప్రభుత్వ నివాసానుబంధ పారిశ్రామిక శిక్షణా సంస్థ ఆవరణలో ఆమె విలేకరులతో బుధవారం మాట్లాడారు. విద్యనభ్యసించి ఇళ్లల్లో ఖాళీగా ఉంటున్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయమని ఆమె చెప్పారు. పాఠశాలలు,కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ఆమె సూచించారు.ఏపీ ఎస్ ఎస్ డి సి విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని, ఈ అవకాశాన్ని యువతీ, యువకులు సద్వినియోగపరుచుకోవాలని ఆమె కోరారు.అరకులోయ ప్రభుత్వ నివాసానుబంధ పారిశ్రామిక శిక్షణా సంస్థలో మెగా జాబ్ మేళా నిర్వహించి 64 మంది నిరుద్యోగ అభ్యర్థులను ఎంపిక చేసినట్టు ఆమె తెలిపారు.ముందుగా ప్రకటించిన విధంగా ఈనెల 30వ తేదీ బుధవారం పగద్బందీగా నిర్వహించిన మెగా జాబ్ మేళాలో హాజరైన 140 మంది నిరుద్యోగ అభ్యర్థుల విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి, ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులను ఎంపిక చేసినట్టు ఆమె చెప్పారు.అపోలో ఫార్మసీ,నవత రోడ్ ట్రాన్స్పోర్ట్, కేర్ ఫర్ యు ఇతర కంపెనీల నిర్వాహకుల సమక్షంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఇంటర్మీడియట్, డిప్లమో,డిగ్రీ, బి.టెక్ ఆ పై చదువులు చదివిన నిరుద్యోగ అభ్యర్థులు హాజరై తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారన్నారు.జాబ్ మేళాలో ద్వారా ఎంపికైన నిరుద్యోగ అభ్యర్థులకు నెలకు పదివేల రూపాయల నుంచి 20వేల రూపాయల వరకు చెల్లిస్తారని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిణి పి.రోహిణి చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎన్.కె. మనోరమ,స్థానిక ఆర్ ఐ టి ఐ ప్రిన్సిపాల్ ఉమాశంకరరావు, ఆర్ ఐ టి ఐ సిబ్బంది, కంపెనీల నిర్వాహకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మానవ అక్రమ రవాణాపై అవగాహన



**అరకులోయ, జూలై 30, మేజర్‌న్యూస్:** కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు మానవ అక్రమ రవాణాపై బుధవారం అవగాహన కల్పించారు.స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేచర్ స్వచ్ఛంద సేవా సంస్థ,స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మానవ అక్రమ రవాణా వ్యవస్థీకృత నేరం,ఈ దోపిడిని అంతం మొందిద్దామనే నినాదంతో కళాశాలల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. మానవ అక్రమ రవాణా అంటే ఏమిటి,దాని దుష్ప్రభావాలు, బాధితులను ఎలా గుర్తించడం అనే వాటిపై విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భరత్ కుమార్ నాయక్,నేచర్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి టి.సంతోష్ కుమార్ క్షుణంగా వివరించారు.పిల్లలు,యువత, నిరక్షరాస్యులు,పేదలు, మహిళలు మానవ అక్రమ రవాణాకు గురయ్యే ప్రమాదాలపై,ఆన్లైన్ మోసాలపై,సామాజిక మాధ్యమాల ద్వారా ఎదురయ్యే బెదిరింపుల గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్,స్థానిక నేచర్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి టి.సంతోష్ కుమార్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా పూర్తిస్థాయిలో అంతం అందించాలంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమాజంలో విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు.మానవ అక్రమ రవాణా ప్రపంచవ్యాప్తంగా పెను సమస్యలా పరిణమిస్తుండడం విచారకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కొండబాబు,స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సరస్వతి,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి. నాగబాబు,వై. విజయలక్ష్మి,ఎం. అనితకుమారి,అధ్యాపకులు గణేష్,రాజు,లచ్చన్న, సోంబాబు,దొన్ను,అంబిక, భవాని,నేచర్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు కృష్ణబాబు, సునీల్,అద్దు,కొండప్ప,నగేష్, వర్మ,శైలజ,హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## పేదప్రజలకు అండగా "సీఎం సహాయ నిధి"

**- నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు.శంకర్**



**శ్రీకాకుళం , జూలై 30, మేజర్‌న్యూస్:** శిలగాం సింగువలస గ్రామానికి చెందిన ధర్మాన పద్మ కుటుంబానికి భరోసాగా సీఎం సహాయ నిధిని, శాసనసభ్యులు గొండు.శంకర్ అందజేసి మాట్లాడుతూ అత్యవసర వైద్య చికిత్స అవసరమై, ఆర్థికస్థోమత లేని కుటుంబాలకు, పేదలకు సాయం అందించటంలో ముఖ్యమంత్రి నారా.చంద్ర బాబు నాయుడు, ప్రత్యేక ద్రుష్టి సారిస్తున్నారని, రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలు సీఎంఆర్‌ఎఫ్‌తో లబ్ధి పొందాయని, ఆరోగ్యశ్రీ పరిధిలో లేని చికిత్సలు, ఆర్థిక స్థోమత లేని పేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ప్రాణాపాయంలో ఎవరున్నా సరే.. వైద్య చికిత్స అత్యవసరమని గుర్తించిన ప్రజా ప్రభుత్వం ఎల్వోసీల జారీని వేగవంతం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటం, పేద ప్రజలకు భరోసా అని, సీఎం సహాయ నిధిని వైద్య నిమిత్తం ఖర్చు చెయ్యాలని, పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఒక వరమన్నారు. సీఎం సహాయ నిధిలో భాగముగా 40 వేల రూపాయల చెక్కులను అందించారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ ఆర్థిక స్థోమతలేని మాకు సహాయాన్నందించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి, అందుకు సహకారాన్నందించిన నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు. శంకర్ కు ప్రత్యేక ధన్యావాదాలని భావోద్వేగంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, మండల, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**పలాస, జూలై 30, మేజర్‌న్యూస్:** పలాస విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని సూదికొండ ఫీడర్ లో విద్యుత్ లైన్లు మరమత్తులు కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీరు జి.యజ్ఞేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం నుంచి హరిశంకర్ థియేటర్ వరకు,కెటి రోడ్డులో, శివాజినగర్,సూదికొండ, ఐటిఐ కాలేజి ఏరియా,మారుతీనగర్, వివేకానంద కోలనీ,సాయిబుల కోలనీ, రోటరీనగర్ పరిసర ప్రాంతాలలో శుక్రవారం ఉదయం నుంచి మద్యాహ్నం వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని,విద్యుత్ అంతరాయం పట్ల వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## 79 వ వార్డులో జీవీఎంసీ శానిటరీ సిబ్బందికి టీ షర్టులు పంపిణీ

**పరవాడ, జూలై 30, మేజర్‌న్యూస్:** జీ.వీ.ఎం.సీ 79 వ వార్డులో పనిచేస్తున్న సానిటరీ సిబ్బందికి టీ షర్టులును వార్డ్ కార్పొరేటర్ శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ మాట్లాడుతూ సానిటరీ సిబ్బంది తక్కువ ఉండడంతో కొద్దిగా సానిటరీ పనులు ఆలస్యం అవుతున్న విషయం తెలిసిందే అని అన్నారు. పారిశుధ్య పనివారిని త్వరలోనే ఎంతమందిని నియమించడం జరుగుతుందనీ కార్పొరేటర్ శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన బిజెపి నాయకులు మరియు సానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాతలకు అండగా నిలవడమే వ్యవసాయ మార్కెట్ కమిటీ ధ్యేయం

**పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**





**పలాస, జూలై 30, మేజర్‌న్యూస్:** ఆరుగాలం శ్రమించి ప్రతీ ఒక్కరికీ ఆకలి తీర్చే రైతన్నలకు అండగా నిలవడమే వ్యవసాయ మార్కెట్ కమిటీ ధ్యేయం అని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం చేశారు.పలాస పిఎసిఎస్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని స్థానిక పిఎసిఎస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించగా ముఖ్య అతిధిగా పాల్గొని ఆమె మాట్లాడారు. 2019 నుంచి నాపై జరిగిన మానసిక దాడిని తట్టుకొని మీ అందరి ఆదరాభిమానాలతో ఈ స్థాయిలో ఉన్నానన్నారు.అధికారం ఉన్నా లేకపోయిన ప్రజలకు సేవలు అందించిన వారే నిజమైన ప్రజానాయుకులని అన్నారు. గతంలో జిల్లాలో హుందా రాజకీయాలు ఉండేవని 2019 తరువాత నీచమైన రాజకీయాలు వచ్చాయన్నారు.మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గతంలో గౌతు కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని అనేక రకాల ఇబ్బందులకు గురి చేయడం తప్పా.. మంత్రిగా పలాస నియోజకవర్గానికి ఏమి చేయలేకపోయారని ఎద్దేవా చేశారు.ఐదేళ్ల పాటు తమ పార్టీని అణగదొక్కేందుకే ప్రయత్నాలు చేశారన్నారు.తాము అధికారం చేపట్టి మొదటి ఏడాది లోనే 80 శాతం పనుల పూర్తి చేసుకున్నామన్నారు.మన పదవీ కాలంలో ప్రజలకు ఎంత మంచి చేశామనే విషయాన్ని ఆలోచన చేయాలన్నారు.కూటమి ప్రభుత్వంలో ప్రతీ ఒక్కరూ సమన్వయం అందించాలని ఆశిస్తున్నాన్నారు.మన ప్రత్యర్థి బలమైన వ్యక్తి కాదని,మనలో విభేధాలను అయన అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు.కార్యకర్తలు కింద స్థాయి నాయకులకు గౌరవించి కలిసికట్టుగా ప్రణాళికతో ముందుకు పోవాలన్నారు.మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు పాలనలో కొండలు కొల్లగొట్టడం, ఎఫ్ ఐఆర్ లేకుండా టిడిపి కార్యకర్తలను జైలుకు పంపడం వంటి నీచ రాజకీయాలకు పాల్పడ్డారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మనమంతా సమన్వయంతో పనిచేసి శతశాతం విజయం సాదిస్తే తనకు లక్ష ఓట్లు మెజారిటీ వచ్చినట్లుగా భావిస్తానన్నారు. ఇప్పటికి మనం చేసింది గోరంతేనని, చేయాల్సింది చాలా ఉందన్నారు. పలాస మార్కెట్ కమిటీ ని అగ్రగామిగా నిలబెడతా - చైర్మన్ వంకల కూర్మారావు. పలాస వ్యవసాయ మార్కెట్ కమిటీ జాల్లాలోనే అగ్రగామిగా నిలబెడతానని,రైతులు మన్ననలు పొందే విధంగా పనిచేస్తానని పలాస పిఎసిఎస్ చైర్మన్ వంకల.కూర్మారావు అన్నారు.పదవీ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం,సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తే పదవులు వస్తాయని గౌతు కుటుంబం వద్ద తాను నేర్చుకున్నానని,నాకు రాజకీయ పాఠాలు నేర్పిన ఆ కుటుంబానికి రుణపడి ఉంటానన్నారు.అదే విదంగా రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి ఏ సమస్య వచ్చిన పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. పిఎసిఎస్ నుంచి రైతులుకు అందవలసిన అన్ని సౌకర్యాలు అధికారులు బాగస్వామ్యంతో అందించడం జరుగుతుందన్నారు.అంతకు ముందు పిఎసిఎన్ చైర్మన్ వంకల కూర్మారావు, వైస్ చైర్మన్ బొడ్డు దుష్యంత్ తో పాటు కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసింది.ఈ కార్యక్రమంలో ఎపిటిపిసి చైర్మన్ వజ్జ బాబూరావు,ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు,టిడిపి నాయకులు బడ్డ నాగరాజు,పి.విఠల్ రావు, లొడగల కామేశ్వరరావు,గురిటి సూర్యనారాయణ,గాలి క్రిష్ణారావు,దువ్వాడ శ్రీకాంత్, అంబటి కృష్ణమూర్తి,కుత్తుమ లక్ష్మణకుమార్,వడ్డి యాదగిరి,టి.గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతల ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ



**కొత్తూరు, జులై 30, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం లో సోమరాజపురం, ఆర్ కె పురం మదనాపురం, గురండి , నేరడి గ్రామాల్లో మండల వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు.సూపర్ సిక్స్ అమలు చేస్తామని ప్రజలకు కూటమి ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. పాలకులు అక్రమాలు తప్ప ప్రజల సేవ చేయాలని దృక్పథం లేదన్నారు. కూటమి మోసం పై ఇంటింటికి ప్రచారం చేశారు , ఈ కార్యక్రమంలో కొత్తూరు యంపిపి సవర సావిత్రి , మండల పార్టీ అధ్యక్షులు గండివలస ఆనందరావు, కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ,సవర రమేష్ , వాన తిరుమల రావు, వి లక్ష్మీనారాయణ, యం శంకరరావు , సర్పంచ్ నక్క అప్పారావు, రాఘవ, నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

### గోవిందరాజులుపై ధ్వజమెత్తిన మండల వైఎస్సార్‌సీపీ నాయకులు

**కోటబొమ్మాళి, జులై 30, మేజర్‌న్యూస్:** ఇటీవల పలు దినపత్రికల్లో



వైఎస్ఆర్సిపి నాయకులు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర టిడిపి కార్యదర్శి, కళింగ కోమటి సంఘం రాష్ట్ర అద్యక్షుడు బోయిన గోవిందరాజులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని, వారి ఆక్రమణలు కప్పికొనేందుకే వైకాపా పై ఆరోపణలు చేశారని కోటబొమ్మాళికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు కాళ్ళ సంజీవరావు, కమ్మకట్టు శ్రీనివాస్‌రెడ్డి, కల్లి విశ్వనాథరెడ్డిలు అన్నారు. వారు బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకుడు జనార్థన్ స్వగృహంలో విలేకర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 200 ఎకరాలకు సాగు నీరు అందించే సుమారు 30 ఎకరాలు ఉండే పెద్దచెరువును గోవిందరాజులు ఆక్రమించు కోగా ప్రస్తుతం 10 ఎకరాలకు చేశారని, అలాగే కోటబొమ్మాళి కొండ పక్కన జర్జంగి గ్రామానికి చెందిన దొరమ్మ దగ్గర అప్పట్లో 25 ఎకరాలు కొనుగోలు చేసి పక్కన ఉన్న కొండ ఫోరంబోకు స్థలం 15 ఎకరాలను కబ్జా చేశారని, వీటిపై పలువురు నాయకులు జిల్లా కలెక్టర్‌కు, టెక్కలి ఆర్‌డీవోకు పిర్యాదు చేయటంతో వారు వచ్చి ఎక్కడ విచారణ చేపడతారనే భయంతో కేంద్ర, రాష్ట్ర మంత్రులు తనకు అండగా ఉండాలంటే వైకాపా నాయకులకు విమర్శంచాలనుకొని మంత్రుల మెప్పుకోసం ఉత్తరాంధ్రను వైకాపా నాయకులు దోచుకున్నారని గోవిందరాజులు ఆరోపిస్తున్నారని వారు తెలిపారు. కోటబొమ్మాళిని గడిచిన 40 ఏళ్ళుగా దోచుకున్నది బోయిన గోవిందరాజులేనని, ఈ విషయం మండల కేంద్రంలో ఎవరిని అడిగిన చెబుతారని, అందుకు నిదర్శనం పెద్దచెరువేనని వారు దుయ్యబట్టారు. గోవిందరాజులు కోట్ల రూపాయిలు బ్యాంకుల ద్వారా లోను రూపంలో తీసుకుని అవి తీర్చకుండా ఐబి పెట్టారని వీరు విమర్శంచారు. వైకాపా నాయకులకు విమర్శించు ముందు తమరు ఎంత నిజాయతీపరులో తెలుసుకొని మాట్లాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యాక్షుడు అన్నెపు రామారావు, మండల పార్టీ అద్యక్షుడు సంపతిరావు హేమసుందరరాజు, ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, మండల విప్ బొడ్డు అప్పన్న, డబ్బీరు ప్రదీప్, నాగరాజు, సింగుపురం వినోద్, శివారెడ్డి, నేతింటి అప్పలస్వామి, తదితర నాయకులు ఉన్నారు.

## శ్రీ వెంకటేశ్వర విద్యాపీఠ్‌లో ఏయూ దూరవిద్యా కోర్సులు




**పిఎం పాలెం, జూలై 30, మేజర్‌న్యూస్:** మధురవాడ, భీమిలీ పరిసర ప్రజలలో అక్షరాస్యత పెంపొందించే ఉద్దేశంతో గత సంవత్సరం నుండి ఆంధ్రా యూనివర్సిటీ అనుమతితో చదవులో ఆసక్తి గల గృహిణిలు, మధ్యలో చదువు ఆపేసిన వారు... తిరిగి చదువు కొనసాగించేందుకు దూర విధ్యా కోర్సులు అన్నింటిని అతి తక్కువ ఫీజులతో కరస్పాండెన్స్, రెగ్యులర్ ద్వారా ఎస్ ఎస్ సీ,బి ఈడ్, డి ఈడ్ కోర్సులు శ్రీ వెంకటేశ్వర విద్యాపీఠ్, నగరపాలెం రోడ్డు, మధురవాడలో అందుబాటులో ఉంటాయని చైర్మన్ వై.వెంకటేశ్వర్లు అన్నారు. గ్రేటర్ విశాఖ మధురవాడ శివశక్తినగర్ రోడ్డు లోగల ప్రెస్ క్లబ్ లో అయన మీడియాతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. 14 సంవత్సరాలు దాటిన పిల్లలకు, చదవగలిగే ఉత్సాహం ఉన్న వారందరికీ ఏపిఓఎస్ఎస్ ద్వారా ఎస్ఎస్సి మరియు ఇంటర్ పరీక్షకు పంపిస్తున్నామన్నారు. అలాగే 15 సంవత్సరాలు దాటిన వారందరికీ, టెన్త్ పాస్ అయిన విద్యార్థులకు రెండు సంవత్సరాలు చదివే ఇంటర్మీడియట్ కోర్సును ఒక్క సంవత్సరంలో వన్ సిట్టింగ్ ద్వారా పూర్తి చేసుకునే విధానాన్ని కూడ ముందుకు తీసుకు వచ్చాము అని తెలిపారు. ఉద్యోగస్తులకు దూరవిద్య ద్వారా యూజీ, పీజీ కోర్సులను అందిస్తున్నామని, ప్రధానంగా మీడియా కొరకు మాస్ కమ్యూనికేషన్, జర్నలిజం కోర్స్ కూడా అందులో ఉందని పేర్కొన్నారు. టీచర్స్ శిక్షణ కోర్సులు, బీఈడీ, డిఈడి ఇంగ్లీష్ మీడియం కోర్సులను ప్రవేశపెట్టి ఎంతో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో శిక్షణను ఇప్పిస్తున్నామన్నారు. సమాజంలో ఒక కొత్త యుగాన్ని, ఒక నవశకాన్ని తయారుచేసి అధ్యాపకులను రేపటి తరానికి అందించాలనేది మా సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. రాబోయే సెప్టెంబర్ 5న కూటమి ప్రభుత్వం వెలువరించే మెగా డీఎస్సీలో ఫలితాలలో అల్లూరి జిల్లా, విజయనగరం, విశాఖలో అత్యధిక ఉపాధ్యాయ పోస్టులను అందుకునే ఏకైక విద్యాసంస్థగా నిల్చుంటుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకునేందుకు ఎక్కువమంది ఔత్సాహికులకు ఈప్రకటన చేరేలా కృషి చేయాలని మీడియాని కోరారు. మరిన్ని వివరాలకు చరవాణి సంఖ్య 7386000590ను సంప్రదించాలని కోరారు. అనంతరం, సంస్థ ఆఫర్ చేయబోవు దూర విద్యా కోర్సులు గోడ పత్రిక విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కెవిఎస్ శ్రీనివాసరావు,పి.తిరుపతిరావు, స్కూల్ ఇన్చార్జ్ ఏ స్వాతి, దూరవిద్య ఇంచార్జ్ ఆర్ పద్మప్రియ తదితరులు పాల్గొన్నారు.

## పరవాడలో దొంగతనం
## డబ్బు బంగారం పోయిందని పోలీసులకు ఫిర్యాదు



**పరవాడ, జూలై 30, మేజర్‌న్యూస్:** పోలీస్ స్టేషన్ పరిధిలో పరవాడ జగన్నాథ వీధి, పరదేశమ్మ ఆలయం సమీపంలో నివాసముండే రెడ్డి శివ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు ఇంటి దొంగతనానికి సంబంధించిన కేసు నమోదు చేసా మని సీఐ మల్లికార్జునరావు తెలిపారు. దీనిపై సీఐ తెలిపిన మేరకు, ఒక ఫార్మా కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాన్న శివ నిన్న అనగా 29 తేదీ మంగళవారం ఉదయం విధులకు వెళ్లగా అతని తల్లిదండ్రులు మధ్యాహ్నం పొలానికి వెళ్లారనీ అన్నారు. శివ ఇంటికి తాళం వేసి, మెట్ల కింద ఉన్న షూ రాక్‌లో ఉంచిన షూస్‌లో ఒక తాళం పెట్టి, దాని మీద కవర్ వేసి వెళ్లా మని సాయంత్రం 7 గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చి చూచినప్పుడు ఆ కవర్ అక్కడ లేకపోవడం గమనించడంతో అను మానం వచ్చి లోపలికి వెళ్లగా, అల్మారాలో ఉంచిన రూ.60,000నగదు, అర తులం బరువు గల బంగారు చెవి పోగులు (చూపులు), ఒక షోల్డర్ బ్యాగ్ కనిపించకపోవడంతో దొంగతనంగా గుర్తించి ఫిర్యాదు చేశారని దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## శ్రీ రామాలయ పునః నిర్మాణంకు రామ సేవా సేన ఏర్పాటు




**అగనంపూడి, జూలై 30, మేజర్‌న్యూస్:** అగనంపూడి నిర్వాసిత కాలనీ ఏర్పడిన కాలంలో నిర్మించిన శ్రీ రామాలయంను పునర్నిర్మాణం చేయాలని గ్రామస్తులు తీర్మానించారు.నిర్మాణ భారం మోయడానికి రామ సేవా సేన ను గ్రామ పెద్దలు,యువకులు కలిపి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జగన్ కుమారుడు విందుల వంశీ శ్రీనివాస్ ఆలయ నిర్మాణం కు పది లక్షల వరకు అందిస్తాను అని హామీ ఇచ్చారు.అలాగే ప్రజావేగు పట్టా రెండు లక్షలు ఇస్తానని చెప్పారు. దాసరి ఆదినారాయణ గుడికి ఫ్లోరింగు,విగ్రహాల కొరకు బుదిరెడ్డి జగదీస్, దాసరి వెంకట రమణ చెరో లక్ష ఇస్తామని తెలిపారు. ఇదే కాకుండా గ్రామస్తులు పూర్తిగా సహకరిస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టా రామ అప్పారావు, వంశీ శ్రీనివాస్,బుదిరెడ్డి కన్నారావు మువ్వల రవి,ఇర్ఛ అప్పారావు,సాయిన సన్యాసి రావు, విందుల వరహాలు. వద్దాది శ్రీను,బలిరెడ్డి శ్రీను ,సీతా సత్యన్నారాయణ, బొండా ఈశ్వర రావు,దాసరి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయాన్ని పూర్తిగా ఆగమ శాస్త్రంగా తీర్చి దిద్ది ఆధ్యాత్మిక శోభను తీసుకు వస్తామని ప్రతిజ్ఞ చేశారు

## బైక్ దొంగకు 14 నెలల జైలు శిక్ష

**ఆనందపురం, జూలై 30, మేజర్‌న్యూస్:** ఆనందపురం క్రైమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మోటార్ సైకిల్ దొంగతనానికి సంబంధించి నిందితుడైన యెర్నింటి కృష్ణబాబు అలియాస్ గంగడుకు భీమిలి 15వ అదనపు జూనియర్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి స్వాతి భవాని 14 నెలల సాధారణ జైలు శిక్ష 5,000రు జరిమానా కూడా విధించగా, అది చెల్లించకపోతే అదనంగా 15 రోజుల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని కోర్టు ఆదేశించింది. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. పల్లిపేట గ్రామానికి చెందిన పల్లి రామకృష్ణ గిడిజాల ఎలక్ట్రికల్ ఆఫీసులో ఉద్యోగిగా పని చేస్తున్నారు. 2024 సెప్టెంబర్ 13న రాత్రి తన పల్సర్ 150 బైక్ (AP 31 EJ 7114)ను ఆఫీస్ ప్రాంగణంలో పార్క్ చేసి ఉంచగా, నిందితుడు యెర్నింటి కృష్ణబాబు దాన్ని దొంగలించాడు. ఈ విషయమై ఆనందపురం పోలీసులు క్రైం నం: 200/2024 కింద కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్ట్ చేశారు. తదనంతరం విచారణ జరిపి చార్జ్‌షీట్‌ను కోర్టులో దాఖలు చేశారు. కోర్టులో విచారణ అనంతరం నిందితుడిపై భారత న్యాయ విధాన సంహిత (BNS) సెక్షన్లు 303(2), 317(2) కింద నేరాన్ని నిర్ధారించింది. సెక్షన్ 317(2) ప్రకారం కోర్టు శిక్ష ఖరారు చేసింది. ఈ కేసును వేగంగా, సమగ్రంగా దర్యాప్తు చేసి న్యాయ ప్రక్రియ యను పూర్తిచేసిన ఆనందపురం పోలీసుల కృషిని స్థానిక ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఈ మేరకు కేసుకు సంబంధించిన వివరాలను క్రైమ్ ఎస్ఐ ఏ. సత్యారావు వెల్లడించారు.

## టాటా ఏఐఏలో ఎండీఆర్టీ క్వాలిఫైడ్ ఏజెంట్లు నమోదు

**విశాఖపట్నం, జూలై 30, మేజర్‌న్యూస్:** టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కో లిమిటెడ్ 2025 గ్లోబల్ ఎండీఆర్టీ ర్యాంకింగ్ ప్రకారం ఎండీఆర్ టీ టైటిల్ కోసం సంస్థ విశాఖపట్నం నుండి 8 మంది సలహాదారులను నమోదు చేసింది. 2025 కోసం ఇటీవల విడుదలైన గ్లోబల్ ఎండీఆర్టీ ర్యాంకింగ్ ప్రకారం, టాటా ఏఐఏ మరోసారి వరుసగా మూడవ సంవత్సరం భారతదేశంలో అత్యధిక సంఖ్యలో ఎండీఆర్టీ అర్హత కలిగిన సలహాదారులను పొందింది. అదే సమయంలో గ్లోబల్ ర్యాంకింగ్‌ను సాధించింది. రికార్డు స్థాయిలో 2,871 ఎండీఆర్టీ క్వాలిఫైయర్లతో, ఈ మైలురాయి మునుపటి సంవత్సరంతో పోలిస్తే 11 శాతం వృద్ధిని ప్రతిబింబిస్తుందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఇది టాటా ఏఐఏ సలహాదారుల యొక్క పెరుగుతున్న క్యాలిబర్ మరియు అచంచలమైన అంకితభావాన్ని ప్రదర్శిస్తుందన్నారు. టాటా ఏఐఏ ను నిజంగా వేరుగా ఉంచేది వైవిధ్యం మరియు చేరికకు దాని లోతైన నిబద్ధత అన్నారు. ఆల్-టైమ్ గరిష్ట 1,343 మంది మహిళా ఎండీఆర్టీ సభ్యులతో, టాటా ఏఐఏ మహిళా సభ్యత్వం ద్వారా టాప్ 25 కంపెనీలలో ప్రపంచవ్యాప్తంగా 7 స్థానాన్ని దక్కించుకుందని చెప్పారు.

## కురిమిన రామస్వామి నాయుడుకి సత్కరించిన ఉప్పాడ దంపతులు



**ఆనందపురం, జూలై 30, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామంలో నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ కురిమిన రామస్వామి నాయుడుకి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పాడ గౌరి భర్త బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఉప్పాడ అప్పారావు దంపతులు బిజెపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి.గురు నాయుడు వెల్లంకి సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా గౌరి మాట్లాడుతూ ఎన్డీయే కూటమిలో కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, భీమిలి శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గం లో వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధి పందాలో అందరూ సహకారంతో నడపాలని కోరుకుంటున్నాం.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వి.ప్రసాదరావు రాజగిరి సురేష్ కుమార్,ఎరుసు సూర్ రెడ్డి, వి.బి.నాయుడు,వర్ధన్,మల్లారపు కృష్ణ, ఎమ్.సోములమ్మ,జి.మంగ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ సెలవు పై వైసిపి కౌన్సిలర్‌లు అసహనం: సభ నుంచి బాయ్ కాట్





**బొబ్బిలి, జూలై 30: మేజర్ న్యూస్:** మున్సిపల్ సమావేశానికి మున్సిపల్ కమిషనర్ సెలవు పెట్టడం పై వైసిపి కౌన్సిలర్ లు అసహనం వ్యక్తం చేశారు. సమావేశం వాయిదా వేయాలని కోరారు. సభ లో వైసిపి కౌన్సిలర్ లు గట్టి గా కేకలు వేయడంతో,సభ నుంచి బయటకు వెళ్ళాలని చైర్మన్ శరత్ గట్టి గా సమాధానం చెప్పారు.అనంతరం కమిషనర్ లేని సమావేశం దండగని సమావేశం నుంచి వైసిపి కౌన్సిలర్ లు చోడిగంజి రమేష్ నాయుడు, ఇంటి గోవిందరావు,పాలవలస ఉమా, గొలగాని రమాదేవి, కో ఆప్షన్ సభ్యులు సత్యనారాయణ తదితరులు బాయ్ కాట్ చేసారు. అనంతరం సాధారణ సమావేశం క్రింద 18 అంశాలు, అత్యవసర సమావేశం కింద రెండు అంశాలు చర్చలు జరిపి ఆమోదించారు.కుక్కలు బెడద మరియు దోమల పెరుగుదలపై సభ్యులు ఆందోళన వ్యక్తం చేసారు. మున్సిపల్ మార్కెట్ రోడ్ల ఆక్రమణలపై ఆరో వార్డు కౌన్సిలర్ గెంబలి శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి సమావేశం లో ఆక్రమణలు,రోడ్లపై పశువులు విడిచి పెట్టే వారిపై చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరడం తప్ప చర్యలు శూన్యం అని తెలిపారు. మున్సిపల్ కుళాయిల సమస్యపై మరియు విద్యుత్ సమస్యలపై అధికారులను కౌన్సిలర్ లు ప్రశ్నించిన అధికారులు నుంచి సరైన స్పందన లేదు.రోడ్ల నిర్వహణ మరియు డ్రైనేజీల నిర్వహణ సరిగ్గా లేదని కౌన్సిలర్ లు టౌన్ ప్లానింగ్ మరియు శానిటేషన్ డిపార్ట్మెంట్లు పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసారు.

## 32వ వార్డు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతాం..

**జిల్లా కలెక్టర్ ఎం. ఎస్. హరేందిర ప్రసాద్**



**విశాఖపట్నం, జూలై 30, మేజర్‌న్యూస్:** 32 వ వార్డులో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేందిర ప్రసాద్ తెలిపారు. విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు తో కలిసి జిల్లా కలెక్టర్ 32వ వార్డులో గల నేరెళ్ల కోనేరు, సిపిఐ ఆఫీస్ రోడ్డు, ఏడు గుళ్ళ స్లమ్ ఏరియా, అల్లిపురం మార్కెట్ ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో నెలకొన్న సమస్యలను నాగరాజు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ముఖ్యంగా ఏడు గుళ్ళు ఏరియా అభివృద్ధికి సహకరించాలని కోరారు. అలాగే సిపిఐ ఆఫీస్ రోడ్డు దగ్గర జిమ్ అలాగే పిల్లల కోసం క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయాలని విన్నవించారు. చలువ తోటలో నిర్మిస్తున్న కళ్యాణ మండపం నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరారు. అదే విధంగా ఈ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నాయని, ఇతర ప్రాంతాలను చూచిన కొందరు అనుమానిత వ్యక్తులు ఈ ప్రాంతంలో గంజాయి, డ్రగ్స్ సేవిస్తున్నారని వార్డు మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నుకోరారు. ఈ వార్డు అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సహకారం మరువలేనిదని చెప్పారు. కలెక్టర్ ఎం. ఎన్. హరేందిర ప్రసాద్ స్పందిస్తూ తాను వార్డు పర్యటనకు రావడం మంచిదైందన్నారు. వార్డు పర్యటనలో నేరుగా సమస్యలను తెలుసుకునే అవకాశం కలిగిందన్నారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సీఎం ఓహెచ్ డాక్టర్ ఇ.ఎన్. వి. నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, సీఎం ఓహెచ్ కృష్ణంరాజు,ఎస్.ఎస్. కిషోర్, ఎమ్మార్వో జిలాని, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఇన్చార్జి కీర్తి, సానిటేషన్ సెక్రటరీలు, మేస్త్రి, సూపర్వైజర్లతో పాటు స్థానిక నాయకులు ఎం. శాలివాహన, సిపిఐ బుజ్జి, అప్పారావు,టి.శివ, నాగేంద్ర, బి. అప్పారావు, వీరు, మల్ల శ్రీను,కె.మణి, కేదార్నాథ్, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## జనవాణి కార్యక్రమంలో అర్జీలు తీసుకుంటున్న అధికారులు



**అచ్చుతాపురం, జూలై 30, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి, నియోజకవర్గ ప్రతీ బుధవారం జరిగే జనవాని కార్యక్రమం లబ్ధిదారులు తాకిడి మాములుగానే ఉంది. శాసన సభ్యులు సుందరపు అందుబాటులో లేకపోవడం తో మండల మున్సిపల్ అధికారి కమిషనర్ అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాలుగు మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి



**మెలియాపుట్టి, జులై 30, మేజర్‌న్యూస్:** రైతుల సంక్షేమమే ధ్యేయంగా త్రిసభ్య కమిటీ పని చేయాల,ని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మెలియాపుట్టి మండలంలోని కోసమాల పిఎసిఎస్ కార్యాలయం ఆవరణలో బుధవారం నిర్వహించిన పిఎసిఎస్ త్రిసభ్య కమి టీ ప్రమాణ స్వీకార మహొత్సవానికి ఆయన హాజరై శుభాకాంక్షలు తెలిపారు . పిఎసిఎస్ చైర్మన్ గా సలాన మోహనరావు, సభ్యులుగా ధర్మాన బాలికి, కవిటి రామస్వామిరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావుకు పాతపట్నం ఎమ్మెల్యే ఎంజీఆర్ సన్మానం చేశారు. అలాగే పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు పిఎసిఎస్ అధ్యక్షులు ఎస్.ఎం.ఆర్ కు ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ మాట్లాడుతూ...... రైతు శ్రేయస్సు ప్రధాన లక్ష్యంగా పనిచేయాలన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి.. రైతులను ఆదుకోవాలనే సదుద్దేశంతో సీఎం చంద్రబాబు నాయుడు సహకార సం ఘాలను బలోపేతం చేసినట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రైతులకు అన్నివిధాలా అన్యాయం జరిగిందన్నారు. త్రిస భ్య కమిటీ సభ్యులు రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని అన్నారు. మెలియాపుట్టి మండల కేంద్రంలో ఐటీడీఏ ఏర్పాటుకు త్వరలో ప్రకటన రానున్నదని తెలిపారు. అలాగే 265 కోట్ల రూపాయలతో ఇంటింటికీ తాగునీరు సరఫరా కూటమి ప్రభుత్వం చేస్తుందన్నారు. కోసమాలలో లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పేదలకు మెరుగైన వైద్య సాయం కొరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు సుమారు 40 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందించారని తెలిపారు. గిరిజన గ్రామాలకు మౌలిక వసతులు కూటమి ప్రభుత్వం జరిగిందన్నారు. మెలియాపుట్టి మండలం అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు., ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు మోహన్ రావు, మండల టిడిపి అధ్యక్షుడు. నంబాల వెంకటరావు, టిడిపి నాయకులు లోతుగడ్డ తులసి వరప్రసాదరావు మాతల గాంధీ , తిరుపతి రావు మాస్టారు, అనపాన రాజశేఖర్ రెడ్డి, బొచ్చు ప్రసాదరావు, బైరిసింగి దినకర్, కూటమి నాయకులు ,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాబు సూరిటీ మోసం గ్యారెంటీపై ప్రచారం



**సారవకోట, జూలై 30, మేజర్‌న్యూస్:** మండలంలో మాదనాపురం రామకృష్ణాపురం కేజేపురం గ్రామాలలో బాబు సూరిటి మోసం గ్యారెంటీపై వైయస్సార్సీపి నాయకులు వరుదు వంశీకృష్ణ అధ్యక్షతన బుధవారం ఈ కార్యక్రమం నిర్వహించారు ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను అమలు చేయక ప్రజలకు మోసగిస్తున్నారని సంక్షేమ పథకాలు అమలులో విఫలమైనారని తెచ్చిన నిధులు ఏమవుతుందో తెలియదని సూపర్ సిక్స్ పేరుతో ఓట్లు దోచుకునే ఇప్పుడు ఆ సూపర్ సెక్స్ పథకాలు ఏమైందో తనకే తెలుసునని ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు గేల్లంకి వెంకట్రావుస్థానిక సర్పంచులు సాధు కిరణ్ జీ గోవిందరావు పొన్నాడ మోహన్రావు బాడానికి కృష్ణారావు కొండాల బాబురావు షణ్ముఖరావుమాజీ సర్పంచ్ గొర్రెలు ఢిల్లీ రావు మండల జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు బొంగు కొండయ్య నియోజకవర్గ యూత్ కమిటీ అధ్యక్షులు ఎడ్ల రంగారావు పార్టీ నాయకులు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## లక్ష్యాలకు అనుగుణంగా ఎన్టీఆర్ కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు

**- వెనుకబడిన అధికారులకు, సిబ్బంది మెమోలు జారీ చేయాలి - గృహ నిర్మాణ సమీక్షలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆదేశాలు**



**విశాఖపట్టణం, జులై 30, మేజర్‌న్యూస్:** వారాంతపు లక్ష్యాలకు అనుగుణంగా ఎన్టీఆర్ కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు జరగాలని, మెరుగైన ఫలితాలు సాధించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. 2026 మార్చి నాటికి అన్ని ఇళ్లూ పూర్తి కావాలని నిర్దేశించారు. రోజువారీ లక్ష్యాలు పెట్టుకొని పని చేయాలని, పురోగతి సాధించాలని సూచించారు. బుధవారం మధ్యాహ్నం హౌసింగ్, స్పెషల్ ఆఫీసర్లు, ఇతర అధికారులతో కలెక్టరేట్ మీటింగు హాలులో నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై లేఅవుట్ వారీగా సమీక్షించారు. లక్ష్యాలపై దృష్టి సారించాలని, నాణ్యత విషయంలో రాజీ పడకుండా ఇళ్ల నిర్మాణాల పనులు చేయించాలని పేర్కొన్నారు. లక్ష్య సాధనలో విఫలమైన అధికారులు, సిబ్బందికీ మెమోలు జారీ చేయాలని హౌసింగ్ పీడీని ఆదేశించారు. ఎస్సీ, బీసీ వర్గాల వారికి రూ.50వేలు, ఎస్టీలకు రూ.75వేలు ప్రభుత్వం అందిస్తున్న అదనపు సాయంపై మరింత అవగాహన కల్పించాలని, లబ్ధిదారులను ప్రోత్సహించి నిర్మాణాల్లో ఆశాజనక ఫలితాలు సాధించాలని చెప్పారు. విద్యుత్, తాగునీరు, డ్రెయిన్లు, అప్రోచ్ రోడ్లు వంటి సాముదాయక మౌలిక వసతుల కల్పనకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని వివిధ విభాగాల అధికారులను ఆదేశించారు. గుత్తేదార్లతో మాట్లాడి పనుల్లో జోరు పెంచాలని చెప్పారు. ఫేస్ అథెంటికేషన్, స్టేజ్ అప్డేషన్ ప్రక్రియలను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. నిర్మాణాలు పూర్తయిన ఇళ్ల వివరాలను సంబంధిత లబ్ధిదారులు తెలియజేయాలని చెప్పారు. వీజే పాలెం, మామిడిపాలెం లేఅవుట్లలో స్థానికుల నుంచి ఎదురవుతున్న సమస్యలను క్షేత్రస్థాయి అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ సత్తిబాబు, ఈఈ శ్రీనివాసరావు, డీఈలు, ఏఈలు, లేఅవుట్ ఇన్చార్జి అధికారులు, ప్రత్యేక అధికారులు, వర్చ్యువల్ గా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఎమెనిటీస్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## ఇల్లుకు స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే నిలదీయండి

**- సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి పిలుపు.**

**సబ్బవరం, జూలై 30, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండల సబ్బవరం గ్రామం లో ఎస్సీ బీసీ కాలనీలో బుధవారం ప్రజాసంఘాల నాయకులు స్మార్ట్ మీటర్ల వల్ల వచ్చే ఇబ్బందులను ప్రచారం నిర్వహించారు. ఇండ్లకు స్మార్ట్ మీటర్లను బిగించడానికి వస్తే నిలదీయండని సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ సబ్బవరం లో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను బిగించడం వల్ల అధానీ కంపెనీ అధికంగా లాభాలను పొందుతూ ప్రజల సొమ్మును దోచుకోవడం కోసమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజలపై చార్జీల రూపంలో భారీగా బారాలు పెరిగే ప్రమాదం ఉన్నదని దీనిని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ప్రతిరోజు ఫ్రీక్ టైం పేరుతో ప్రజలు కరెంటు అధికంగా వాడే సమయంలో అధికంగా చార్జీలు వసూలు చేస్తామని ఒప్పందంలో పేర్కొన్నారన్నారు. ఇది క్రమేపి ప్రభుత్వం సంస్థ చేతుల నుంచి కరెంటు సరఫరా చేసే అదానీ కంపెనీ లాంటి ప్రైవేటు కంపెనీ చేతుల్లోకి పోతుందని ఈ ప్రమాదాన్ని గుర్తించాలని ప్రజలకు తెలియజేయడం జరిగినది. అంతేకాకుండా సెల్ ఫోన్ రీఛార్జ్ చేసుకునే విధంగా ముందుగా ప్రీపెయిడ్ గా చార్జీలు చెల్లించి ఆ డబ్బులు అయిపోయిన వెంటనే కరెంటు నిలిచిపోతుందని, మరల డబ్బులు చెల్లించి రీఛార్జి చేసిన తర్వాతే కరెంటు రావడం జరుగుతుందన్నారు. అటువంటి ప్రమాదాలు రాకుండా ముందస్తుగానే స్మార్ట్ మీటర్లను బిగించకుండా అడ్డుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు యు సత్యవతి. శ్యామల మహిళలు పాల్గొన్నారు.